Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 31 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, మంగళవారం 28-01-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9959479375

## ఉత్కంఠ రేపుతున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు..



**న్యూఢిల్లీ:** ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 5న ఓటింగ్ నిర్వహించి, ఫిబ్రవరి 8న ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి. అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల హామీలతో ఓటర్లను తెగ ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా మహిళా కేంద్రంగా పథకాలను ప్రవేశపెట్టేందుకు ఉచితాలు అందించే పోటీ పడుతున్నాయి. అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ, ప్రధాన ప్రత్యర్థి బీజేపీ, కాంగ్రెస్ ఓటర్లలో పట్టు సాధించేందుకు ఒకే తరహాలో అనేక ఉచితాలను ప్రకటించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు కేవలం రెండు వారాల గడువు మాత్రమే మిగిలి ఉంది. ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. అన్ని రాజకీయ పార్టీలు తమ పూర్తి బలాన్ని ప్రయోగిస్తున్నాయి.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు ఓటర్లపై హామీల వర్షం కురిపించాయి. వరుసగా మూడు పర్యాయాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ మరోసారి గెలుపొందాలని చూస్తుండగా.. ఈ విజయ పరంపరకు బ్రేకులు వేసి ఢిల్లీ పీఠంలో జెండా ఎగరేయాలని భారతీయ జనతా పార్టీ అన్ని శక్తులూ ఒడ్డి పోరాడుతోంది. ఈ రెండు పార్టీలతో పాటు ఉనికి చాటుకోవడం కోసం గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్ కూడా ఓటర్లను ఆకట్టుకోడానికి హామీలతో ఎర వేస్తోంది. అనధికార కాలనీల్లో నివాసముంటున్న ఓటర్లను ఆకట్టుకోడానికి బీజేపీ ఆయా కాలనీవాసులకు యాజమాన్య హక్కులు కల్పిస్తామంటూ భారీ హామీ ప్రకటించగా.. ఢిల్లీలో చదువుకుంటున్న విద్యార్థులను ఆకట్టుకోవడం కోసం ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామంటూ అధికార ఆప్ మేనిఫెస్టోలో పేర్కొంది. కొత్త హామీలు, వాగ్దానాలే కాదు..

యమునా నది ప్రక్షాళన వంటి పాత వాటిని కూడా మళ్లీ మేనిఫెస్టోలో చేర్చింది ఆమ్ ఆద్మీ పార్టీ. పోలింగ్ తేదీ సమీపిస్తున్న వేళ ఆయా పార్టీలు ఓటర్ల కోసం ఇచ్చిన హామీలేంటో ఓసారి పరిశీలిద్దాం

1. జన సంఖ్యలో సగం, ఓటర్లలో సగం ఉన్న మహిళలను ఆకట్టుకునేందుకు 18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ. 2,100 అందిస్తామంటూ భారీ ప్రకటన చేసింది. ఈ మేరకు దరఖాస్తు పత్రాలను కూడా నింపడం కూడా ప్రారంభించింది. ఢిల్లీలో ఓటు హక్కు కల్గిన ప్రతి మహిళకు

మిగతా 2లో



## 14 నెలల ప్రజాపాలనలో అన్ని అబద్దాలే : కెటిఆర్ ఆగ్రహం

- ఆ ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది!
- ప్రపంచ స్థాయిలో పోటీ పడుతున్న గురుకుల విద్యార్థులు
- కేసీఆర్ హయాంలో వెయ్యికి పైగా గురుకుల పాఠశాలల ఏర్పాటు
- డూప్లికేటు గాంధీలకు బుద్ధి రావాలి
- అబద్దాలు చెబుతున్నసీఎం రేవంత్ రెడ్డి
- మా ప్రభుత్వంలో 6.5 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ :** రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం చారిత్రాత్మకమని ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బహిరంగ సభల్లో సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పడం హస్యాస్పదంగా ఉందని చెప్పారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భ ంగా కేటీఆర్ మాట్లాడుతూ,

మిగతా 2లో



## బాబోయ్.. తరుముకొస్తున్న మరో ప్రాణాంతక వ్యాధి..

- పూణెలో ఒకరు మృతి! వైద్యశాఖ హెచ్చరిక
- రాష్ట్రంలో ప్రస్తుతం 101 మంది బాధితులు
- అందులో 16 మందికి వెంటిలేటర్ పై చికిత్స
- రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నవారికి ముప్పు ఎక్కువ

**పూణె :** ప్రపంచాన్ని అల్లకల్లోలం చేసిన కరోనా తర్వాత.. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక జనాలు బిక్కుబిక్కుమంటున్నారు. ఈ క్రమంలో మహారాష్ట్రలో మరో ప్రాణాంతక వ్యాధి వేగంగా వ్యాప్తి చెందుతున్నట్లు అక్కడి వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. కేవలం 20 రోజుల్లోనే 101 మందికి ఈ వ్యాధి సోకగా..ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మరణించాడు.. మరో ప్రాణాంతక మహమ్మారి మారణహోమం సృష్టిస్తుంది. మహారాష్ట్రలో వెలుగు చూసినగులియన్-బారే సిండ్రోమ్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో పూణెలో తొలి మరణం కూడా సంభవించింది. ఈ మేరకు మహారాష్ట్ర ఆరోగ్య శాఖ ఆదివారం వెల్లడించింది. పూణే కేంద్రంగా వ్యాప్తి చెందుతున్న గులియన్-బారే సిండ్రోమ్ బ్యాక్టీరియా కారణంగా తొలి మరణం

మిగతా 2లో

## 'వక్ఫ్ సవరణ బిల్లు'కు జేపీసీ ఆమోద ముద్ర



**న్యూఢిల్లీ :** వక్ఫ్ బోర్డ్ అధికారాలకు కోత పెడుతూ మోదీ సర్కార్ తీసుకొచ్చిన 'వక్ఫ్ సవరణ బిల్లు'కు ఆమోదం లభించింది. ఈ బిల్లు పరిశీలన కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇవాళ సమావేశమైన పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది. అధికార బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సభ్యులు ప్రతిపాదించిన మొత్తం 14 సవరణలను జేపీసీ ఆమోదించింది. విపక్షాలు సూచించిన మార్పులు తిరస్కరణకు గురయ్యాయి. కాగా, వక్ఫ్ సవరణ బిల్లుకు పరిశీలన కోసం ఏర్పాటు చేసిన ప్యానెల్‌కు బీజేపీ ఎంపీ జగదాంబి పాల్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఆయన సమక్షంలో జేపీసీ కమిటీ ఇవాళ సమావేశమైంది. విపక్ష ఎంపీలు


మిగతా 2లో

## బరాబర్.. గద్దర్‌కు పద్మ అవార్డు ఇచ్చేదిలే : కేంద్ర మంత్రి బండి సంజయ్



- పోలీసులను, బిజెపి కార్యకర్తలను చంపితే అవార్డులు ఇస్తామా
- రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదిస్తే అవార్డు ఇవ్వాలా
- ఈ ఏడాది పద్మ అవార్డులు అర్హులకే ఇచ్చాం
- కేంద్రం ఇప్పటికే తెలంగాణకు 12 లక్షల కోట్లు ఇచ్చాం
- ఇక్కడ డబ్బులన్నీ ఢిల్లీ కప్పం కట్టడానికే పోతున్నాయి
- కేంద్ర పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వ పేర్లు మార్చేస్తుంది
- రేవంత్ సర్కార్ పై కేంద్ర మంత్రి బండి గరం గరం

2




## పట్టణాల్లో రైతు కూలీలు హైకోర్టు కీలక ఆదేశం

- ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై హైకోర్టులో పిల్
- పట్టణాల్లోకి కూలీలకు పథకం వర్తించాలని వినతి
- విచారించిన హైకోర్టు ధర్మాసనం
- నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలంటూ సీఎస్‌కు కోర్టు ఆదేశం

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నారాయణపేట వాసి గవినోళ్ల శ్రీనివాస్.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. భూమి లేని రైతు కూలీలకు ఏటా రూ. 12వేలు చెల్లించేలా రేవంత్ సర్కార్ పథకాన్ని రూపొందించింది. కేవలం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కూలీలకు మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని పిటిషనర్ కోర్టుకు

మిగతా 2లో

## నితీష్ తనయుడు రాజకీయ అరంగేట్రం..! ముహూర్తం ఎప్పుడంటే..?



**బీహార్ :** మరికొన్ని మాసాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యం లో బీహార్ రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీష్ కుమార్ ఏకైక సంతానం నిశాంత్ కుమార్ రాజకీయ అరంగేట్రంపై ఊహాగానాలు జోరందుకున్నాయి. హెూలీ తర్వాత ఆయన రాజకీయాల్లో చేరే అవకాశముందని బీహార్ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. బీహార్ ముఖ్యమంత్రి, జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీష్ కుమార్ ఏకైక కుమారుడు నిశాంత్ కుమార్ రాజకీయ అరంగేట్రం చేయనున్నారా? త్వరలోనే ఆయన జేడీయులో చేరనున్నారా? బీహార్ రాజకీయాల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. నితీష్ కుమార్ తన కుమారుడు నిశాంత్ కుమార్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని నిర్ణయించుకున్నట్లు జోరుగా ప్రచారం

మిగతా 2లో

## సకల శుభాల మౌని అమావాస్య..

- దారులన్నీ మహా కుంభమేళా వైపే..
- ఒకే రోజు 10కోట్ల మంది పుణ్యస్నానాలు..!
- జనవరి 29 ఈసారి మహాకుంభమేళలో వెరీ వెరీ స్పెషల్.



**ప్రయాగ్‌రాజ్ :** త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే భువి నలుచెరుగుల నుంచి సాధుసంతులు, అఘోరాలు, మాన్యులు, సామాన్యులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తుతున్నారు. డే బై డే రద్దీ పెరుగుతోంది. ఇప్పటికే కోట్ల మంది భక్తులు స్నానం ఆచరించారు . ఇన్ని రోజులు ఒక లెక్క. ఈ నెల 29న పోటెత్తే రద్దీ మరో లెక్క. మహా కుంభమేళా 2025.. ఇప్పుడు అన్ని దారులు పవిత్ర ప్రయాగ్ రాజ్ వైపే.. భక్త

మిగతా 2లో



## జగన్ వేధింపులతో పారిశ్రామిక వేత్తలు బేజారు

### - నారా లోకేష్

- విశ్వాసం నింపేందుకు చంద్రబాబు కృషి
- సుస్థిర ప్రభుత్వం వల్లే మహారాష్ట్రకు పెట్టుబడులు ఎపికి కూడా ఊహించని కంపెనీలు వస్తాయి
- జగన్ పై తల్లికి, చెల్లికే నమ్మకం లేదురెడ్ బుక్ విచారణ కొనసాగుతుంది..
- విశాఖలో మంత్రి నారా లోకేష్

2

# ఉత్కంఠ రేపుతున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు..

ఈ సదుపాయం వర్తిస్తుందని హామీ ఇచ్చింది.
2. ఢిల్లీలో చదువుకుంటున్న విద్యార్థులందరికీ ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. మెట్రో ప్రయాణాన్ని కూడా ఉచితంగా చేయాలనుకుంటున్నామని అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ కూడా రాశారు.
3. ఢిల్లీ నగరంలో ప్రధాన సమస్యగా ఉన్న మురుగునీటి కాల్వల విషయంలోనూ కేజ్రీవాల్ పెద్ద ప్రకటన చేశారు. తాము మళ్లీ అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో అన్ని మురుగు నీటి కాల్వలను బాగుచేస్తామని చెప్పారు.
4. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని అందిస్తామని అరవింద్ కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ప్రజలకు 20 వేల లీటర్ల ఉచిత నీటిని ఇచ్చామని కేజ్రీవాల్ చెప్పారు. మళ్లీ అధికారంలోకి వస్తే పైప్ లైన్ ద్వారా సురక్షిత తాగునీటిని అందిస్తామని చెప్పారు.
5. వృద్ధులకు సంజీవని పథకం ద్వారా ఉచిత వైద్యం అందిస్తామని కేజ్రీవాల్ ప్రకటించారు. రాష్ట్రంలో 60 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు.
6. ఢిల్లీకి చెందిన ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల బీమాను ఆప్ ప్రకటించింది. అలాగే ప్రభుత్వం రాగానే ఆటోడ్రైవర్లకు ప్రతి సంవత్సరం రూ. 5,000, కూతురు పెళ్లికి రూ. లక్ష అందిస్తామని మేనిఫెస్టోలో పేర్కొంది.
7. ఢిల్లీ ఎన్నికల్లో అర్చకులు, పూజారుల కోసం ఆప్ పెద్ద ప్రకటన చేసింది. ఆప్ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే దేవాలయాల పూజారులు, గురుద్వారాల పూజారులకు నెలకు రూ.18,000 గౌరవ వేతనం ఇస్తామని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు.
8. ఆమ్ ఆద్మీ పార్టీ ఉచిత విద్యుత్ పథకం కింద ఇప్పటికే ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది. కేజ్రీవాల్ ప్రభుత్వం రాగానే అద్దెకు ఉండేవారికి కూడా ఉచిత విద్యుత్ అందజేస్తామని చెప్పారు.
9. ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద మహిళలు ఢిల్లీ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. అరవింద్ కేజ్రీవాల్ 2020లో ఈ పథకాన్ని ప్రకటించి అమలు చేస్తున్నారు.
10. ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ భీంరావు అంబేద్కర్ సమ్మాన్ కింద విదేశాల్లో చదువుతున్న దళిత విద్యార్థుల ఖర్చులన్నీ భరిస్తామని ప్రకటించింది. దళిత విద్యార్థులు విదేశీ యూనివర్సిటీలో అడ్మిషన్ తీసుకున్న వెంటనే ఈ పథకం అమల్లోకి వస్తుంది.

**భారతీయ జనతా పార్టీ ప్రధాన వాగ్దానాలు**

1. భారతీయ జనతా పార్టీ "మహిళా సమ్మాన్ నిధి" కింద ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ పథకం అమలులోకి వస్తుందని అమిత్ షా తెలిపారు. పేద మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారు.
2. భారతీయ జనతా పార్టీ ఢిల్లీలో కేంద్రం ప్రభుత్వ పథకం "ఆయుష్మాన్ భారత్" పథకాన్ని అమలు చేస్తామని తెలిపింది. ఆయుష్మాన్ యోజనలో రూ.5 లక్షల వరకు కార్పొరేట్ వైద్యం పొందే సదుపాయం ఉంది. ఆయుష్మాన్ తో పాటు మరో రూ.5 లక్షల వైద్య బీమాను అందజేస్తామని అమిత్ షా తెలిపారు.
3. ఢిల్లీలో వృద్ధులకు నెలకు రూ.2,000ల పెన్షన్‌ను రూ.2500లకు, వితంతువులకు నెలకు రూ.2500ల నుంచి రూ.3000లకు పెంచుతామని బీజేపీ హామీ ఇచ్చింది.
4. యమునా నదిని 3 సంవత్సరాలలో శుభ్రం చేస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. గుజరాత్‌లోని సబర్మతి రివర్ ఫ్రంట్ తరహాలో యమునా నదిని శుభ్రం చేయడంతో పాటు అందంగా ముస్తాబు చేస్తామని అన్నారు. ప్రజలు యమునా నదిలో ఏమాత్రం సంకోచం లేకుండా స్నానం చేసేలా తీర్చిదిద్దుతామని చెప్పారు.
5. ఢిల్లీలో మురికివాడల్లో నివసించేవారికి యాజమాన్య హక్కులు కల్పిస్తామని చెప్పింది. ప్రభుత్వం రాగానే అనధికార కాలనీల్లో క్రయ, విక్రయాలకు అనుమతులు ఇస్తామని షా తెలిపారు. శరణార్థుల కోసం నిర్మించిన కాలనీల్లో కూడా ఇలాంటి ఏర్పాట్లు చేయనున్నట్టు వెల్లడించారు.
6. గర్భిణులకు రూ.21,000 ఆర్థిక సహాయం, 6 పోషకాహార కిట్లను అందజేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. అమిత్ షా ప్రకారం, మహిళలకు 6 నెలల ప్రసూతి సెలవులు కూడా ఇవ్వనున్నారు.
7. సీల్ చేసిన 13,000 షాపులను తిరిగి తెరిచేందుకు బీజేపీ ఏర్పాట్లు చేస్తుంది. అమిత్ షా ప్రకారం, ట్రిబ్యునల్ ఏర్పాటు ద్వారా దాని పరిష్కారం కనుగొంటామని చెప్పింది. ఢిల్లీలో నిబంధనలను ఉల్లంఘించినందుకు ఈ దుకాణాలను సీలు చేశారు.
8. ఢిల్లీలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని భారతీయ జనతా పార్టీ హామీ ఇచ్చింది. ఢిల్లీ వాసులకే ఈ ఉద్యోగాలు ఇస్తామని హోంమంత్రి షా చెప్పారు. 20 లక్షల మందికి స్వయం ఉపాధి కల్పిస్తామని కూడా షా చెప్పారు.
9. 13,000 బస్సులను ఎలక్ట్రిక్-బస్సులుగా మారుస్తామని, ఢిల్లీకి 100 శాతం ఈ-బస్సు సేవలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. దీనివల్ల కాలుష్యం నుంచి గొప్ప ఉపశమనం లభిస్తుందని బీజేపీ చెబుతోంది. తద్వారా ఢిల్లీ నగరం ఎదుర్కొంటున్న తీవ్ర వాయు కాలుష్యం సమస్యకు కొంతమేర పరిష్కారం లభిస్తుందని అంచనా వేస్తోంది.
10. ఢిల్లీలోని టెక్స్‌టైల్ కార్మికులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ప్రభుత్వం రాగానే వారికి రూ.10 లక్షల బీమా, రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తామని అమిత్ షా తెలిపారు.

**కాంగ్రెస్ పార్టీ 5 హామీలు**

హామీలతో అధికారంలోకి వచ్చిన కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల మాదిరిగా ఢిల్లీకి కాంగ్రెస్ 5 హామీలను ప్రకటించింది.
1. ఢిల్లీ ప్రజలందరికీ 300 యూనిట్ల ఉచిత విద్యుత్.
2. సబ్సిడీ ఎల్‌పిజి సిలిండర్‌లు ఒక్కొక్కటి రూ.500.
3. బియ్యం, పంచదార, వంటనూనె, ధాన్యాలు, టీలతో కూడిన ప్రతి కుటుంబానికి ప్రతినెలా ఉచిత రేషన్ కిట్‌లు.
4. "ప్యారీ దీదీ యోజన" ద్వారా మహిళలకు నెలవారీ రూ.2,500 భృతిని కాంగ్రెస్ ప్రకటించింది.
5. ఢిల్లీ వాసులందరికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తామని పార్టీ హామీ ఇచ్చింది.
6. చదువుకున్న నిరుద్యోగ యువతకు నెలవారీ రూ.8,500 స్టైఫండ్ అందజేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఉద్యోగాల కోసం వారిని స్థానిక పరిశ్రమల్లో కల్పిస్తామని హామీ ఇచ్చింది.

ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న ఓటింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఢిల్లీలో ఒంటరిగా పోటీ చేయడం ద్వారా మొత్తం పోటీని ముక్కోణపు పోటీగా మార్చాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. %ూూా% వరుసగా మూడోసారి అధికారాన్ని దక్కించుకోకుండా నిరోధించాలనే లక్ష్యంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తలపడుతున్నాయి. అయితే ఈ మూడు ప్రధాన పార్టీల హామీల్లో ఢిల్లీ ఓటర్లు ఏ పార్టీ హామీలను విశ్వసిస్తారు.. ఎవరికి ఓటు వేస్తారన్నది ఉత్కంఠగా మారింది..!

# బాబోయ్.. తరుముకొస్తున్న మరో ప్రాణాంతక వ్యాధి..

సంభవించినట్లు అనుమానిస్తున్నట్లు తన ప్రకటనలో పేర్కొంది. జీబీఎస్ వ్యాధి లక్షణాలతో జనవరి 9న ఆసుపత్రిలో చేరిన ఓ రోగి పూణే క్లస్టర్‌లో చికిత్స పొందుతూ మరణించినట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో జీబీఎస్ మహమ్మారి కేసుల సంఖ్య 101 కి పెరిగింది. వీరిలో 28 మందికి ఇన్ఫెక్షన్ ధృవీకరించారు. ఈ వ్యాధితో బాధపడుతున్న వారిలో 16 మంది ప్రస్తుతం వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. ఈ వ్యాధి లక్షణాలు ఉన్నవారిలో దాదాపు 19 మంది రోగుల వయసు తొమ్మిదేళ్ల కంటే తక్కువ ఉండటం ఆందోళన కలిగిస్తుంది. 50 నుంచి 80 ఏళ్ల వయస్సు వారు 23 మంది వరకు ఉన్నారు. ఆసుపత్రిలో చేరిన రోగుల నుండి సేకరించిన కొన్ని శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించగా.. అందులో క్యాంపిలోబాక్టర్ జెజుని బ్యాక్టీరియా ఉన్నట్లు వెల్లడైంది . %+దీూ% వ్యాధి ప్రపంచంలో మూడవ వంతు మరణాలకు కారణమవుతుంది. ఇది అత్యంత తీవ్రమైన అంటువ్యాధులలో ఒకటి. దీంతో రంగంలోకి దిగిన అధికారులు కేసులు అధికంగా నమోదవుతున్న పూణేలోని పలు ప్రాంతాల్లో నీటి నమూనాలు సేకరిస్తున్నారు. పూణేలోని ప్రధాన నీటి నిల్వ ప్రాంతమైన ఖడక్వాస్లా డ్యామ్ సమీపంలోని ఓ బావిలో ఈ.కోలి అనే బ్యాక్టీరియా ఎక్కువగా ఉన్నట్లు శనివారం విడుదలైన ల్యాబ్ టెస్ట్ ఫలితాలు వెల్లడించాయి. అయితే ఆ బావిని అసలు వినియోగిస్తున్నారా లేదా అనేది స్పష్టంగా తెలియ రాలేదని అధికారులు చెబుతున్నారు. దీంతో పూణెలోని ప్రజలను నీటిని బాగా మరిగించి తాగాలని, తినే ఆహారాలను కూడా వేడిపై ఉడికించి తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కేసులను ట్రేస్ చేసేందుకు అధికారులు ఆదివారం నాటికి మొత్తం 25,578 ఇళ్లను సర్వే చేసినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. ఇక %+దీూ% చికిత్స చాలా ఖరీదైనది. ఒక్కో ఇంజెక్షన్‌కు ఖరీదు సుమారు రూ. 20 వేల వరకు ఉంటుంది. ఈ బ్యాక్టీరియా శరీర రోగనిరోధక వ్యవస్థను గుల్ల చేసి ఇన్‌ఫెక్షన్‌కు దారి తీస్తుంది. మెదడు సంకేతాలను శరీరంలోని వివిధ భాగాలకు తీసుకువెళ్లే నరాలపై దాడి చేసి, బలహీన పరుస్తుంది. దీంతో పక్షవాతం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంటే శరీర భాగాలు చలనం లేకుండా పడిపోతాయన్నమాట. బాధిత రోగులలో 80 శాతం మంది ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన 6 నెలలలోపు కోలుకుని నడవగల సామర్థ్యాన్ని తిరిగి పొందుతారని వైద్యులు చెబుతున్నారు. అయితే కొందరికి మాత్రం పూర్తిగా కోలుకోవడానికి ఏడాది, అంతకంటే ఎక్కువ సమయం పట్టే అవకాశం కూడా లేకపోలేదని చెబుతున్నారు. ఈ వ్యాధి సోకిన రోగులకు ఇమ్యునోగ్లోబులిన్ (%×ఎ×+%) ఇంజెక్షన్ల కోర్సు అవసరమవుతుంది. పూణెలోని 3 ప్రధాన ఆసుపత్రుల్లో జనవరి 10 నాటికి 26 మంది %+దీూ% రోగులు ఉండగా గత శుక్రవారం (జనవరి 24) నాటికి వారి సంఖ్య 73కి పెరిగింది. పూణేలో పెరుగుతున్న జీబీఎస్ వ్యాధికి చికిత్స ఖరీదైనది. జిల్లా యంత్రాంగం, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో చర్చించిన అనంతరం ఈ వ్యాధి బారిన పడిన రోగులకు ఉచితంగా వైద్యం అందించాలని నిర్ణయించినట్లు మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మీడియాకు తెలిపారు.

# 14 నెలల ప్రజాపాలనలో అన్నిఅబద్ధాలే : కెటిఆర్ ఆగ్రహం

ఆహా నా పెళ్లంట సినిమాలో కోట శ్రీనివాస్ రావు క్యారెక్టర్ పిసినారిగా ఉంటుంది. చికెన్ పెడుతా అని ఇంటికి కొందరిని పిలుస్తాడు. ఇక ప్లేట్‌లో అన్నం, చట్నీ వేసి.. ముందట కోడిని వేలాడదీస్తాడు.. ఇదే చికెన్ అని ఊరిస్తాడు. ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరు అలాగే ఉంది. ఆరునూరైనా సరే.. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతాం, చేసి చూపెడుతా అని గంభీరమైన డైలాగులు కొట్టారు. ఇది చేస్తాం.. అది చేస్తాం.. పొడిచెస్తాం అని 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చారు. ఇవాళ 14వ నెల నడుస్తుంది. ఇప్పుడు కూడా సిగ్గు లేకుండా అబద్ధాలు చెబుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మీసేవలో దరఖాస్తు చేసుకున్న వారికి 6.5 లక్షల కొత్త రేషన్ కార్డులను ఇచ్చామని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం హయాంలో తెలంగాణను దేశానికి దిక్సూచిలా తీర్చిదిద్దామన్నారు. ఇప్పటి వరకు హామీలు అమలు చేయలేదని, ఇందుకు నిరసనగా జనవరి 30న గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు ఇస్తామని అన్నారు. డూప్లికేట్ గాంధీలకు బుద్ధి వచ్చేలా చేయాలని ఆ మహాత్ముడిని కోరుతామన్నారు.

**ఆ ఘనత కెసిఆర్ దే..**

రాష్ట్రంలోని గురుకుల విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ పడుతున్నారంటే.. ఆ ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కేటీఆర్ అన్నారు. పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి రెండు సమాంతరంగా ముందుకు పోయిందన్నారు. పరిశ్రమలు, పర్యావరణం, ఐటీ, వ్యవసాయ రంగంలో దేశానికి దిక్సూచిగా నిలిచామని చెప్పారు. విద్యా రంగంలో కేసీఆర్ ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. వెయ్యికి పైగా గురుకులాలను స్థాపించారని, కేసీఆర్ నాయకత్వంలో బహుశా దేశంలో ఏ రాష్ట్రంలో జరగలేదంటే అది అతిశయోక్తి కానే కాదు అని కేటీఆర్ తెలిపారు.

**వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు ప్రారంభం**

రాష్ట్రంలో వెయ్యికి పైగా గురుకుల విద్యాసంస్థలు ఏర్పాటు చేశామని కేటీఆర్ అన్నారు. అణగారిన వర్గాలు దళితులు, గిరిజనులు, బలహీనవర్గాల పిల్లలకు సకల సౌకర్యాలు కల్పించి ప్రపంచంతో పోటీపడే విధంగా ఏర్పాటు చేశామని చెప్పారు. ఆ ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. 60 డిగ్రీ గురుకుల కాలేజీలు, 146 ఉన్న ఇంటర్ రెసిడెన్షియల్ స్కూళ్లను 592కు తీసుకుపోయామని చెప్పారు. మొత్తంగా 294 గురుకులాల నుంచి 1022 చేసుకున్నామన్నారు. మెడికల్ కాలేజీలు కేవలం ఐదు ఉంటే కేసీఆర్ నాయకత్వంలో జిల్లాకు ఒకటి చొప్పున 33 ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. మెడికల్ కాలేజీలే కాకుండా నర్సింగ్ కాలేజీలను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.
విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మకమైన ఆలోచనలు చేశారని, అటవీ, హార్టికల్చర్, వెటర్నరీ, మహిళా యూనివర్సిటీలు స్థాపించామన్నారు. ఆ యూనివర్సిటీలకు తెలంగాణ ప్రముఖుల పేర్లు పెట్టి గౌరవించుకున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో 26 వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలు ఉంటే వాటిని మూడు దశల్లో అభివృద్ధి చేయాలని నిర్ణయించామని చెప్పారు. మన ఊరు - మన బడి, మన బస్తీ - మన బడి అనే కార్యక్రమాలకు రూ. 7400 కోట్లతో శ్రీకారం చుట్టామన్నారు. ఒక దశ పూర్తి చేశామని, ఇంతలోనే ప్రభుత్వం మారిందని కేటీఆర్ గుర్తు చేశారు.

## 'వక్ఫ్ సవరణ బిల్లు'కు జేపీసీ ఆమోద ముద్ర

సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించినట్లు ప్యానెల్ ఛైర్మన్ జగదాంబిక పాల్ వెల్లడించారు. ఈ సవరణలు చట్టాన్ని మరింత శక్తివంతంగా మారుస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, ఈ 14 ప్రతిపాదనల ఆమోదానికి సంబంధించి జనవరి 29న ఓటింగ్ జరగనుంది. జనవరి 31న తుది నివేదిక లోక్‌సభకు అందజేయనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

## పట్టణాల్లో రైతు కూలీలు హైకోర్టు కీలక ఆదేశం

తెలిపారు. పురపాలకాల్లో ఉన్న రైతు కూలీలకు డబ్బులు ఇవ్వడం లేదని పిటిషనర్ పేర్కొన్నారు. 129 పురపాలకాల్లో 8లక్షల మందికి పైగా రైతు కూలీలు ఉన్నారని చెప్పారు. గ్రామాల్లో ఉన్న వారికి ఇచ్చి పురపాలకాల్లో ఉన్న వాళ్లకు ఇవ్వకపోవడం సరైంది కాదని పిటిషనర్ కోర్టుకు తెలిపారు.
రైతు కూలీలు ఎక్కడున్న అందరూ సమానమేనని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. కేవలం గ్రామాల్లోని వారికే వర్తింపజేయడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని చెప్పారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ ధర్మాసనం.. పురపాలకాల్లోని రైతు కూలీలకు ఆత్మీయ భరోసా పథకం వర్తించడంపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సీజే ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

# బరాబర్.. గద్దర్‌కు పద్మ అవార్డు ఇచ్చేదిలే : కేంద్ర మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్ :** తెలంగాణలో పద్మ పురస్కారాలపై వివాదం నెలకొన్న వేళ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతీ ఒక్కరికీ కేంద్రం అవార్డులు ఇవ్వదని, అర్హులకే మాత్రమే ఇస్తుందని అన్నారు. పద్మ అవార్డుల విషయంలో తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన నేడు స్పందించారు. హైదరాబాద్ లోని బిజెపి సెంట్రల్ కార్యాలయం బండి మీడియాతో మాట్లాడుతూ, పద్మ అవార్డులు స్థాయి ఉన్న వారికి ఇస్తామని తేల్చి చెప్పారు. ప్రజా గాయకుడిగా గద్దర్ ను గౌరవిస్తామని, అదే సమయంలో అయన భావజాలాన్ని వ్యతిరేకిస్తామని చెప్పారు. బీజేపీ కార్యకర్తలను, పోలీసులను చంపిన వారికి అవార్డులు ఎలా ఇస్తాం?. మా కార్యకర్తలను చంపిన వ్యక్తులపై ఆయన పాటలు పాడారు. మరి అలాంటి వ్యక్తికి పద్మ అవార్డు ఎలా ఇస్తాం?. బరాబర్ ఇవ్వం".. అని అన్నారాయన. పద్మ అవార్డుల జాబితాలో అర్హులకే అవార్డులు వచ్చాయని అంటూ,. రాష్ట్ర ప్రభుత్వం మంచి పేర్లు పంపితే కేంద్రం పరిశీలిస్తుందన్నారు.. అయితే. ఏ పేరు పడితే ఆ పేరు పంపితే ఇవ్వరు అని బండి సంజయ్ పేర్కొన్నారు.

**మాకు భేషజాలు లేవు..**

తెలంగాణ ప్రభుత్వానికి అభివృద్ధి మీద చిత్తశుద్ధి లేదని ఫైర్ అయ్యారు కేంద్ర మంత్రి బండి. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తుందని అంటూ ఇప్పటికే . తెలంగాణకు కేంద్రం గత పదకొండేళ్లలో 12 లక్షల కోట్ల రూపాయలు కేటాయించిందని గుర్తు చేశారు. కేంద్ర నిధులతో నడిచే పథకాలను తెలంగాణ ప్రభుత్వం పేర్లను మార్చేస్తున్నదని మండిపెడ్డారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఆపేది లేదన్నారు.. రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు పథకాలు అందేలా కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని వెల్లడించారు..
కాంగ్రెస్ ప్రభుత్వ కుటిల రాజకీయాల కారణంగా పేదలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు బండి. బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నదని, అయితే తామే ఇస్తునట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నదని మండిపడ్డారు. పేదలకు ఇళ్లు ఇవ్వాలని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అన్నారు.. కేవలం పేరు కోసమే పాకులాడుతోందని ఆరోపించారు. మండలానికి ఒక గ్రామానికి మాత్రమే పథకాలను అమలు చేయడం ఎంటి?. మండలంలో మిగతా గ్రామాల పరిస్థితి ఎంటి?. అని ప్రశ్నించారు.

**పైసలన్నీఢిల్లీ కప్పం కట్టడానికే పోతున్నాయి..**

కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర పైసలు లేవని, .. ఉన్న పైసలు ఢిల్లీ లో కప్పం కట్టడానికే సరిపోతోన్నదని అన్నారు బండి. తెలంగాణలో 14 శాతం కమీషన్ల ప్రభుత్వం నడుస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు నడుస్తున్నాయని తెల్చి చెప్పారు.. తమకు ఎటువంటి భేషజాలు లేవని అంటూ కేంద్రం, రాష్ట్రం కలిస్తేనే అభివృద్ధి అని అన్నారు. , రాష్ట్ర ప్రభుత్వానికి పాకిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి నిధులు వస్తున్నాయా? అని ప్రశ్నించారు. పేరు కోసం పాకులాడి గతంలో కేసీఆర్ ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదన్నారు. . 2 లక్షల 40 వేల ఇళ్లను కేంద్రం తెలంగాణకు కేటాయిస్తే.. పేరు కోసం లబ్దిదారులకు ఇవ్వలేదన్నారు. . తెలంగాణ సెంటిమెంట్ తో లాభపడింది ఎవరనేది ప్రజలకు తెలుసు అని బండి సంజయ్ అన్నారు.

## నితీష్ తనయుడు రాజకీయ అరంగేట్రం..! ముహూర్తం ఎప్పుడంటే..?

జరుగుతోంది. హెూలీ తర్వాత ఆయన అధికారికంగా రాజకీయాల్లోకి వస్తా రని.. ఆ మేరకు ముహూర్తం నిర్ణయించినట్లు బీహార్ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి రావడాన్ని బీజేపీకి చెందిన మంత్రి ప్రేమ్ కుమార్ స్వాగతించారు. నిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి వస్తే స్వాగతిస్తానని అన్నారు. ఇది ప్రజాస్వామ్యమని, రాజకీయాల్లోకి వచ్చే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. నిశాంత్ కుమార్ నవ యువకుడు.. ఆయన రాక బీహార్ అభివృద్ధికి ఊపునిస్తుందన్నారు. ఆయన రాజకీయ రంగ ప్రవేశాన్ని స్వాగతిస్తానని చెప్పారు.

**రాజకీయాలకు దూరంగా నిశాంత్ కుమార్...**

బీహార్ సీఎం నితీష్ కుమార్, ఆయన ధివంగత భార్య మంజు సింగ్‌ల ఏకైక కుమారుడు నిశాంత్ కుమార్. ఆయన వయసు 38 ఏళ్లు. ప్రస్తుతం ఆయన రాజకీయాలు, టీవీ డిబేట్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ వస్తున్నారు. బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఇంజినీరింగ్ డిగ్రీ చదివారు. జనవరి 8న, నిశాంత్ కుమార్ తన స్వస్థలమైన భక్తియార్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో తన తండ్రితో కలిసి కనిపించాడు.
ఆ సమయంలో, ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి %జీణఖ%, తన తండ్రికి ఓటు వేయాలని కోరారు. తద్వారా రాష్ట్రంలో మళ్లీ తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భక్తియార్‌పూర్‌లో జరిగిన కార్యక్రమం తర్వాత, నిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి రావచ్చని జేడీయూ సీనియర్ నాయకుడు, బీహార్ మంత్రి శ్రవణ్ కుమార్ అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై నిశాంత్‌కుమార్‌కు పూర్తి అవగాహన ఉందని, ఆయన ప్రగతిశీల యువకుడని చెప్పారు. ఆయనలాంటి ఆలోచనలు ఉన్న యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు.
అదే సమయంలో.. నిశాంత్ కుమార్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని జేడీయు పార్టీ కార్యకర్తలు చాలా కాలం నుంచి కోరుతున్నారు. దీనికి ముందు, నిశాంత్ కుమార్ చివరిసారిగా 2015లో తన తండ్రి ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు.
అప్పట్లో ఆయన రాజకీయాల్లోకి వచ్చే యోచన లేదని స్పష్టంచేశారు. తనకు రాజకీయాలపై ఆసక్తి లేదని, ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించాలని ఎంచుకున్నట్లు తెలిపారు.
అయితే ఇప్పుడు నిశాంత్ కుమార్ రాజకీయ అరంగేట్రానికి రంగం సిద్ధమయ్యిందన్న ఊహాగానాలు బీహార్ రాజకీయాల్లో జోరుగా సాగుతున్నాయి. వచ్చే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన చురుకైన పాత్ర పోషిస్తారని ప్రచారం జరుగుతోంది. నిశాంత్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని నితీష్ కుమార్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై జేడీయు లేదా నితీష్ కుమార్ నుంచి దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. బీహార్ అసెంబ్లీకి ఈ ఏడాది అక్టోబర్ లేదా నవంబర్ నెలలో ఎన్నికలు జరగనున్నాయి. ఆ రాష్ట్రంలో మొత్తం 243 స్థానాలు ఉండగా.. మరోసారి అక్కడ అధికార పగ్గాలు సొంతం చేసుకోవాలని ఎన్డీయే ఉవ్విళ్లూరుతోంది.

## జగన్ వేధింపులతో పారిశ్రామిక వేత్తలు బేజారు - నారా లోకేష్

**విశాఖపట్నం :** ఆధారాలు లేకుండా సాక్షిలో తనపై కథనం రాశారని, దీనిపై ఎన్ని సంవత్సరాలైనా న్యాయపోరాటం చేస్తానని తేల్చి చెప్పారు మంత్రి నారా లోకేష్. ఎన్నిసార్లు కేసు వాయిదా పడినా కోర్టుకు వస్తానని పేర్కొన్నారు. ఆ పత్రికపై వేసిన పరువునష్టం దావా కేసులో విచారణకు నేడు లోకేశ్ ఈరోజు విశాఖపట్నం కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసు విచారించిన న్యాయమూర్తి వాదనలు విన్న తర్వాత కేసును వాయిదా వేశారు.

**దావోస్ పర్యటనపై దుష్ప్రచారం..**

అనంతరం లోకేష్ మీడియాతో మాట్లాడుతూ, దావోస్ పర్యటనపై దుష్ప్రచారం చేస్తున్నారని వైసిపిపై మంత్రి లోకేష్ మండిపడ్డారు. సుస్థిర పాలన వల్లే మహారాష్ట్రకు ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని, వైఎస్ జగన్ మూడు రాజధానుల ప్రకటనతో ఏపీ ప్రజలు చాలా నష్టపోయారని అన్నారు. జగన్ హయాంలో కంపెనీలు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అమర్‌రాజా బ్యాటరీ కంపెనీని గత ప్రభుత్వం వేధించిందని అందువల్లే ఆ కంపెనీ చెన్నైకు తరలిపోయిందన్నారు.
అనంతపురం జిల్లాలో ఏర్పాటైన కియా కంపెనీ ఎవరు తీసుకొచ్చారో అందరికీ తెలుసునని, కియా, టీసీఎస్ క్రెడిట్‌ను వైఎస్‌ఆర్‌సీపీ వాళ్ల అకౌంట్‌లో వేసుకుందామని చూశారన్నారు. పారిశ్రామిక వేత్తలను వేధిస్తే పెట్టుబడులకు ఎవరొస్తారని మంత్రి లోకేష్ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగనివ్వబోమని చెప్పామని, అధికారంలోకి వచ్చాక చేసి చూపించామని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చామని గుర్తు చేశారు.
ఇక మంత్రిగా ఉండటం వల్ల రెగ్యూలర్‌గా పాదయాత్రలు చేయలేమని, కానీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం, వారిని కలిసేందుకు ప్రజా దర్బార్ నిర్వహిస్తుంటామన్నారు. ప్రజల నుంచి అర్జీలు తీసుకుని వారి సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అటు అభివృద్ధితో పాటు ఇటు సంక్షేమంపై ఫోకస్ చేసిందని మంత్రి చెప్పుకొచ్చారు. ఇక గత ప్రభుత్వం రూ.3వేల కోట్ల బకాయిలు పెట్టిందని తెలిపారు. ఆ బకాయిలు వరుసగా తాము కట్టుకుంటూ వస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు ఏ బాధ్యత అప్పగించినా అహర్నిశలు కష్టపడతానని అన్నారు. తనవల్ల పార్టీకి ఏనాడూ చెడ్డపేరు రాకుండా చూసుకుంటానని తెలిపారు.

**వేచి చూడండి..**

మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై తల్లి, చెల్లికే నమ్మకం లేదు.. ఇక నాయకులకేం ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వ అవినీతి కేసులపై వెంటనే విచారణ జరపడం కుదరదని, ఒక్కొక్కటిగా అన్నీ చేస్తామని, వేచి చూడాలని అన్నారు. తప్పు చేసినవారిని ఎవరినీ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు.

## సకల శుభాల మౌని అమావాస్య..

జనసంద్రానికి తీరమా.. అన్నట్టుగా త్రివేణి సంగమం సకల జనుల సందడితో కిక్కిరిసిపోతుంది.. ఈ నెల 13న మొదలైన మహాకుంభమేళ వచ్చే నెల 26 వరకు కొనసాగుతోంది. విభుడు, దేవాదిదేవతలు దివి నుంచి దిగి వచ్చే అమృత కాలమే మహా కుంభమేళ. ఈ 45 రోజుల్లో ఏ రోజులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే భువి నలుచెరుగుల నుంచి సాధుసంతులు, అఘోరాలు, మాన్యులు, సామాన్యులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తుతున్నారు. డే బై డే రద్దీ పెరుగుతోంది. ఇప్పటికే కోట్ల మంది భక్తులు స్నానం ఆచరించారు . ఇన్ని రోజులు ఒక లెక్క. ఈ నెల 29న పోటెత్తే రద్దీ మరో లెక్క. జనవరి 29 ఈసారి మహాకుంభమేళలో వెరీ వెరీ స్పెషల్. ఎందుకంటే ఆరోజు అద్వితియమైన రోజు. బుధవారం మాఘమాస మౌని అమావాస్య మహిమాన్వితమైన సుదినం..
మహాకుంభ మేళలో స్నానమాచరించడమే ఎంతో పుణ్యం. ఇక మాఘ మాస మౌని అమావాస్య కలిసొచ్చిన వేళ.. గంగా స్నానం చేస్తే మరెంతో పుణ్యం. దానాలు చేస్తే జన్మ ధన్యం అనేది భక్తుల విశ్వాసం.. మౌని అమావాస్య రోజున అందరూ షాహి స్నాన్ ఆచరిస్తారు.. మౌని అమావాస్య ధ్యానానికి జ్ఞానానికి చిహ్నం. ఆరోజు మౌనంగా వుంటూ ..పరమేశ్వుడిని ధ్యానిస్తూ పవిత్ర గంగా స్నానంచేసి పితృదేవుళ్లకు నీరాజనాలు అర్పిస్తారు. తద్వారా పూర్వీకులకు సద్గతులు కలగడం సహా అందరికీ సకల శుభాలు కలుగుతాయంటారు పండితులు. మహాకుంభమేళానే ఎంతో మహిమాన్వితం. ఇక ఈసారి మౌని అమావాస్య కలిసిరావడం మరెంతో శుభప్రదం..

**భారీ ఏర్పాట్లు..**

ఇప్పటికే మహా కుంభ మేళాలకు కోట్లలో తరలి వస్తున్నారు భక్తులు. ఇక మాఘ మాస మౌన అమావాస్య ఒక్కరోజే పది కోట్లకు మంచి భక్తులు తరలి వస్తారనేది అంచనా. మౌన అమావాస్య కోసం భారత రైల్వే 150 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఎవరికీ ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా యూపీ సర్కార్ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.
ఈసారి ప్రయాగ్ రాజ్‌లో యువతరంగాల జోరు వెల్లి విరుస్తోంది. ఎక్కడ చూసినా యువోత్సాహం కనిపిస్తోంది. పీఠాధిపతులు, సన్యాసులు, నాగా సాధువులు, పెద్దవాళ్లకు దీటుగా యువత కన్పిస్తున్నారు. భక్తిశ్రద్ధలతో కుంభమేళలో పాల్గొంటున్నారు. కుంభమేళాకు వస్తున్న యువత గురించి ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు..
దేశంలోని యువత తమ ఆచార సంప్రదాయాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడతాయన్నారు ప్రధాని. ఇక మౌని అమావాస్య కోసం దేశ విదేశాల నుంచి యువత ప్రయాగ్ రాజ్ పయనమైంది. జనవరి 29 బుధవారం.. మాఘమాస మౌని అమావాస్య మహాకుంభ మేళ సందడి ఇక పక్కగా మరో లెవల్ కానుంది.

సత్యమేవ జయతే



## :రైతు ఆత్మీయ భరోసా పథకం దేశంలో ఎక్కడా లేదు



యాదాద్రి : రైతు ఆత్మీయ భరోసా పథకం దేశంలో ఎక్కడా లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమికి ఎకరానికి రూ.12 వేలు ఇస్తామని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో ఎన్నికల సమయంలో రేషన్ కార్డులు ఇచ్చారన్నారు. తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో రేషన్ బియ్యం యాభై శాతం మంది తినడం లేదని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తయ్యాక ప్రతీ ఒక్కరికీ ఆరు కిలోల సన్నబియ్యం అందిస్తామని స్పష్టం చేశారు. భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో పండినంత పంట ఎక్కడ పండలేదన్నారు. పండిన ప్రతి గింజ తాము కొనుగోలు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

### మనూర్: PRTU ఆధ్వర్యంలో డిప్యూటీ తహాశీల్దార్కు వినతి




(సత్యమేవ జయతే మనూర్. నారాయణ ఖేడ్కేంద్ర ప్రభుత్వం 01.04.2025 నుండి తమ ఆధీనంలోనికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు CPS స్థానంలో UPS ను అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వాల మీద కూడా అదేవిధంగా అమలు చేయాలని ఒత్తిడి తెస్తున్న క్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా %ఖూా% స్థానంలో ఓపిఎస్ కల్పించవలసిందిగా మనూర్ తసిల్దార్ గారికి %ూ=ుఖ ూ హీూచీూా=% మండల శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించాలని కోరనైనది

## వేములవాడ పట్టణ సమగ్ర అభివృధే ధ్యేయంగా మా మున్సిపల్ పాలకవర్గం పని చేసింది..!




సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : ఈరోజుతో మా మున్సిపల్ పాలకవర్గ పదవి కాలం ముగుస్తున్నందున మా చైర్మన్ ఎన్నికకు సహకరించిన గౌరవ మాజీ శాసనసభ్యులు చేన్నమనేని రమేష్ బాబు గారికి,మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు కేటీఆర్ గారికి,మా మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు ఈ 5 సంవత్సరాల పదవి కాలంలో మాకు సహకరించిన గౌరవ పాలకవర్గ సభ్యులకు,గౌరవ స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి కి వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు గారికి బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ గారికి అన్ని రాజకీయ పార్టీల నాయకులకు,అధికారులకు అనధికారులకు,ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు,వేములవాడ పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు... మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు గారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ మా మున్సిపల్ పాలకవర్గం ఏర్పడిన తర్వాత గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో గౌరవ మాజీ మంత్రి శాసనసభ్యులు కేటీఆర్ గారి సహకారం గౌరవ మాజీ శాసనసభ్యులు చేన్నమనేని రమేష్ బాబు గారి కృషి తో మా పాలకవర్గ సభ్యులు సమన్వయంతో పట్టణంలో పలు అభివృద

### ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేయాలి

### -ఎమెల్సీ శంభీపూర్ రాజు...



సత్యమేవ జయవే కుత్బుల్లాపూర్ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ కార్పొరేషన్ కౌన్సిల్ సభ్యుల పదవి కాలం ముగియడంతో శంభీపూర్ కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ల సహాయ సహకారాలతో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కి వందల కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు.ఎమెల్సీ మాట్లాడుతూ.... పదివి ఉన్నా లేకున్నా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేయాలని తెలిపారు. అభివృద్ధి అనేది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేదని మనం చేసిన పనిని ప్రజలు చిరస్థాయిగా గుర్తుంచుకుంటారని తెలియజేశారు.

# రీజనల్ రింగ్ రోడ్ చుట్టూ రైల్వే లైన్ కు ప్లాన్

సత్యమేవజయతే రీజనల్ రింగ్ రోడ్తో హైదరాబాద్ను మరింతగా విస్తరించాలన్న ఆలోచనలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మరో ఆలోచన చేస్తోంది. ట్రిపుల్ ఆర్ చుట్టూ రీజినల్ రింగ్ రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించిన అంశాన్ని తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది. కేంద్రమంత్రి ఆర్ఆర్ఆర్ చుట్టూ రీజినల్ రింగ్ రైల్వే లైన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించాలని ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు.రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో పాటు రీజినల్ రింగ్ రైల్ ప్రాజెక్టును సైతం చేపడితే ఒకే సమయంలో వేగంగా పనులు పూర్తవుతాయని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. రీజినల్ రింగు రోడ్డు, రీజినల్ రింగ్ రైలుతో తెలంగాణ రాష్ట్రం 60 శాతం పట్టణీకరణ జరుగుతుందని అది గేమ్ ఛేంజర్ అవుతుందని భావిస్తున్నారు. హైదరాబాద్ చుట్టూ 200 కిలోమీటర్ల పరిధిలో పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని అంచనా వేస్తున్నారు.

రీజినల్ రింగ్ రైల్వే లైను ఏర్పాటైతే తెలంగాణకు ఆటోమొబైల్, ఈవీ వాహన తయారీ పరిశ్రమలు భారీగా వచ్చే అవకాశం ఉంది. ఈ మార్గంపై సర్వే చేపట్టాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇప్పటికే ఆదేశించారని కిషన్ రెడ్డి చెబుతున్నారు. , డీపీఆర్ రూపకల్పనతో పాటు స్థల నిర్ధారణ తుది సర్వే చేయడానికి రైల్వే శాఖ 13.95 కోట్లను కేటాయించింది. మొత్తం 340 కిలోమీటర్ల మేర నిర్మాణం




జరుపుకుంటున్న ఆర్ఆర్ఆర్ పరిసరాల్లో భూముల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ఇక ఇప్పుడు ట్రిపుల్ ఆర్ చుట్టూ రీజినల్ రైల్ ప్రాజెక్టు ప్రతిపాదనతో రియల్ ఎస్టేట్ మంరింతగా పుంజుకుంటుందని రియాల్టీ రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే







సత్యమేవజయతే నాగల్ గిద్ద నాగల్గిద్ద మండలం మెగాతండా కు చెందిన ప్రేమ్ సింగ్ భార్య మరియు మోనతండాకు చెందిన కిషన్ నాయక్ కుమారుడు ప్రేమ్ కుమార్ ఇటీవల మరణించగా మరియు అదే తాండకు మీరాబాయి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు సిర్గాపూర్ మండల తాజా మాజీ కో ఆప్షన్ సభ్యులు బషీర్,మాజీ సర్పంచ్ కిషన్,ఆత్మ డైరెక్టర్ వెంకట్, నాయకులు మహేందర్, లక్ష్మణ్ నాయక్, కిషన్, బాబు, వసురం, భీమ్ సింగ్, మోన నాయక్, మహేందర్, బాబు తదితరులు ఉన్నారు.

# ఖేడ్ మున్సిపాలటీ సమస్యలు పరిష్కరిస్తాం..

### ఖేడ్ మున్సిపాలటీ సమస్యలు పరిష్కరిస్తాం..

### -మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్

సత్యమేవజయతే / నారాయణఖేడ్:నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 4, 9 వార్డులలో సీసీ రోడ్డు, మురికి కాలువల నిర్మాణం చేయాలని కాలనీ వాసులు వైస్ చైర్మన్ దారం శంకర్ ను కోరారు.సోమవారం 9వ వార్డు కౌన్సిలర్ హనుమాండ్లుతో కలసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. నారాయణఖేడ్ పట్టణంలో రింగ్ రోడ్డు, అన్ని వార్డులలో సీసీ రోడ్డు, మురుకి కాలువల నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయన్నారు. ఇంటింటికి మంచినీటి సరఫరాకు అమృత్ 2.0 పథకం ద్వారా 13.5 కోట్లతో నీట సమస్యను తీర్చడం జరిగిందన్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామన్నారు.

# బీసీలు రాజ్యాధికారంలోకి రావాలి.. కేప పాల్

సత్యమెవ జయతే – నిర్మల్ నిర్మల్ : ఓట్లు మనవి, అధికారం మాత్రం రెండు వర్గాలకే పరిమితమైంది.. ఇప్పటికైనా బీసీలు, ఎస్టీలు, ఎస్సీలు, మైనార్టీలు మేలుకొని బీసీలను రాజ్యాధికారం చేసే విధంగా ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ పిలుపునిచ్చారు. సోమవారం నిర్మల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ప్రజాశాంతి పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాలన పోవాలి.. పాలన రావాలి.. మాజీ సర్పంచులతో ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కేవలం ఒక్క శాతం ఉన్న రావులు, ఐదు శాతం ఓట్లు ఉన్న రెడ్డిలు రాజ్యాధికారం కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా బీసీలు, మైనార్టీలు, ఎస్సీలు, ఎస్టీలు ఏకతాటి పైకి వచ్చి బీసీలకు రాజ్యాధికారం వచ్చే విధంగా పోరాడాలని, అందుకు వేదికగా రానున్న సర్పంచ్ ఎన్నికల్లో ప్రజా పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఒక్కొక్క గ్రామానికి కోటి రూపాయలు నిధులు కేటాయిస్తానని ఆయన ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థులకు హామీ ఇచ్చారు. 78ఏళ్లుగా కాంగ్రెస్ అధికారంలో ఉండి దేశానికి చేసిందేమీ లేదని, అదే పంథాలో బీజేపీ పార్టీ సైతం నడుస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్ల అప్పులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 11లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలను నడిరోడ్డున పడేశారని, ఒక్కొక్కరి తల మీద కోటి రూపాయల అప్పు చేశారని, రెండు పార్టీలపై విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం సైతం లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి, అప్పుల వడ్డీలకే సరిపోతుందని, దేశం ఎలా



ముందుకు పోతుందని ప్రభుత్వాలను ఆయన ప్రశ్నించారు.ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీ పార్టీ 11ఏళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రధాని నరేంద్ర మోడీని ఆయన ప్రశ్నించారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్ నిధులతో పనులు చేస్తే ఇప్పటికీ వాటి బిల్లులను గత ప్రభుత్వం టిఆర్ఎస్. ప్రస్తుత ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీలు ఇవ్వడం లేదని దుయబట్టారు.. ఈ సందర్భంగా పలువురు మాజీ సర్పంచులు తమ గోడును కేఏ పాల్ ముందు వెళ్ళబోసుకున్నారు. లక్షల రూపాయల అప్పులు చేసి రోడ్లు, డ్రైనేజీలు, వైకుంఠధామాలు నిర్మించామని, బిల్లులు ఇవ్వడం లేదని ఆరోపించారు. మాజీ సర్పంచుల ఆందోళన కార్యక్రమాలకు ప్రజాశాంతి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు.

# బస్సులు ఆగిపోనున్నాయా.. నోటీసులు ఇచ్చిన ఆర్టీసీ సంఘాలు

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యానికి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసులు ఇచ్చింది. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని బస్‌బవన్ చేరుకున్న కార్మిక సంఘం నేతలు నోటీసులు ఇచ్చారు. నోటీసులపై ప్రభుత్వం స్పందించని పక్షంలో కార్మికులు సమ్మెకు దిగే అవకాశం ఉంది.తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యాజమాన్యానికి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసు ఇచ్చింది. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సెలవులపై ఉండటంతో బస్‌భవన్ లోపల ఈడీ మునిశేఖర్‌కు కార్మిక సంఘాలు సోమవారం నాడు నోటీసు ఇచ్చారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్ బస్ భవన్ వద్దకు భారీగా ఆర్టీసీ కార్మిక సంఘాలు చేరుకున్నాయి. దీంతో బస్‌భవన్ వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఎలక్ట్రిక్ బస్సులు తీసుకొస్తే డ్రైవర్ల ఉపాధి కోల్పోయే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి ఉన్న డ్రైవర్లనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, 21వ వేతన సవరణ సంఘం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ జేఏసీ డిమాండ్ చేస్తోంది. సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత ఒకటి రెండు రోజుల్లో ప్రభుత్వం స్పందించే అవకాశం ఉంది. లేనిపక్షంలో సమ్మె చేసే ఆలోచనలో ఆర్టీసీ సంఘం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే సమ్మెకు ఆర్టీసీ ఉద్యోగులు సహకరిస్తారా లేదా అనేది ఉత్కంఠంగా మారింది. ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం.. అదిరిపోయే వార్త చెప్పిన ఏపీ ప్రభుత్వం కాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమను పట్టించుకోవడం లేదని.. తమ సమస్యలను పరిష్కరించడం




లేదని ఆర్టీసీ కార్మికులు చెబుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకపోవడంపై ఆర్టీసీ కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పరిస్థితి. ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సుల వల్ల ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని.. అలాగే ఆర్టీసీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని మండిపడుతున్నారు. అలాగే ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన మహిళలకు ఉచిత బస్సు పథకం కారణంగా పనిభారం కూడా పెరిగిందని కార్మికులు వాపోతున్నారు. ఈవీ బస్సులను స్వాగతిస్తున్నామని.. కానీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడాన్ని వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. సర్వీసుల్లో ఉన్నవారి సమస్యలే కాదు.. రిటైర్డ్ అయిన వారి సమస్యలు ఇంకా తీరనే లేదని, పెండింగ్‌లో బకాయిలు, అడుగు పడని పేస్కేళ్లు, చెల్లించని సీసీఎస్ బకాయిలు, డీఏ బకాయిలు, యూనియన్ల ఏర్పాటు, ప్రభుత్వంలో విలీనం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాల సవరణ ఎన్నో హామీలు ఇచ్చారని ఆర్టీసీ జేఏసీ పేర్కొంది. నోటీసులపై ప్రభుత్వం స్పందించని పక్షంలో సమ్మెకు దిగుతామని ఆర్టీసీ జేఏసీ స్పష్టం చేసింది.

# హైదరాబాద్ నగరంలో దారుణం.. పసికందును పడేసింది ఎవరు..



**సత్యమేవ జయతే – హైదరాబాద్** హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో దారుణం చోటుచేసుకుంది. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక పసికందు డెడ్ బాడీని స్థానికులు గుర్తించారు. గంపల బస్తీలోని నాలాలో పసికందు డెడ్ బాడీ కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న జీడిమెట్ల పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు. నాలాలోకి ఈ డెడ్ బాడీ ఎలా వచ్చిందనే కోణంలో విచారణ చేపట్టారు. ఎక్కడినుంచైనా ఈ పసికందు డెడ్ బాడీ కొట్టుకువచ్చిందా, లేదంటే గంపల బస్తీలో ఉంటున్నవారు ఎవరైనా పడేశారా అనేది తెలియాల్సిఉంది. పాప కావడంతో పుట్టినతర్వాత ఉద్దేశపూర్వకంగా నాలాలో పడేసిఉంటారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో పుట్టిన తర్వాత పిల్లలను వదిలించుకునే ఉద్దేశంతో తుప్పల్లో లేదా నాలాల్లో పడేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. అమ్మాయిల విషయంలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. పుట్టిన బిడ్డలను ఇలా చేయడం నేరమని తెలిసినప్పటికీ కొంతమందిలో ఇంకా చైతన్యం రాకపోవడంతో సొంత బిడ్డలను వదిలించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. గతంలో అలా..గతంలో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించి అమ్మాయి అని తెలియగానే గర్భంలో ఉండగానే బిడ్డను చంపేటువంటి ఘటనలు ఎక్కువ జరుగుతుండేవి. గర్భం దాల్చడానికి ముందు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం నేరమని తెలిసినప్పటికీ కొన్ని ఆసుపత్రుల్లో అనధికారికంగా ఈ పరీక్షలు నిర్వహించేవారు. దీంతో ప్రభుత్వం రంగంలోకి దిగి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకుండా కఠినమైన చర్యలు చేపట్టింది. ఏదైనా ఆసుపత్రుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు తెలిస్తే ఆసుపత్రి అనుమతులు రద్దు చేయడంతో పాటు వారిపై కేసులు నమోదు చేయడం, తల్లిదండ్రులపై కేసులు పెట్టడం వంటి చర్యలతో లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా అడ్డుకట్టవేయగలిగారు. ఇప్పటికీ అక్కడక్కడ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ గతంతో పోలిస్తే తగ్గుముఖం పట్టినట్లు చెప్పుకోవచ్చు.

ప్రస్తుతం ఇలా..

లింగ నిర్ధారణ పరీక్షలకు ప్రభుత్వం అడ్డుకట్ట వేయడంతో ప్రస్తుతం పుట్టిన తర్వాత బిడ్డలను వదిలించుకునేందుకు కొంతమంది తమ పిల్లలను వారి చేతులతోనే చంపేస్తున్నారు. ప్రభుత్వం ఇటువంటి ఘటనపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందనే వాదన వినిపిస్తోంది. ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతోనే ఇలాంటి దురాగతాలకు అడ్డుకట్ట వేయవచ్చని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# రౌడీ షీటర్ దారుణ హత్య.. కులాంతర వివాహమే కారణమా..




సూర్యాపేట సూర్యాపేట: మామిళ్లగడ్డకు చెందిన రౌడీ షీటర్ వడ్లకొండ కృష్ణ దారుణ హత్యకు గురయ్యాడు. జనగామ రహదారి నుంచి పిల్లలమర్రికి వెళ్లే మూసీ కెనాల్ కట్టపై గుర్తుతెలియని దుండగులు అతన్ని హతమార్చారు. అతి కిరాతంగా బండరాళ్లతో తలపై మోది హత్య చేశారు. కృష్ణపై రౌడీ షీట్ ఉండగా.. 8 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. ఆరు నెలల క్రితమే పిల్లలమర్రికి చెందిన యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. అయితే కులాంతర వివాహం చేసుకోవడం వల్లే హత్య జరిగినట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న డీఎస్పీ రవి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు పరువు హత్యనా లేక పాత కక్షలతో హత్య చేశారా? అన్న కోణంలో దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ఆరు నెలల క్రితమే వివాహం కావడంతో యువతి గుండెలు పగిలేలా రోదిస్తోంది. తల్లిదండ్రులను కాదని ప్రేమించిన వాడిని పెళ్లి చేసుకున్న ఆరు మాసాల్లోనే అతను దూరం కావడంపై తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కాగా, హత్య ఘటన జిల్లాలో పెను సంచలనంగా మారింది.

# పోలీసులకు ఝలక్ ఇచ్చిన రెవెన్యూ అధికారులు.. ఏమి చేయాలో


**సత్యమేవ జయతే – కరీంనగర్**

కరీంనగర్: కరీంనగర్‌లో పోలీస్ వర్సెస్ రెవెన్యూ వార్ నడుస్తోంది. రెవెన్యూ అధికారులు మాత్రం తగ్గేదేలే అని అంటున్నారు. కరీంనగర్‌లో నువ్వా నేనా అనే విధంగా రెవెన్యూ, పోలీస్ విభాగాల మధ్య వివాదం ముదురుతోంది. ఏమి చేయాలో తోచక పోలీసులు మల్లాగుల్లాలు పడుతున్నారు. దీనికి కారణం కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ పర్యటనే అనే తెలుస్తోంది. మూడు రోజుల క్రితం కరీంనగర్‌లో కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ పర్యటించారు. ఈ పర్యటనలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అయితే మంత్రులను పోలీసులు పదే పదే తోసేశారు. దీంతో మంత్రులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అయితే ఈ పర్యటనలో జరిగిన ఇబ్బందులపై జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులకు మెమొలు జారీ చేసి వివరణ కోరారు. ఈ విషయంపై కలెక్టర్ త్వరాత వివరణ కూడా ఇచ్చారు. కానీ ఈ వివాదం అంతటితో సద్దుమణిగినట్లు కనిపించడం లేదు. తాజాగా మరోసారి ఈ వివాదంలో పోలీసులు వర్సెస్ రెవెన్యూ అధికారులు అన్న చందంగా మారింది. దీంతో ఇప్పుడు ఈ వివాదం రాజుకుంది. కరీంనగర్ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌కు రెవెన్యూ శాఖ అడ్డుపుల్ల వేసినట్లు తెలుస్తోంది. రేపు జరగాల్సిన స్పోర్ట్స్ మీట్‌కు రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ఆటంకాలు కల్పిస్తోంది. అంబేద్కర్ స్టేడియం తలుపులకు తాళాలు, గెస్ట్‌హౌస్ ఇచ్చేందుకు ససేమిరా అంటున్నారు.




రేపు ఉదయం అట్టహాసంగా ప్రారంభం కావాల్సిన స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి. రెవెన్యూ అధికారుల తీరుతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో కరీంనగర్ పోలీసులు ఉన్నారు. రెవెన్యూ శాఖతో వివాదంతో పోలీసుశాఖకు అన్ని విభాగాలు సహాయ నిరాకరణ చేపట్టాయి. ఇటీవల జరిగిన పరిణామాలే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఇప్పుడు ఈ రెండు శాఖల మధ్య ఉన్నతస్థాయి అధికారులు కల్పించుకుని సద్దుమణిగేలా చేయాల్సి ఉంది.

# రాజ్యాంగాన్ని పక్కాగా పాటించాలి..: జస్టిస్ అనీల్ కుమార్



**సత్యమేవ జయతే – హైదరాబాద్** హైదరాబాద్ : రాజ్యాంగాన్ని పక్కాగా పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జస్టిస్ అనీల్ కుమార్ తెలిపారు. రాజ్యాంగంలోని విలువల కోసం లాయర్లు కృషి చేయాలన్నారు. పెండింగ్ కేసులను పరిష్కరించడంలో న్యాయవాదుల సహాయ సహకారాలు ఎంతో అవసరం అని తెలిపారు.

స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని.. వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని డీఆర్ఎటీ కోల్‌కతా చైర్‌పర్సన్, జస్టిస్ అనీల్ కుమార్ శ్రీవాస్తవ తెలిపారు. 76 గణతంత్ర వేడుకల సందర్భంగా హైదరాబాద్ డీఆర్టీ ప్రాంగణంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రాజ్యాంగాన్ని పక్కాగా పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జస్టిస్ అనీల్ కుమార్ తెలిపారు. రాజ్యాంగంలోని విలువల కోసం లాయర్లు కృషి చేయాలన్నారు. పెండింగ్ కేసులను పరిష్కరించడంలో న్యాయవాదుల సహాయ సహకారాలు ఎంతో అవసరం అని తెలిపారు. యువ లాయర్లు సీనియర్ న్యాయవాదులను ఆదర్శంగా తీసుకోవాలని జస్టిస్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. అనంతరం డీఆర్టీ1, డీఆర్టీ2 ప్రిసైడింగ్ అధికారులు, గుమ్మడి గోపీచంద్, రామేశ్వర్ గంగారామ్ కోతే, అసోసియేషన్ ప్రెసిడెంట్ జికె దేశ్‌పాండే, జనరల్ సెక్రటరీ డి. రాఘవులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డీఆర్టీ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు పతకాలను అందజేశారు. అనంతరం పలువురు సీనియర్ న్యాయవాలను డీఆర్ఎటీ కోల్‌కతా చైర్‌పర్సన్, జస్టిస్ అనీల్ కుమార్ శ్రీవాస్తవ, డీఆర్టీ1, డీఆర్టీ2 ప్రిసైడింగ్ అధికారులు, అసోసియేషన్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ ఘనంగా సత్కరించారు. తెలంగాణ ఎన్‌సిసి నేవల్ యునిట్ కేడిట్స్ నిర్వహించిన పెరేడ్ పలువురిని ఆకట్టుకుంది.

# జనవరి 28న ఖమ్మంలో జరిగే పి డి ఎస్ యు ల విలీన సభను జయప్రదం చేయండి.



**సత్యమేవ జయతే -ఖమ్మం** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఎస్సార్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది ..

ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొనిమాట్లాడుతూ గత కొంతకాలంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో విడివిడిగా పనిచేస్తున్న రెండు పీ.డీ.ఎస్.యూ లు ఈనెల 28న ఖమ్మం అంబేద్కర్ భవన్ లో జరిగే విలీన సభ ద్వారా ఐక్యమవుతున్నాయని అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘ చరిత్రలో ఇదొక చారిత్రాత్మకమైన సందర్భం అన్నారు. ఈ ఐక్యత దేశంలో ఉన్న మరిన్ని విప్లవ విద్యార్థి సంఘాల ఐక్యతకు తోడ్పాటున అందిస్తుందన్నారు. దీని ద్వారా దేశవ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020 ను తీసుకొచ్చి పేద విద్యార్థులకు ఉన్నత విద్య ను దూరం చేస్తుందన్నారు. దేశంలో నిరుద్యోగం,అవిద్య, అనారోగ్యం పెరిగిపోయిందని వాపోయారు. యూజీసీ నియమ నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకొని విశ్వవిద్యాలయాల్లో మతోన్మాద శక్తులకు నిలయాలుగా మార్చేందుకు కుట్రలు చేస్తుందన్నారు. బిజెపి పరిపాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలకు పాల్పడి నిరుద్యోగుల గొంతు కోస్తుందన్నారు. ఇటీవలే బీహార్ లో పేపర్ లీకేజీ అయ్యి లక్షలాదిమంది విద్యార్థులు రోడ్లమీదకు వచ్చి ఆందోళన చేశారన్నారు. విద్యార్థులకు బోధించే సిలబస్ లో మూఢనమ్మకాలను ప్రేరేపించే బాణామతి, చేతబడి, జ్యోతిష్యం లాంటి అంశాలను చొప్పిస్తుందన్నారు. మతోన్మాద ఫాసిస్టు రాజ్యాన్ని నిర్మించేందుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తుందని విద్యార్థులుగా దీనిని తిప్పి కొట్టాల్సిన తక్షణ కర్తవ్యం నేడు ఉందన్నారు.

రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ చిన్న చిన్న సమస్యలను కూడా విద్యా కమిషన్కు ముడి పెట్టడం వల్ల కనీస సౌకర్యాలు లేక ప్రభుత్వ విద్యాసంస్థలు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నాయన్నారు. వేలాది పాఠశాలలను మూసి వేయడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పాలకులు మారిన వారి విధానాలు మారకపోవడం వల్ల విద్యారంగం రోజురోజుకు తీవ్రమైన సమస్యలతోని సుడిగుండంలోకి వెళుతుందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో పిడిఎస్యు బలమైన పోరాటాల నిర్మిస్తుందన్నారు. రెండు విప్లవ సంఘాల ఐక్యత దానికి తోడ్పాటున అందిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు చందు సాగర్ భాను రవికుమార్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఝలంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సర్కిల్ ఇంజనీర్ అసిస్టెంట్. ప్రభుత్వ ఆఫీసులో ఎవరైనా సరే లంచం అడుగుతే మాకు సమాచారం ఇవ్వండి ఏసీబీ మెదక్ రేంజ్




**సత్యమేవ జయతేమెదక్ జిల్లా** మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలోని కాళ్లకల్ సర్కిల్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణ 63కేవీఏ థర్డ్ ఫేజ్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి కరెంటు ఇవ్వడానికి ఫిర్యాదుదారుడి నుంచి రూ.20 వేలు లంచం డిమాండ్ చేస్తూ ఏసీబీకి పట్టుబడ్డాడు. కృష్ణ ఫిర్యాదుదారుడి నుంచి మొత్తం రూ.30 వేలు లంచం డిమాండ్ చేశాడు. అందులో నుంచి రూ.10 వేలు ఇప్పటికే తీసుకున్నాడని ఏసీబీ అధికారులు తెలిపారు.

## మూడు రోజుల క్రితం అదృశ్యమైన వ్యక్తి దారుణ హత్య




**/హత్నూర:** మూడు రోజుల క్రితం అదృశ్యమైన వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు హత్య అనంతరం గోన సంచిలో కట్టి పారేసిన వైనం, కామారెడ్డి జిల్లా బిక్కునూరు మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన నారాయణ, సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం, బొరపట్ల శివారులో ఓ సీడ్స్ కంపెనీలో పనిచేస్తున్నాడు గ్రామ శివారులో, డంపింగ్ యార్డ్ సమీపంలోని వాహనదారులు మృతదేహాన్ని గుర్తించి, పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, అదృశ్యమైన నారాయణ డెడ్ బాడీ గా గుర్తించారు, తన భర్త కనిపించడం లేదని మూడు రోజుల క్రితం భార్య కంప్లైంట్ ఇచ్చినట్లు పోలీసులు వెల్లడించారు హత్య ఎవరు చేశారనేది, ఎందుకు చేశారు అనేది, కోణాలు దర్యాప్తు, చేస్తున్నారు, భార్య లక్ష్మి తో పాటు మరో నలుగురిని, సంగారెడ్డి జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలుస్తుంది



సత్యమేవ జయతే కొండాపూర్ గ్రామ ప్రజల పక్షాన టీజిఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారికి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారికి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇండ్ల పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు పంపిణీ, రైతు భరోసా ఈ పథకాలను కొండాపూర్ గ్రామం ను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిన చేసి 100 శాతం అర్హులందరికీ లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు చేపడుతున్నారు. పథకాలను కొండాపూర్ గ్రామం లో అమలు చేస్తున్నటువంటి టీజిఐఐసి నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారికి, వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారికి కొండాపూర్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాము అని కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి గారు తెలిపారు.

## శ్రీచైతన్య విద్యాసంస్థలకు భారీ షాక్ ఇచ్చిన ఫుడ్ సేఫ్టీ అధికారులు..



**సత్యమేవ జయతే – హైదరాబాద్** హైదరాబాద్: అపరిశుభ్రంగా వంటగదిని నిర్వహించడంపై మాదాపూర్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థల యాజమాన్యంపై ఆహార భద్రతా విభాగం అధికారులు సీరియస్ అయ్యారు. ఈ మేరకు సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. మాదాపూర్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను ఆహార భద్రతా విభాగం అధికారులు రద్దు చేశారు. గత శుక్రవారం శ్రీచైతన్య కిచెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేల మందికి భోజనం తయారు చేస్తున్న వంటగదిలో పాడైపోయిన ఆహార పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. సుమారు 125 కిలోల గడువు తీరిన ఆహార పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. బియ్యం, కూరగాయలు, పప్పుదినుసులను అపరిశుభ్ర వాతావరణంలో స్టోర్ చేస్తున్నట్టు గుర్తించారు. కిచెన్, స్టోర్ రూమ్‌లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నట్టు తేల్చారు. ఈ వంటగది నుంచే గ్రేటర్ హైదరాబాద్‌లోని చైతన్య కాలేజీల హాస్టళ్లకు ఆహారం సరఫరా చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఇక్కడ వండే భోజనాన్నే హాస్టళ్లలోని వేల మంది విద్యార్థులకు రోజూ అందజేస్తున్నట్లు నిర్ధారించారు. కిచెన్ మొత్తం అపరిశుభ్రంగా ఉండడంపై ఆహార భద్రతా విభాగం అధికారులు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కిచెన్‌ను సీజ్ చేయాలని, ఫుడ్ లైసెన్స్ రద్దు చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు మాదాపూర్(ఖానామెట్)లోని చైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్ రద్దు చేస్తూ ఉన్నతాధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. వంటగదిలో ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఉత్తర్వులు ఉల్లంఘించి ఆహారం తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సొంత నిధులతో బోరు వేయించి విద్యార్థులకు తాగునీటి సమస్య పరిష్కరించిన సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ములకు వర్ధన్ రెడ్డి.....



**సత్యమేవ జయతే – గుమ్మడిదల**

జడ్.పి.హెచ్.ఎస్ గుమ్మడిదల పాఠశాల విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా తాగునీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నప్పటికీ సమస్య ఎందరికో చెప్పినా పరిష్కరించకపోవడంతో 76వ గణతంత్ర దినోత్సవాన్నికి వెళ్లిన సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకురాగానే విద్యార్థుల కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉంటామని ఉపాధ్యాయులకు హామీ ఇస్తూ వెంటనే బోర్ బండిని తీసుకువచ్చి బోరు బావి వేయించడంతో విద్యార్థుల తాగునీరు సమస్య పరిష్కారం అయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు అందరూ సిజిఆర్ సేవలు మరువలేనివి అని తను ఉన్నత శిఖరానికి చేరుకునే విధంగా తమ వంతు సహాయాన్ని అందిస్తామని తెలిపారు ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. గుమ్మడిదల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకునే విధంగా ఉపాధ్యాయులను విద్యార్థులు వారి గుర్తుపెట్టుకునే విధంగా తయారు చేయాలని విద్యార్థుల కోసం ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు వస్తే సాధ్యమైనంతవరకు పరిష్కరించడానికి ముందుంటామని సూచించాలి కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు యువకులు గ్రామస్తులు సిజిఆర్ ట్రస్ట్ సభ్యులు విద్యార్థులు తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై జరిగిన దాడిని ఖండించిన ఎమ్మెల్సీ %ఠ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్







**సత్యమేవ జయతే –భద్రాద్రి, కొత్తగూడెం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామం నందు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 4 పథకాలను అమలు చేయడానికి నిన్న ఏర్పాటు చేసిన సభ లో బెండలపాడు గ్రామం కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కోడెం రవి పై కాంగ్రెస్ పార్టీ వారు దాడి చేయగా, తన తలకు బలమైన గాయం కాగా ఖమ్మం కార్తీక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు రవి ని చేర్పించారు..ఎమ్మెల్సీ %ఠ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు, కొడెం రవిని మరియు తన కుటుంబ సభ్యులను హాస్పిటల్ నందు పరామర్శించారు, బిఆర్ఎస్ పార్టీ తరఫున తన పై జరిగిన దాడికి, న్యాయం జరిగేవరకు పోరాడతామని హామీ ఇచ్చినారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో నిన్న జరిగిన ప్రభుత్వ సభ నందు, ఇటువంటి దాడి జరగటం చాలా సిగ్గుచేటు, కాంగ్రెస్ గుండాల దృశ్చర్యను బిఆర్ఎస్ పార్టీ ఖండిస్తుంది, ఈ దాడి చేయుటలో ఉన్న ప్రతి ఒక్కరి పై శిక్ష పడేలా మేము చూస్తాం, అలానే కోడెం రవికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది, అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మేడ మోహన్ రావు, తదితర అశ్వరావుపేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఐక్య పోరాటాలకు సన్నద్ధం

**ప్రజా సమస్యలపై ఐక్య పోరాటాలకు సన్నద్ధం**

**రాష్ట్ర మహాసభలో ప్రజా సమస్యలపై చర్చించాం**

**పలు కీలక అంశాలపై తీర్మానాల ఆమోదం**

**పేదలకు స్థలాలిచ్చి ఇంటి నిర్మాణానికి ₹.15 లక్షలు ఇవ్వాలి**

**కనీసం మద్దతు ధర చట్టం పట్టని బిజెపి, కాంగ్రెస్**

**కోటిన్నర మంది కార్మికులకు కనీస వేతనాలు కరువు**

**మూసి ప్రక్షాళన పేర ఇళ్ల తొలగింపు అన్యాయం**

**మహాసభ తీర్మానాలను మీడియాకు వెల్లడించిన సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, మల్లు లక్ష్మి**




**సంగారెడ్డి కొండాపూర్ జనవరి 27 సత్యమేవ జయతే** ప్రతినిధి..రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై రాష్ట్ర మహాసభలో చర్చించి పలు కీలక అంశాలపై తీర్మానాలను ఆమోదించామని సిపిఐఎం కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య మల్లు లక్ష్మి తెలిపారు. సంగారెడ్డిలోని నగర్ లోని మల్లు స్వరాజ్యం ప్రాంగణం(గోకుల్ గార్డెన్) లో ఈ నెల 25ు 28 తేదీలలో జరుగుతున్న రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా మీడియా పాయింట్ లో చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాలుగు రోజులపాటు జరుగుతున్న రాష్ట్ర మహాసభలో రాష్ట్రంలోని వివిధ ప్రధాన అంశాలపై చర్చించినట్లు వారు తెలిపారు. చర్చించిన అంశాలపై మహాసభలో తీర్మాలను ఆమోదించినట్టు పేర్కొన్నారు. దేశ ప్రజలకు అన్నం పెట్టెందుకు రైతాంగం పండిస్తున్న పంటలకు కనీసం మద్దతు ధర కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానం చేసినట్టు పేర్కొన్నారు. కనీస మధ్యతరాల చట్టం కోసం రైతాంగం దేశవ్యాప్తంగా సమరసిలంగా పోరాడుతున్న పరిస్థితి ఉందన్నారు. ఎన్నికల ముందు ప్రధాని మోడీ కనీసం మధ్యతర చట్టం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మోసం చేశాడని విమర్శించారు. ఆరు పంటలకు బోనస్ ఇస్తామని నాలుగు పంటలకు కనీసం మధ్యతర కల్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా రైతాంగ సమస్యలను పక్కన పెట్టిందని బియ్యబట్టారు. రాష్ట్రంలో కోటి 30 లక్షల మంది కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ విడుదల చేసిన కనీస వేతనాలు జీవో సిగ్గుచేటుగా ఉందన్నారు రోజుకు 175 రూపాయలు కూలి ఇస్తే సంబర పడాలని చెప్పడం నిసిగ్గుగా ఉందన్నారు. నెలకు ₹.4628 కుటుంబ పోషణకు సరిపోతాయని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు రాష్ట్రంలో ఏ బీజేపీ నాయకుడైనా సరే ఆ వేతనంతో తమ కుటుంబాన్ని కడుపుకోగలడా అని ప్రశ్నించారు పదివేల కనీస వేతనం నిర్ణయించారని , ప్రతి ఐదేళ్లకోసారి కనీస వేతనాలను పునర్ నిర్ణయం చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే మూడు పర్యాయాలు పెంచాల్సి నా కనీస వేతనాలు అమలుకు నోచుకోలేదన్నారు. కనీస వేతనాలను పెంచితే ప్రభుత్వానికి పైసా ఖర్చు ఉండదని అయినా పెట్టుబడుదారులు కార్పొరేటర్ లాభాల కోసం కార్మికుల కనీస వేతనాలు పెంచేందుకు సిద్ధపడటం లేదని విమర్శించారు. 73 షెడ్యూల్ ఇండస్ట్రీలకు కనీస వేతనాల ముసాయి దాని విడుదల చేసి ₹.11000 ఇస్తే సరిపోతుందని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం దూరంగా ఉందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో ఐక్య పోరాటాలు నిర్వహించేందుకు ఉద్యమ కార్యాచరణను మహాసభలో ఖరారు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.


**సొంతిల్లు అనేది ఆత్మగౌరవ సమస్య: మల్లు లక్ష్మి**

సొంతిల్లు అనేది ఆత్మగౌరవ సమస్యగా ఉంటుందని పేదలకు ఇండ్లు ఇళ్లస్థలాలు ఇచ్చే విషయంలో గత 15 టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా ఒకేలా వివరిస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి దుయ్యబట్టారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తామని చెప్పిన రాష్ట్రంలో ఏ పేదలకు కూడా ఇళ్ల కేటాయింపు జరగలేదన్నారు టిఆర్ఎస్ నియంతృత ప్రభుత్వాన్ని కాదనుకొని కాంగ్రెస్కు ఓట్లు వేసిన ప్రజలకు ఈ ప్రభుత్వం కూడా తీరని అన్యాయమే చేస్తుందని పేర్కొన్నారు. సిపిఎం పోరాటాల ఫలితంగా సీఎం రేవంత్ రెడ్డి జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా రాష్ట్రంలోని 11 నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరు చేస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు ఎన్నికల ముందు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు కేవలం ఐదు లక్షలు మాత్రమే ప్రకటించడం సరైనది కాదన్నారు కేరళలో లెఫ్ట్ ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణం కోసం పది లక్షల రూపాయల చొప్పున ఇస్తుందని ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంటి నిర్మాణ వ్యయం పెరుగుతున్నందున లబ్ధిదారునికి 15 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని మహాసభ డిమాండ్ చేసినట్టు ఆమె వివరించారు ఇంటి స్థలాలు లేని పేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు రాష్ట్రంలో లక్షకు పైగా పేదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించి కేసులు పెట్టి భయభ్రాంతుల గురి చేశారన్నారు రాష్ట్ర ప్రభుత్వం భే షరతుగా పేదలపై పెట్టిన కేసుల్ని వెంటనే ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రాష్ట్రంలో 2.5 లక్షల ఇళ్లు మంజూరు చేసినట్టుగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పార్లమెంటులో ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రధానమంత్రి అవాజ్ యోజన కింద పేదలకు ఇల్లు ఇచ్చారో చూపించాలని ఆమె నిలదీశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంలో దోబూచులాడుతున్నాయని పేర్కొన్నారు. రాబోయే కాలంలో పేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేసే వరకు సమరశీలంగా ప్రజా పోరాటాలు నిర్వహించాలని మహాసభ ఉద్యమ కర్తవ్యంగా ఎంచుకుందని తెలిపారు. స్థలాలు లేని పేదలను గుర్తించి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బంజరు, ప్రభుత్వ భూములను ఇళ్ల స్థలాల కోసం కేటాయించి పేదలకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న గ్రామీణ పేదలకు సంవత్సరానికి 200 పని దినాలు, రోజుకు ₹. 600 వేతనం చెల్లించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి నిధుల కేటాయింపులు తగ్గిస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న గ్రామీణ పేదలకు ఆధార్ సంబంధం లేకుండా పని కల్పిస్తూ పేమెంట్స్ చెల్లించాలని కోరారు. పట్టణాలలో విలీనం చేసిన గ్రామాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మూసి ప్రక్షాళన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇల్లును కూల్చివేయడం దారుణమైన విషయమన్నారు. దశాబ్దాలకు పైగా పేదలు ఇల్లు కట్టుకొని జీవిస్తుంటే ఉన్నట్టుండి బుల్డోజర్లు పెట్టి నీలమట్టం చేయడం దుర్మార్గమైన పాలన అని ఆమె దుయ్యబట్టారు. పేరుట కార్పోరేట్ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుగా మార్చుకొని దోచుకోవాలని చూస్తుందని విమర్శించారు. మహాసభల్లో చర్చించి ఆమోదించిన ప్రజా సమస్యలపై రాబోయే కాలంలో మరింత మిలిటెంట్ పోరాటాలకు సిపిఐఎం సన్నద్ధమవుతుందని తెలిపారు. సమావేశంలో సిపిఐ ఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. అడివయ్య పాల్గొన్నారు.

# గుంతలు...... తీరని చింతలు....










**సత్యమేవ జయతే –మోమిన్ పేట్ ప్రతినిధి** మోమిన్పేట్ నుంచి శంకర్పల్లి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలు ఏర్పడి వాన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమయంలో బైక్ పై వెళ్తున్నవారు కానీ కార్లో వెళ్తున్నారు వారు కానీ ఆ గుంతలలో టైర్లు పడి వీల్ డామేజ్ అవుతున్నాయి టైర్లు కూడా పగిలిపోతున్నాయి. అంతేకాకుండా ఆ డ్యామేజ్ కి బైకు యాక్సిడెంట్ అవ్వడం వలన బైకులు దారి తప్పి పొదలలోకి దూసుకెళ్లి వాన దారులకు భారీగా ఆక్సిడెంట్లై మరణించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. వికారాబాద్ జిల్లాలో ఎంతోమంది ఎమ్మెల్యేలు మారారు. మోమిన్ పెట్ మండలంలో కూడా ఎంపీపీలు ఎమ్మార్వోలు ఎంపీడీవోలు ప్రభుత్వ అధికారులు ఎందరో మారారు కానీ ఈ రోడ్డుకు మాత్రం మహర్దశ లేకుండా పోయింది. ఈ ఆక్సిడెంట్లకు బాధ్యులు ఎవరు. పూర్తిగా ధ్వత్సమైన ఈ ప్రధాన రహదారికి బాధ్యులు ఎవరు. మోమిన్ పెట్ దగ్గర ఉన్నటువంటి బ్రిడ్జి సైడ్ వాల్స్ లేకుండా ప్రమాదకరంగా మారింది. దీంతో సైడ్ బాల్స్ లేకపోవడంతో రాత్రి వేళల్లో అదుపుతప్పి బైకులు గాని కాళ్లు గాని ఈ వాగులో పడి పడి చాలామంది చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ రోడ్డుపై సుమారుగా మోమిన్పేట్ నుంచి మహతాబ్ కాను గూడా వరకు భారీ గుంతలు ఏర్పడ్డాయి.మోమిన్ పేట్ మండలంలోని పలు గ్రామాల ప్రజలు మరియు వాహనదారులు పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం మాత్రం శూన్యం. అయితే ఎక్కడ ఏమి అర్థం కాక దిక్కుతోచక ఏం చేయాలో కూడా అర్థం కాక వాన దారులు పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2014లో అధికారంలోకి వచ్చి కూడా ఈ రోడ్డుకు మరమ్మత్తులు కూడా చేపించలేకపోయింది, అదే కాదు ఈ రోడ్డుపైన మళ్లీ కొత్త రోడ్ కూడా వేయించలేకపోయింది. ఇది గమనించిన వికారాబాద్ జిల్లా ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీకి మొగ్గుచూపి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. అయితే ఇప్పుడైనా మోమిన్పేట్ నుంచి మహితాబ్ ఖాన్ గూడ వరకు లేదా శంకర్పల్లి వరకు ఈ రోడ్డును బాగు చేసి కొత్త రోడ్డును వేయించి వందనాలు బ్రిడ్జిలను కూడా కొత్తవి ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి మేలు జరిగే విధంగా ప్రమాదాలను నివారించే విధంగా కోరుతున్నారు. ఈ సమస్య వికారాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారి దృష్టికి వెళ్లి వారు వెంటనే స్పందించి ఈ రోడ్డుపైన ప్రత్యేక దృష్టి పెట్టి ప్రత్యేక నిధులు కేటాయించి ఈ రోడ్డుకు మహార్ధశ కల్పించాలని మోమిన్పేట్ మండలవాసులు మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

సత్యమేవ జయతే



# వికలాంగురాలు మట్టపల్లి పూలమ్మ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన మోతే మండలం ఎమ్మార్వో సంఘమిత్ర ను వెంటనే సస్పెండ్ చేయాలి.

**వికలాంగురాలు మట్టపల్లి పూలమ్మ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన మోతే మండలం ఎమ్మార్వో సంఘమిత్ర ను వెంటనే సస్పెండ్ చేయాలి.**

**ఎభారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్**



**సత్యమేవ - జయతే సూర్యపేట** ఎమ్మార్వోను సస్పెండ్ చేయకుంటే తెలంగాణ రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని వికలాంగురాలైన మట్టపల్లి పూలమ్మ అనే మహిళ వికలాంగురాలికి రావలసిన భూమిని ఇతరులకు పట్టా చేసిన మోతే తహసిల్దార్ సంఘమిత్రను వెంటనే సస్పెండ్ చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట ఆర్డీవో కోర్టులో విచారణకు హాజరైన అనంతరం మీడియాతో మాట్లాడిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల భూములకు రక్షణ లేకుండా పోయిందని రాష్ట్రంలో అనేక మంది సకలాంగులు వికలాంగుల భూములను అక్రమంగా ఆక్రమించుకుంటూ వికలాంగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన ఈనెల 7న మోతే తాసిల్దార్ సంఘమిత్ర గారు వికలాంగురాలు అయిన మట్టపల్లి పూలమ్మ భర్త వెంకటాచలం పేరిట ఉన్న ఏడెకరాల 10 గుంటల వ్యవసాయ భూమిని ఫ్యామిలీ మెంబర్స్ అయినా ఆమెకు ఆమె కుమారుడు మట్టపల్లి రఘుకు ఆమె అత్త మట్టపల్లి లింగమ్మకు ఎలాంటి నోటీసులు పంపకుండా సూర్యాపేట కార్పొరేషన్ బ్యాంకులో మాటి కేషన్ లోన్ కూడా ఉన్నప్పటికీ ఒరిజినల్ పాస్ పుస్తకాలు బ్యాంకులో ఉన్నప్పటికీ బ్యాంకు అధికారులకు సైతం ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తప్పుడు పాస్ పుస్తకాలను సృష్టించి అక్రమ మార్గంలో రిజిస్ట్రేషన్ చేసి వికలాంగురాలు మట్టపల్లి పూలమ్మకు అన్యాయం చేశారని ఇది వికలాంగుల సమాజాన్ని అవమానపరచడమేనని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన తెలంగాణ ప్రభుత్వం ఓ పక్క తాము ధరణిని ప్రక్షాళన చేస్తున్నామని భూభారతి పేరిట అక్రమాలను అరికడతామని చెప్తుంటే మోతే తాసిల్దార్ సంఘమిత్ర గారు మాత్రం వికలాంగుల భూములను వికలాంగులకు తెలియకుండా సకలాంగులకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తూ వికలాంగుల నోట్లో మట్టి కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మోతే తాసిల్దార్ అక్రమ రిజిస్ట్రేషన్ ఘటనపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి అట్టి అక్రమ పట్టాను వెంటనే రద్దుచేసి తాసిల్దారును వెంటనే సస్పెండ్ చేయాలని లేకుంటే భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తమ ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని అవసరమైతే వికలాంగురాలు మట్టపల్లి పూలమ్మకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ త్వరలోనే తెలంగాణ రాష్ట్ర సచివాలయాన్ని కూడా ముట్టడిస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో బాధితురాలు మట్టపల్లి పూలమ్మ ఆమె కుమారుడు రఘు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సూర్యాపేట జిల్లా నాయకులు పేర్ల సోమయ్య యాదవ్ కొండ సైదులు యాదవ్ దివ్యాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు బెంజారపు బిక్షపతి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి జానమ్మ తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ పీఠిక పఠనంలో డిఎస్ఎంఎం నాయకులు వి శ్రీనివాసరావు

**సత్యమేవ జయతే - అమరావతి** అమరావతి : భారత దేశ రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలనుకునే శక్తులను ఒంటరి చేసేందుకు పోరాటం చేయాలని దళిత్ శోషన్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) జాతీయ నాయకులు వి.శ్రీనివాస రావు కోరారు. దీనికోసం అన్ని వర్గాల ప్రజలను కలు పుకోవాలని అన్నారు. కెవిపిఎస్ ఆధ్వర్యాన విజయ వాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న అంబే ద్కర్ విగ్రహం వద్ద ఆదివారం రాజ్యాంగ పీఠిక పఠనం జరిగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం అందరి చేత రాజ్యాంగ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం జరుపు కోవడం పౌరులందరి హక్కు అని అన్నారు. దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఏదో రూపంలో కొనసాగడానికి కారణం రాజ్యాంగం, అందులోని నిబంధనలు అని చెప్పారు. ప్రస్తుతం దేశ రాజ్యాంగానికే ప్రమాదం వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. అందులోని ప్రాథమిక హక్కులను హరించేస్తున్నారని, సామాజిక న్యాయానికి గండికొడుతున్నారని తెలిపారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి ఆ స్థానంలో మనుధర్మాన్ని తీసుకురావాలనే ప్రయత్నం తీవ్రంగా జరుగుతుందని చెప్పారు. ఈ చర్యను అడ్డుకోకపోతే అభివృద్ధిలో ముందుకెళ్లలేమని అన్నారు. సనాతన ధర్మం పేరుతో నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను బలపరుస్తున్నారని విమర్శించారు. దళితులు, ఆదివాసీలతోపాటు కూలీలు, కార్మికుల హక్కులను హరింపజేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజల ఉమ్మడి కృషితో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఎఎస్ శ్రీనివాస్, కెవిపిఎస్ నాయకులు దడాల సుబ్బారావు, క్రాంతి కిరణ్, ఆలిండియా రైల్వే ఎస్సి, ఎస్టి ఉద్యోగుల జోనల్ ప్రధాన కార్యదర్శి పాపారావు, డివైఎఫ్ఐ కార్యదర్శి జి రామన్న, ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు కె ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



**అడ్డుకున్న పోలీసులు**

రాజ్యాంగ పీఠిక పఠనం కార్యక్రమాన్ని ముందు స్వరాజ్ మైదానంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ నిర్వహించేందుకు పిలుపునిచ్చింది. అయితే ఈ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ ప్రాంతం హై సెక్యూరిటీ జోన్‌లో ఉందనే పేరుతో అనుమతి ఇవ్వలేదు. కెవిపిఎస్ నాయకులు జి నటరాజ్‌ను గృహ నిర్బంధం చేయడంతోపాటు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, నాయకులు క్రాంతి కిరణ్‌లను అడ్డుకున్నారు. దళితులు, గిరిజనుల సమస్యల కోసం పనిచేసే సంఘాలను తీవ్రంగా అవమానించడమేనని అంద్ర మాల్యాద్రి ఈ సందర్భంగా విమర్శించారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఖండించిన సిపిఎం

గణతంత్ర దినోత్సవం రోజు దళిత ఉద్యమ నాయకులపై పోలీసుల నిర్బంధాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ ఖండించింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పిస్తామంటే నిర్బంధించడం సిగ్గుచేటని ఆదివారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని అవమానించడమేనని తెలిపింది. ప్రజాస్వామిక హక్కుల్ని గౌరవిస్తామని టిడిపి కూటమి ప్రభుత్వం ప్రకటించి ఆరు నెలలు కాకుండానే దాన్ని హరించడం మాట తప్పడమేనని పేర్కొంది. చట్ట విరుద్ధంగా అరెస్టులు చేసిన పోలీస్ అధికారులపై చర్య తీసుకోవాలని, ఇటువంటి అప్రజాస్వామిక చర్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరింది.

## దౌదర్ పల్లి రిక్వెస్ట్ బస్ స్టాప్ ప్రారంభం



**సత్యమేవ జయతే గద్వాల్** సోమవారం సాయంత్రం గద్వాల పట్టణంలోని దౌదరర్ పల్లి (7వ వార్డు) ఐజ రోడ్డు లోని రైల్వే బ్రిడ్జి దగ్గర రిక్వెస్ట్ బస్ స్టాప్ ని మాజీ కౌన్సిలర్ దౌలుతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా అక్కడ పాతిక రిక్వెస్ట్ బస్ స్టాప్ రిక్వెస్ట్ బోర్డును ఆవిష్కరించి అనంతరం బస్ స్టాప్ కి వచ్చిన బస్ డ్రైవర్ కండెక్టర్ లకు పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ రిక్వెస్ట్ బస్ స్టాప్ వల్ల గద్వాల మున్సిపాలిటీలోని 7వ వార్డు (దౌదర్ పల్లి), సాయి హెూమ్స్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ పిల్లిగుండ్ల కాలనీ లకు చెందిన పట్టణ ప్రజలు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవడానికి వీలవుతుంది ఈ సందర్భంగా ఆయా కాలనీల ప్రజలు ఆర్టీసీ డిపో మేనేజర్ సీహెచ్ మురళి కృష్ణ,మాజీ కౌన్సిలర్ విష్ణు ప్రియ దౌలుకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో ఆయా కాలనీలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు...

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం : జిల్లా ఎస్పీ





**సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని,ఓటు హక్కును వినియోగించుకోవడం మన అందరి బాధ్యత అని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం రోజున జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అధికారులు,సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేశారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... దేశంలో18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని,ప్రతి ఎన్నికలలో తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు.ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయవచ్చన్నారు. ప్రపంచ దేశాలలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన భారతదేశంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత పౌరులుగా మనందరి పైనా ఉన్నదన్నారు. ప్రజలను చైతన్యం చేయడం, వారికి ఓటు విలువ గురించి అవగాహన కల్పించడం ద్వారా ప్రజలంతా ఓటర్లుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ మురళి కృష్ణ, ఆర్.ఐ లు మధుకర్, రమేష్,సి.ఐ మధుకర్,ఎస్.ఐ లు,పోలీస్.

## సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింత ప్రభాకర్ గారు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**సత్యమేవ జయతే -సంగారెడ్డి** సంగారెడ్డి నియోజకవర్గంలోని సంగారెడ్డి పట్టణం, కొండాపూర్, కంది మండలాలకు చెందిన 86 చెక్కులు, వాటి విలువ 2849500, లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు...లబ్దిదారులు సీఎంఆర్ఎఫ్ రావడానికి కృషి చేసిన చింత ప్రభాకర్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు...కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పాండు,మండల పార్టీ అధ్యక్షులు విఠల్, మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారుద

## ఈ రోజు కాగజ్ నగర్ మండలం లోనీ దరిగాం గ్రామ వాసులతో కలిసి వారితో మాట్లాడడం జరిగింది



**సత్యమేవ జయతే - సిర్పూర్ కాగజ్ నగర్** సిర్పూర్ కాగజ్ నగర్ : వారి సమస్యలు చెప్పారు ఆర్ఎస్పి సార్ వచ్చారు అని గుర్తు చేసుకున్నారు ఎన్నికలు అయ్యాక ఎవరు రాలేదు ఇంతవరకు అని మీరు ఆర్ఎస్పి సార్ తరపున వచ్చి మతో మాట్లాడడం చాలా సంతోషంగా ఉందని తమని అసలు పట్టించు కునేటోడు లేదు కానీ మాకోసం మీరు వచ్చారు అని చెప్పారు

ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కో కన్వీనర్ కొండా రాంప్రసాద్, నియోజక వర్గ యూత్ కన్వీనర్ కాశీపాక రాజు, బాలాజీనగర్ నాయకులు బండి వాసు, సొగాల దేవాజి , గ్రమనాయకులు పాల్గొన్నారు






**సత్యమేవ జయతే - సిర్పూర్ కాగజ్ నగర్**

సిర్పూర్ కాగజ్ నగర్ : గురుకుల ఉమ్మడి ప్రవేశబి పరీక్ష 5వ నుండి 9వ వరకు దరఖాస్తు చివరి తేదీ 01-02-2025 ఉంది విద్యార్థులు అప్లయ్ చేస్కోవాలి అంటే తప్పకుండా కులం, ఆదాయం అడుగుతున్నారు కానీ ప్రజాపాలన పేరిట అధికారులు అందుబాటులో లేకపోవడం వలన చాలా దరఖాస్తులు అలాగే పెండింగ్ లో ఉండిపోయాయి విద్యార్థులు,తల్లిదండ్రులు ఆందోళన పడుతున్నాడు

విషయం తెలుసుకున్న కాగజ్ నగర్ మండల కన్వీనర్ ఆవుల రాజ్ కుమార్ గారు తహసిల్దార్ గారిని కలిసి ఈ సమస్య మీద మాట్లాడి త్వరగా వారికి సంబంధిత సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరగా తహసిల్దార్ గారు వెంటనే చేస్తాము అని చెప్పారు

నియోజకవర్గ కో కన్వీనర్ కొండా రాంప్రసాద్, బాలాజీనగర్ నాయకుడు బండి వాసు, సోగాల దేవాజీ గార్లు తహసిల్దార్ గారికి వినతిపత్రం అందజేశారు.

సత్యమేవ జయతే



## రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆర్టిఏ ఆధ్వర్యంలో హెల్మెట్ల ర్యాలీ

**ఉదయం 9 గం,షాద్ నగర్ ఇండోర్ స్టేడియం నుంచి ఆర్టిఏ కార్యాలయం వరకు**

**-దాదాపు 200 మందితో ర్యాలీ నిర్వహణ**


**-రోడ్డు భద్రతలో భాగంగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ల పై అవగాహన కార్యక్రమంలి**

**-ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఆర్టిఏ ఆఫీసర్ వాసు**



**సత్యమేవ జయతే -షాద్ నగర్** షాద్ నగర్,రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రేపు మంగళవారం ఉదయం 9 గంటలకు షాద్నగర్ ఇండోర్ స్టేడియం నుంచి చౌరస్తా మీద ఆర్టిఏ కార్యాలయం వరకు %వాతీసవతీం% 200 మందితో హెల్మెట్లతో ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తోపాటు షాద్ నగర్ రవాణా శాఖ అధికారి వాసు పాల్గొనడం జరుగుతుంది.లిదయచేసి ఈ కార్యక్రమానికి షాద్నగర్ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొనవలసిందిగా మనవి చేయుచున్నాము

## వ్యభిచార గృహంపై పోలీసుల దాడి



సత్యమేవ జయతే జోగుళాంబ గద్వాల (జనవరి 27): జిల్లా కేంద్రంలో వ్యభిచార గృహంపై సోమవారం గద్వాల పట్టణ పోలీసులు దాడులు చేశారు. గద్వాల పట్టణంలోని బసవన్న చౌరస్తా సమీపంలో ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు గద్వాల పట్టణ ఎస్ఐ కళ్యాణ్‌రావు ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి అకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈదాడిలో కడపజిల్లా కు చెందిన నిర్వాహకుడితో పాటు,అనంతపురం జిల్లా ధర్మవరంకు చెందిన ఓ మహిళ, కర్నూల్ జిల్లాకు చెందిన మరొక మహిళ దొరకగా ముగ్గురు విటులను అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న 7 సెలఫోన్లను స్వాధీనం చేసుకున్నట్టు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ ఎస్సై కళ్యాణ్ రావు తెలిపారు.

## అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని ముట్టడించిన రైతులు.. ఫర్నీచర్ ధ్వంసం



**సత్యమేవ జయతే : అచ్చంపేట** అచ్చంపేట : ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాకపోవడంతో అన్నదాతులు కన్నెర్ర జేశారు. కండ్లముందే తమ శ్రమను దళారులు దోచుకుంటుంటే చూసి సహించలేకపోయిన రైతులు వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని ముట్టడించారు. వివరాల్లోకి వెళ్తే.. అచ్చంపేట వ్యవసాయ మార్కెట్లో వ్యాపారస్తులు, అధికారులు కలిసి వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా మోసం చేస్తున్నారని రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు.
మార్కెట్ కార్యాలయాన్ని ముట్టడించి మార్కెట్ చైర్ పర్సన్ భర్త, మార్కెట్ సెక్రటరీపై దాడికి పాల్పడ్డారు. కార్యాలయం అద్దాలు, కుర్చీలు ధ్వంసం చేశారు. అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. సంఘటన స్థలానికి చేరుకున్న రైతులు, మార్కెట్ వ్యాపారస్తులతో చర్చిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రియుడితో కలసి భర్తను చంపిన భార్య.. నలుగురు అరెస్ట్




**సత్యమేవ జయతే - సంగారెడ్డి**
సంగారెడ్డి : వివాహేతర సంబంధానికి భర్త అడ్డు వస్తున్నాడని భావించిన భార్య కట్టుకున్న భర్తను కడతేర్చింది. ప్రియుడు సహా మరో ముగ్గురితో కలసి భర్తను హత్య చేయించింది. నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే..మూడురోజుల క్రితం తన భర్త అదృశ్యం అయ్యాడని మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా, సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పల్పానూర్ గ్రామ శివారులో మృత దేహాన్ని పోలీసులు గుర్తించారు. మృతుడు కామారెడ్డి జిల్లా బిక్కు నూర్ మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన మాలే నారాయణ (45) గా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎ. రేవంత్ చేతుల మీదుగా జనవరి 26న రైతుభరోసా పథకం ప్రారంభమైంది.

**-సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి రూ. 6000 చొప్పున అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా**

**-పథకాన్ని వర్తింపచేస్తామన్నారు**

**వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**సత్యమేవ జయతే -హైదరాబాద్**
రైతు భరోసా నిధులు జిల్లాలో ప్రతి మండలానికి ఒక్కో గ్రామం చొప్పున మొదట విడత విడుదల చేయడం జరిగిందన్నారు. విడుదల చేసిన నిధులు ఇవాళ జనవరి 27న రైతుల అకౌంట్లలో జమ చేయబడ్డాయని తెలిపారు.
జిల్లాల వారిగా విడుదలైన నిధుల వివరాలు..
ఆదిలాబాద్ జిల్లాలో 17 మండలాలలోని 21 గ్రామాలకు చెందిన 6,411 మంది రైతులకు 14.49 కోట్లు
భద్రాద్రి కొత్తగూడం జిల్లాలో 23 మండలాలోని 25 గ్రామాలకు చెందిన 22,242 రైతులకు 39.07 కోట్లు
హన్మకొండ జిల్లాలో 12 మండలాలోని 12 గ్రామాలకు చెందిన 12,545 రైతులకు 14.30 కోట్లు
జగిత్యాల జిల్లాలో 20 మండలాలోని 20 గ్రామాలకు చెందిన 22,242 రైతులకు 39.07 కోట్లు
జనగామ జిల్లాలో 12 మండలాలోని 12 గ్రామాలకు చెందిన 12,320 రైతులకు 15.91 కోట్లు
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 12 మండలాలోని 12 గ్రామాలకు చెందిన 7,073 రైతులకు 8.67 కోట్లు
జోగులాంబ గద్వాల జిల్లాలో 13 మండలాలోని 13 గ్రామాలకు చెందిన 7,829 రైతులకు 12.47 కోట్లు
కామారెడ్డి జిల్లాలో 22 మండలాలోని 24 గ్రామాలకు చెందిన 9,062 రైతులకు 8.35 కోట్లు
కరీంనగర్ జిల్లాలో 15 మండలాలోని 15 గ్రామాలకు చెందిన 14,226 రైతులకు 15.96 కోట్లు
ఖమ్మం జిల్లాలో 21 మండలాలోని 21 గ్రామాలకు చెందిన 20,802 రైతులకు 28.42 కోట్లు
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 15 మండలాలోని 19 గ్రామాలకు చెందిన 4,344 రైతులకు 8.62 కోట్లు
మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాలోని 19 గ్రామాలకు చెందిన 14,611 రైతులకు 18.14 కోట్లు
మహబూబ్ నగర్ జిల్లాలో 16 మండలాలోని 16 గ్రామాలకు చెందిన 14,575 రైతులకు 17.27 కోట్లు
మంచిర్యాల జిల్లాలో 16 మండలాలోని 17 గ్రామాలకు చెందిన 7,143 రైతులకు 8.72 కోట్లు
మెదక్ జిల్లాలో 21 మండలాలోని 21 గ్రామాలకు చెందిన 14,833 రైతులకు 14.06 కోట్లు
మేడ్చల్ జిల్లాలో 5 మండలాలోని 5 గ్రామాలకు చెందిన 2,706 రైతులకు 3.14 కోట్లు
ములుగు జిల్లాలో 9 మండలాలోని 9 గ్రామాలకు చెందిన 6,678 రైతులకు 8.26 కోట్లు
నాగర్ కర్నూల్ జిల్లాలో 20 మండలాలోని 20 గ్రామాలకు చెందిన 16,806 రైతులకు 23.05 కోట్లు
నల్లగొండ జిల్లాలో 31 మండలాలోని 31 గ్రామాలకు చెందిన 35,568 రైతులకు 46.93 కోట్లు
నారాయణపే జిల్లాలో 13 మండలాలోని 13 గ్రామాలకు చెందిన 9,348 రైతులకు 13.87 కోట్లు
నిర్మల్ జిల్లాలో 18 మండలాలోని 18 గ్రామాలకు చెందిన 7,912 రైతులకు 10.56 కోట్లు
నిజామాబాద్ జిల్లాలో 31 మండలాలోని 31 గ్రామాలకు చెందిన 35,568 రైతులకు 46.93 కోట్లు
పెద్దపల్లి జిల్లాలో 13 మండలాలోని 13 గ్రామాలకు చెందిన 9,885 రైతులకు 10.14 కోట్లు
రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 మండలాలోని 12 గ్రామాలకు చెందిన 9,724 రైతులకు 12.26 కోట్లురంగారెడ్డి జిల్లాలో 21 మండలాలోని 21 గ్రామాలకు చెందిన 15,597 రైతులకు 20.32 కోట్లు
సంగారెడ్డి జిల్లాలో 25 మండలాలోని 25 గ్రామాలకు చెందిన 19,933 రైతులకు 24.15 కోట్లు
సిద్దిపేట జిల్లాలో 26 మండలాలోని 26 గ్రామాలకు చెందిన 31,170 రైతులకు 36.76 కోట్లు
సూర్యాపేట జిల్లాలో 23 మండలాలోని 23 గ్రామాలకు చెందిన 29,352 రైతులకు 37.84 కోట్లు
వికారాబాద్ జిల్లాలో 20 మండలాలోని 20 గ్రామాలకు చెందిన 8,609 రైతులకు 11.18 కోట్లు
వనపర్తి జిల్లాలో 15 మండలాలోని 15 గ్రామాలకు చెందిన 9,441 రైతులకు 12.25 కోట్లు
వరంగల్ జిల్లాలో 11 మండలాలోని 11 గ్రామాలకు చెందిన 11,386 రైతులకు 12.86 కోట్లు
యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలోని 17 గ్రామాలకు చెందిన 17,576 రైతులకు 26.95 కోట్లు విడుదల అయ్యాయి.
మొత్తంగా 32 జిల్లాలలోని 563 మండలాలకు చెందిన 577 గ్రామాలలోని 4,41,911 మంది రైతులకు సంబంధించి 9,48,333 ఎకరాల భూమికి, వారి ఖాతాలలో మొత్తం రూ. 569 కోట్లు జమ అయ్యాయి. ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా పంట పెట్టుబడి సాయాన్ని పెంచి రైతు భరోసా పథకాన్ని కూడా మొదలు పెట్టడం జరిగిందని, రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసాని అందచేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## కేసీఆర్‌ను కలిసేందుకు పాదయాత్రగా బయలుదేరిన పరమేశ్వర్ పాటిల్ బృందం



**సత్యమేవ జయతే - ఝరాసంగం** ఝరాసంగం : ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కలిసేందుకు ప్రజలు తరలి వస్తున్నారు. మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది యువకులు కేసీఆర్‌ను కలువడానికి పాదయాత్రగా బయలుదేరారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసేందుకు మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ బృందం పాదయాత్రగా బయలుదేరారు. వివరాల్లోకి వెళ్తే..సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పరిధిలోని మేదపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది యువకులతో కేసీఆర్‌ను కలిసేందుకు సోమవారం సంగమేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. కేసీఆర్ నిండునూరేళ్ల ఆయురారోగ్యలతో ఉండాలని స్వామి వారికి అభిషేకం, మహా మంగళ హారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగు రోజుల పాటు సాగే పాదయాత్ర గజ్వేల్ మీదుగా ఎర్రవల్లిలోని వారి ఫామ్ హౌస్ వరకు 140 కిలోమీటర్లు సాగునుంది ఈ పాదయాత్రను జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్ ముఖ్య అథితిగా హాజరై ప్రారంభించారు. కేసీఆర్‌పై ఉన్న అభిమానంతో పాదయాత్రగా వెళు_న్న పరమేశ్వర్ పటేల్ వారి బృందానికి ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని విధాలుగా చూసుకుం టుమని ఎమ్మెల్యే, డీసీఎంఎస్ చైర్మన్‌లు అన్నారు. పరమేశ్వర్ పటేల్ మాట్లాడుతూ..కేసిఆర్ అంటే నాకు ఇష్టం ఆయన పాలన చాలా బాగుంటుందని, పదేండ్లలో తెలంగాణ రాష్ట్రం విలువను పదిరెట్లు పెంచార న్నారు. ఆయన లేని లోటు రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా తెలుస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తామన్నారు. పాదయాత్రకు బయలుదేరుతున్న వారిలో బస్వరాజ్, ప్రశాంత్, మారుతి, చంద్రయ్య, మాణిక్, వెంకట్, సతీష్, పాండు, బోయిని పాండు, విజయ్, శ్రీనివాస్, మోహన్, అవసలి బస్వరాజ్, రాము, అశోక్, శివు, వీరన్న, గోపాల్, దత్తు, ప్రదీప్, నవీన్, రాషాబ్ షకీల్ తదితరులు ఉన్నారు.

## రాముడి విగ్రహం ధ్వంసం.. మండేపల్లిలో ఉద్రిక్తత



**సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల రూరల్ : రాముడి విగ్రహం ధ్వంసం చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సంఘటన రాజన్న సిరిసిల్ల తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామంలోని కేసీఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో గల హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసేందుకు తీసుకువచ్చిన విగ్రహాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఉదంతం సోమవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న బిజెపి, హిందూ సంఘాల నాయకులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన నిర్వహించారు. రాముడి విగ్రహం ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు వెంటనే స్పందించి విగ్రహ ధ్వంసం కారకులను పట్టుకోవాలని, నూతన విగ్రహాలను ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆందోళనకారులను సముదాయించారు. అదే విధంగా మానేరు వంతెన పై సిరిసిల్ల %-% సిద్దిపేట రహదారి పై ధర్నా చేశారు.

## కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గా మద్దుల బాల్ రెడ్డి.....

**రైతు సంఘం అధ్యక్షునిగా సదానంద రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నిక....**



**సత్యమేవ జయతే - గుమ్మడిదల**గుమ్మడిదల గ్రామంలో ఉన్నటువంటి కళ్యాణ వెంకటేశ్వర స్వామి నూతన దేవాలయ కమిటీ చైర్మన్గా మద్దుల బాల్ రెడ్డి ని గ్రామ రైతు సంఘం అధ్యక్షునిగా అమ్మగారి సదానంద రెడ్డిని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గత పాలకవర్గం కాలపరిమితి పూర్తయిన సందర్భంగా నూతన కమిటీలను ఎన్నుకోవడానికి సమావేశం ఏర్పాటు చేసి ఎలాంటి ఎన్నిక నిర్వహించకుండా గ్రామస్తుల అందరి సమక్షంలో పైన తెలిపిన వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా తమను నమ్మి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు మాపై పెట్టిన నూతన కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం పనుల బాధ్యతను శాశక్తుల కృషిచేసి పూర్తి చేస్తామని రైతు సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు అందరు రైతుల సహాయ సహకారాలతో రైసంగా అభివృద్ధికి తోడ్పాటున అందిస్తానని సూచించారు కార్యక్రమంలో మాజీ దేవాలయ అధ్యక్షుడు పడమటి లక్ష్మారెడ్డి, పోచుగారి మోహన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు రైతులు తదితరులున్నారు.

# వీసీని తొలగించాలని విద్యార్థుల ఆందోళన



సత్యమేవ జయతే - నల్గొండ

నల్గొండ : విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న వైస్ చాన్స్‌లర్‌ను తొలగించాలని విద్యార్థులు ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. నల్లగొండ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు యూనివర్సిటీ బంద్‌కు పిలుపునిచ్చారు. వీసీ కార్యాలయం ఎదుట డప్పుల చప్పుడుతో పెద్ద ఎత్తున మూడు గంటల పాటు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ నియంతృత్వ నిర్ణయాల వల్ల విద్యార్థుల జీవితాలు ఆగమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

వర్సిటీలోని సమస్యలపై అనేక మార్లు విన్నవించుకున్నప్పటికి పట్టించుకోలేదన్నారు. వివిధ జిల్లాల నుంచి యూనివర్సిటీలో చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులని చదువుకు దూరం చేసేందుకు కుట్ర చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం వెంటనే వీసీని తొలగించాలని డిమాండట్ చేశారు. భేషరతుగా విద్యార్థులందరినీ పరీక్షలకు అనుమతించాలన్నారు. అలాగే మూడో సెమిస్టర్ పరీక్షలు నెలరోజుల పాటు వాయిదా వేయాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వర్సిటీ సిబ్బంది వీసీతో చర్చలు జరిపిన అనంతరం విద్యార్థులందరికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## లాకప్ డెత్ కేసు.. ఐజీ సహా 8 మంది పోలీసులకు జీవితఖైదు

సత్యమేవ జయతే - లాకప్ డెత్ కేసు  కేసు విచారణ చేపట్టిన సీబీఐ స్పెషల్ కోర్టు జడ్జి అల్కా మాలిక్.. ఈ నెల 18న నిందితులను దోషులుగా తేల్చారు. ఇవాళ శిక్ష ఖరారు చేశారు.  లాకప్ డెత్ కేసులో దోషులుగా తేలిన 8 మంది పోలీస్ అధికారుల  కు సీబీఐ ప్రత్యేక కోర్టు  జీవితఖైదు విధించింది. అంతేగాక ఒక్కొక్కరు లక్ష రూపాయల చొప్పున జరిమానా చెల్లించాలని ఆదేశించింది. హిమాచల్‌ప్రదేశ్  కు చెందిన ఈ లాకప్ డెత్ కేసు విచారణ చేపట్టిన సీబీఐ స్పెషల్ కోర్టు జడ్జి అల్కా మాలిక్.. ఈ నెల 18న నిందితులను దోషులుగా తేల్చారు. ఇవాళ శిక్ష ఖరారు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లా జిల్లాలో 2017 జూలై 4న 16 ఏళ్ల బాలికపై ఏడుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆపై ఆమెను హత్యచేసి నిర్మానుష్య ప్రదేశంలో పడేశారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న కొట[illegible]య్ స్టేషన్ పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపించారు. అనంతరం ప్రభుత్వం ఏర్పాటుచేసిన సిట్ ఘటనకు బాధ్యులైన ఏడుగురిని గుర్తించి అరెస్ట్ చేసింది.

సిట్ విచారణ జరగుతుండగా నిందితుల్లో ఒకడైన సూరజ్ లాకప్‌లో మరణించాడు. దాంతో పోలీసులు అత్యాచారం కేసులో మరో నిందితుడైన రాజిందర్ ఈ కేసులో హంతకుడిగా చేర్చి తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశారు. విషయం బయటికి రావడంతో ప్రభుత్వం ఆ రెండు కేసుల దర్యాప్తును సీబీఐకి అప్పగించింది. సీబీఐ అధికారులు సూరజ్ లాకప్ డెత్‌కు హిమాచల్‌ప్రదేశ్ ఐజీ జహూర్ హైదర్ జైదీ సహా 8 మంది పోలీసులను నిందితులుగా చేర్చింది.

మిగతా ఏడుగురిలో డీఎస్పీ మనోజ్ జోషి, ఎస్సై రాజిందర్ సింగ్, ఏఎస్సై దీప్‌చంద్ శర్మ, హెడ్ కానిస్టేబుళ్లు మోహన్ లాల్, సూరత్ సింగ్, రఫీ మహ్మద్, కానిస్టేబుల్ రంజిత్ సతేరా ఉన్నారు. నిందితుడిగా ఉన్న ఎస్పీ డీడబ్ల్యూ నేగిని కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. మిగతా ఎనిమిది మందిని దోషులుగా తేల్చి యావజ్జీవ కారాగార శిక్షలు విధించింది.

## ఆ నగగరాల్లోనే వాహన దొంగతనాలు ఎక్కువ సంచలన నివేదికలో నివ్వెరపోయే వాస్తవాలు



దేశంలోని అన్ని నగరాల కంటే ఢిల్లీలోనే అత్యధిక వాహనాల చోరీలు జరుగుతున్నాయని నివేదిక పేర్కొంది. దొంగిలించిన వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగింది. దాని తర్వాత చెన్నై రెండవ స్థానంలో ఉంది. బెంగళూరు మూడవ స్థానంలో ఉంది. అయితే హైదరాబాద్, ముంబై, కోల్‌కత్తా  నగరాలు వాహనాలకు అత్యంత సురక్షితమైన నగరాలుగా పరిగణిస్తున్నారు. భారతదేశంలో ఇటీవల కాలంలో కార్లు, బైక్లల దొంగతనాలు పెరుగుతున్నాయి. అకో నివేదిక ప్రకారం గత సంవత్సరంతో పోల్చితే 2023లో భారతదేశంలో ఈ వాహనాల దొంగతనాలు పెరిగాయి. అయితే దొంగతనం రేటు నగరం, వాహనంపై ఆధారపడి ఉంటుంది.  దేశంలోని అన్ని నగరాల కంటే ఢిల్లీలోనే అత్యధిక వాహనాల చోరీలు జరుగుతున్నాయని నివేదిక పేర్కొంది. దొంగిలించిన వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగింది. దాని తర్వాత చెన్నై రెండవ స్థానంలో ఉంది. బెంగళూరు మూడవ స్థానంలో ఉంది. అయితే హైదరాబాద్, ముంబై, కోల్‌కత్తా  నగరాలు వాహనాలకు అత్యంత సురక్షితమైన నగరాలుగా పరిగణిస్తున్నారు. ఈ నేపథ్యంలో అకో నివేదిక గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

ప్రతి రోజూ 105 వాహనాల దొంగతనాల కేసులు నమోదవుతున్నందున న్యూఢిల్లీ జాబితాలో అగ్రస్థానంలో ఉంది.  దీనిని దృష్టిలో ఉంచుకుంటే రాజధానిలో ప్రతి 14 నిమిషాలకు ఒక వాహనం దొంగిలిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. ఉత్తమ్ నగర్, భజన్పురా, షాహదారా, పట్పరగంజ్ వాహనాల యజమానులకు దొంగతనం జరిగే ప్రమాదం ఎక్కువగా ఉంది. భవనాలు, కాలనీల్లో పార్కింగ్ స్థలం లేకపోవడమే దొంగతనాలు ఎక్కువగా జరగడానికి కారణమని నివేదికలు వెల్లడిస్తున్నాయి. వాహన భాగాలు విడిభాగాల కోసం అభివృద్ధి చెందుతున్న రెండో మార్కెట్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది.

భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన కొన్ని కార్ల మోడల్స్ కూడా చాలా తరచుగా దొంగిలిస్తున్నారు. భారతదేశంలో అత్యధికంగా దొంగిలించిన కార్ల జాబితాలో మారుతి సుజుకి, హ్యుందాయ్ వంటి దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న బ్రాండ్ల మోడల్స్ ఉన్నాయి. లిస్ట్‌లో టాప్ పొజిషన్లో వ్యాగన్‌ఆర్, పొడవాటి బాయ్ హ్యాచ్‌బ్యాక్, స్విఫ్ట్ తర్వాతి స్థానంలో ఉంది. మూడు, నాలుగో స్థానాలను దక్షిణ కొరియా దిగ్గజం క్రెటా, గ్రాండ్ ఐ10 నుంచి రెండు మోడల్స్ కలిగి ఉన్నాయి. మారుతి సుజుకి డిజైర్ ఈ జాబితాలో ఉన్న ఏకైక సెడాన్ ఈ కారు ఐదో స్థానంలో ఉంది.

# ఈ సైకిల్ కి వీల్ ఉండదు.. ఈజీ రైడ్.. ఇంటర్‌నెట్‌లో తెగ హల్‌చల్ చేస్తోంది..



**అమెరికా:** ఈ వీల్‌లెస్ సైకిల్‌ను తయారు చేసిన వీడియో, దాని ఆపరేషన్ వీక్షకులలో ఆశ్చర్యాన్ని, క్యూరియాసిటీని రేకెత్తించింది. ది క్యూ అనే ఛానెల్‌లో పోస్ట్ చేసిన నాలుగు రోజుల్లోనే వీడియోను ఇప్పటికే 5 మిలియన్లకు పైగా ప్రజలు వీక్షించారు. ఈ కొత్త ఆవిష్కరణకు చాలా మంది అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. మనం చక్రాన్ని కనిపెట్టకపోతే ఆలోచించండి. నేడు మనం చూస్తున్న మోటారు వాహనాలు, పరిశ్రమలు ఉండేవి కావు. ఇది మనిషి సమయాన్ని ఆదా చేసింది. ప్రపంచాన్ని ఆధునికీకరించడంలో ప్రధాన పాత్ర పోషించింది. ప్రారంభంలో చక్రం ప్రధాన ప్రయోజనం ప్రయాణం. ఎద్దులబండి, గుర్రపు వాహనాలు రెండింటిలోనూ మనిషి కనిపెట్టిన అత్యంత అద్భుతమైన ఆవిష్కరణలలో సైకిల్ ఒకటి. కాలం గడిచే కొద్దీ రోడ్డుపైకి రకరకాల వాహనాలు వస్తున్నప్పటికీ సైకిళ్లకు నేటికీ గిరాకీ తగ్గడం లేదు. ఇప్పటికీ ట్రెండింగ్‌లోనే కొనసాగుతోంది రెండు చక్రాల సైకిల్. అయితే చక్రాలు లేని సైకిల్ గురించి మీకు తెలుసా? సైకిల్ రెండు చక్రాలపై ఆధారపడి ఉంటుంది. కానీ, ఇప్పుడు చక్రం లేని సైకిల్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. ఈ చక్రాలు లేని సైకిల్ సృష్టికర్త ఒక అమెరికన్ యూట్యూబర్. '%ు%' అనే యూట్యూబర్ ఫిజిక్స్, ఇంజినీరింగ్‌లను కలిపి తాను 'వీల్-లెస్' సైకిల్‌ను తయారు చేస్తున్న వీడియోను కూడా షేర్ చేశాడు. ఈ సైకిల్‌కి రౌండ్ వీల్ లేదు. బదులుగా ఇది తిరిగే మూలకం సహాయంతో పనిచేస్తుంది. సైకిల్ ట్యాంక్ లాగా పనిచేస్తుంది. తిరిగే బెల్టులు సైకిల్‌ని ముందుకు వెనుకకు నెట్టడంలో సహాయపడతాయి. ఇది సైకిల్ వైపు గొలుసులతో సరళ లోహాన్ని, గొలుసుపై రబ్బరు మూలకాన్ని ఉపయోగిస్తుంది. సాంకేతికంగా సైకిల్ ఇప్పటికీ తిరిగే చైన్‌పై ఆధారపడి పనిచేస్తుంది. ఇక్కడ వృత్తం-తక్కువ వీల్స్‌తో తయారైన తిరిగే బెల్ట్‌లను ఉపయోగించి ముందుకు వెళ్తోంది. అయితే, ఈ చక్రం స్పీడ్ పెద్ద సమస్య అనే చెప్పాలి. ఎందుకంటే.. ఇది సాధారణ వీల్ వలె వేగంగా పరిగెత్తదు. అంతేకాదు.. ఇది ఎక్కువ దూరం పని చేస్తుందో లేదో కూడా ఖచ్చితంగా తెలియదు. మరి ముందుకు వెళ్లడం కాస్త కష్టమైన పనేనని వీడియో చూస్తే అర్థమవుతుంది.

# జపాన్ చేస్తోన్న పనితో ఉప్పు, చేపలు కొనుగోలుకి ఎగబడుతున్న కొరియన్స్.. మానవాళిని ప్రమాదంలో నెడుతుందన్న చైనా



దక్షిణ కొరియా: ప్రకృతికి మానవుడి జీవితానికి అవినాభావ సంబంధం ఉంది. మానవుడి చేసిన తప్పిదాలతో ప్రకృతి కోపిస్తే మానవాళి భయభ్రాంతులకు గురికావాల్సిందే. అందుకు ఉదాహరణగా అనేక సంఘటనలు నిలుస్తూనే ఉన్నాయి. తాజాగా దక్షిణ కొరియాలో ప్రజలు సూపర్ మార్కెట్ల వద్ద క్యూలు కట్టారు. ఉప్పు, చేపలు కొనుగోలు చేయడానికి ఎగబడుతున్నారు. దక్షిణ కొరియాలో చిన్న చిన్న దుకాణాల్లోకూడా ఉప్పుకొనేందుకు జనం ఎగబడుతున్నారు. వాస్తవానికి 5 కిలోల ఉప్పును కొనుగోలు చేసే వారు కూడా ఇప్పుడు తన శక్తికి సామర్థ్యానికి మించి 5 నుండి 10 రెట్లు ఎక్కువ ఉప్పుని కొనుగోలు చేసి నిల్వ చేయాలనుకుంటున్నాడు. ఒక్క ఉప్పు మాత్రమే కాదు చేపలు కూడా భారీ మొత్తంలో కొనుగోలు చేసి నిల్వ చేసుకోవాలనుకుంటున్నాడు. దీనికి కారణం జపాన్ దేశం.  దక్షిణ కొరియాలో చిన్న చిన్న దుకాణాల్లోకూడా ఉప్పుకొనేందుకు జనం ఎగబడుతున్నారు. వాస్తవానికి 5 కిలోల ఉప్పును కొనుగోలు చేసే వారు కూడా ఇప్పుడు తన శక్తికి సామర్థ్యానికి మించి 5 నుండి 10 రెట్లు ఎక్కువ ఉప్పుని కొనుగోలు చేసి నిల్వ చేయాలనుకుంటున్నాడు. ఒక్క ఉప్పు మాత్రమే కాదు చేపలు కూడా భారీ మొత్తంలో కొనుగోలు చేసి నిల్వ చేసుకోవాలనుకుంటున్నాడు. దీనికి కారణం జపాన్ దేశం.

వాస్తవానికి జపాన్ దేశంలోని ఫుకుషిమా దైచి అణు విద్యుత్ కేంద్రం నుండి మిలియన్ల టన్నుల శుద్ధి చేసిన రేడియోధార్మిక నీటిని సముద్రంలోకి డంప్ చేయాలని నిర్ణయించుకుంది. మీడియా నివేదికల ప్రకారం 2011లో ఏర్పడిన భూకంపం, సునామీ తర్వాత దెబ్బతిన్న అణు రియాక్టర్లను చల్లబరచడానికి ఈ నీటిని ఉపయోగించారు. వాస్తవానికి జపాన్ దేశంలోని ఫుకుషిమా దైచి అణు విద్యుత్ కేంద్రం నుండి మిలియన్ల టన్నుల శుద్ధి చేసిన రేడియోధార్మిక నీటిని సముద్రంలోకి డంప్ చేయాలని నిర్ణయించుకుంది. మీడియా నివేదికల ప్రకారం 2011లో ఏర్పడిన భూకంపం, సునామీ తర్వాత దెబ్బతిన్న అణు రియాక్టర్లను చల్లబరచడానికి ఈ నీటిని ఉపయోగించారు.

జపాన్ దేశం తీసుకున్న నిర్ణయంపై పొరుగు దేశాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి. ముఖ్యంగా చైనా ఈ నిర్ణయంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజల ఆరోగ్యంతో ఆడుకోవడం మంచిది కాదని.. జపాన్ చేయనున్న పనితో సముద్ర జీవులకు హాని కలిగిస్తుందని అభివర్ణించింది. దక్షిణ కొరియాలో ఉప్పు, చేపలు కొనుగోలు చేసే వారి సంఖ్య ఒక్కసారిగా పెరిగిపోవడానికి ఇదే కారణం. జపాన్ దేశం తీసుకున్న నిర్ణయంపై పొరుగు దేశాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి. ముఖ్యంగా చైనా ఈ నిర్ణయంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజల ఆరోగ్యంతో ఆడుకోవడం మంచిది కాదని.. జపాన్ చేయనున్న పనితో సముద్ర జీవులకు హాని కలిగిస్తుందని అభివర్ణించింది. దక్షిణ కొరియాలో ఉప్పు, చేపలు కొనుగోలు చేసే వారి సంఖ్య ఒక్కసారిగా పెరిగిపోవడానికి ఇదే కారణం. సముద్రంలో రేడియోధార్మిక నీటిని రిలీజ్ చేస్తే సముద్ర జలం విషతుల్యం అవుతుందని భావిస్తున్నారు. దక్షిణ కొరియాలోని  ప్రజలు తమ సామర్థ్యం కంటే ఎక్కువ ఉప్పును కొనుగోలు చేసి నిల్వ చేసుకోవాలనుకుంటున్నారు. గత రెండు నెలల్లో ఉప్పుకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ధరలు 27 నుంచి 30 శాతం మేర పెరగడానికి ఇదే కారణం.

సముద్రంలో రేడియోధార్మిక నీటిని రిలీజ్ చేస్తే సముద్ర జలం విషతుల్యం అవుతుందని భావిస్తున్నారు. దక్షిణ కొరియాలోని  ప్రజలు తమ సామర్థ్యం కంటే ఎక్కువ ఉప్పును కొనుగోలు చేసి నిల్వ చేసుకోవాలనుకుంటున్నారు. గత రెండు నెలల్లో ఉప్పుకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ధరలు 27 నుంచి 30 శాతం మేర పెరగడానికి ఇదే కారణం. అయితే తాము సముద్రంలో రిలీజ్ చేయాలనుకుంటున్న నీటిని శుద్ధి చేస్తామని అప్పుడే సముద్రంలోకి రిలీజ్ చేస్తామని  జపాన్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే నీరు హైడ్రోజన్ ఐసోటోప్‌లతో కలుషితమైందని, అది సముద్రపు ఉప్పు, షెల్ఫిష్ వంటి వాటిలోకి చేరుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఐసోటోప్‌లను తొలగించడం ద్వారా నీటిని శుద్ధి చేస్తున్నట్లు జపాన్ పేర్కొంది. %జచీదీజ% నివేదిక ప్రకారం ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ బ్రెంట్ హుస్సర్ ఈ నీటిలో చాలా తక్కువ మొత్తంలో ట్రిటియం ఉందని... ఇది హానికరం కాదని పేర్కొన్నారు.

# రైతుకు అధిక దిగుబడికి సూచనలు..!



దేశంలో దాదాపు 80 శాతానికి పైగా చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. వీరికి పంటల బీమా, మార్కెటింగ్ సదుపాయాలు, మద్దతు ధరలు, రాయి తీల వంటి విషయాల్లో సరైన సహకారం అందడం లేదు. అనేక సంవత్సరా లుగా భూమి, నీరు వంటి సహజ వనరులను నిర్లక్ష్యం చేశాం. దీనివల్ల వాటిపై ఒత్తిడి పెరిగి, పంట దిగుబడులు పూర్తిగా పడిపోతున్నాయి. మనం అనుసరిస్తున్న నూతన విధానాలు సహజ వనరులను తక్కువ వినియోగిం చుకుంటూ.. వాతావరణానికి ఎలాంటి హాని చేయకుండా ఉండాలి. నూతన పరిజ్ఞానం, పద్ధతులు, రకాల అభివృద్ధిపైన దృష్టి సారించాలి. వ్యవసాయంలో రైతులు సుస్థిరాభివృద్ధి సాధించాలంటే అస్థిరమైన రుతుపవనాలు, మార్కెట్ సమస్యలను ఎదుర్కొనేలా సంస్థాగతమైన విధానాలను రూపొందించాలి. విశ్వవిద్యాలయాల్లో, విస్తరణ కార్యక్రమాల్లో, సహకార సంఘాల్లో చిన్న, సన్న కారు రైతులను నిర్లక్ష్యం చేయకుండా కృషిచేస్తేనే వ్యవసాయంలో సుస్థిరాభి వృద్ధి సాధ్యమవుతుంది. తాత్కాలికంగా వచ్చే సంక్షోభాలను తట్టుకొని కరవు పరిస్థితుల్లో కూడా రైతులు ఆదాయాన్ని గడించేలా విధానాలు ఉండాలి. దేశ వ్యవసాయరంగంలో కావాల్సినంత మానవ, సాంకేతిక వనరులున్నాయి. అయితే ప్రణాళికా వేత్తలు దీన్ని వ్యాపార అవకాశాలుగా మార్చడంలో నిర్లక్ష్యం చేశారు. రెండో పంచవర్ష ప్రణాళిక నుంచి సేద్యానికి కేటాయింపులు తగ్గి చారు. పట్టణ నిరుపేదలకు చౌకగా ఆహారధాన్యాలను పంపిణీచేసే వనరు గానే వ్యవసాయరంగాన్ని చూశారు. దీనితోనే ప్రజాపంపిణీ వ్యవస్థ వచ్చింది. ఆహారధాన్యాల సేకరణ, ధరల విధానంతో రైతులు తాము పండించిన ధాన్యం రవాణాలో ఆంక్షలు విధించారు. మారుతున్న పరిస్థితులకు అనుగు ణంగా ప్రభుత్వాల తీరు మారకపోవడంతో వ్యవసాయరంగంలో ఎన్నో సమ స్యలు తలెత్తుతున్నాయి.

**అధిక ఉత్పత్తి ఖర్చులు:** సుస్థిర సాంకేతిక పరిజ్ఞానం ఆచరణలో సరైన పరిశోధన, అభివృద్ధి లేకపోవడం.స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి పరచ కపోవడం. వ్యవసాయ విస్తరణ వ్యవస్థ పూర్తిగా విఫలమవ్వడం.ఎరువులపైన రాయితీ అసంబద్ధంగా ఉండటం.కాంప్లెక్సు ఎరువులు, పురుగుమందుల ధరల విధానంపై నియంత్రణ లేక పోవడం.విచక్షణారహితంగా పురుగుమందులు, ఎరువులు వాడటం వల్ల పెట్టుబడి ఖర్చులు భారీగా పెరగడం.పంట ఉత్పాదకతలు తక్కువగా ఉండటం..

**రైతుకొచ్చే వాటా స్వల్పం:** వినియోగదారుడు చెల్లించే దానిలో రైతులకు వచ్చేది చాలా తక్కువగాఉంటుంది. సింహభాగం దళారులకే వెళుతోంది.

**దీనికి కారణాలు:** రైతు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం. రైతు మార్కెట్లు లేకపోవడం.మార్కెట్ యార్డుల్లో నిల్వ సదుపాయాలు లేకపోవడం. సరైన సారధ్యం, అవగాహన లేమితో సహకార సంఘాలు విఫలమ య్యాయి.

**సూచనలు:** ఉత్పత్తి ఖర్చు తగ్గించి, ఉత్పాదకతను పెంచాలి. పెట్టుబడులు తగ్గించాలి. వ్యవసాయం సుస్థిరంగా, ఆచరణీయంగా, అనుకూలంగా ఉండాలి. ఈ దశలో పరిశోధనలు ఎక్కువగా జరగాలి.రైతుల్లో సమగ్ర సస్యరక్షణ (ఐ.పి.ఎం.) సమగ్ర పోషక యాజమాన్యంలో (ఐ.ఎన్.ఎం.) అవగాహన కల్పించేందుకు పెద్దపీట వేయాలి. పోలియో నిర్మూలనలో చేస్తున్నట్లుగా ప్రభుత్వం తీవ్రస్థాయిలో దీనిపై ప్రచారం చేయాలి.రైతులకు అవరమయ్యే విషయాలపైన ప్రభుత్వం విస్తృత ప్రచారం చేపట్టి వారు ఆచరించేలా ఒప్పించాలి.పరిశోధన సంస్థల్లో శాస్త్రవేత్తలు తమ ఇష్టానుసారంగా కాకుండా స్థానిక సమస్యల ప్రాతిపదికన పరిశోధనలు నిర్వహించాలి. ప్రభుత్వం యూరియా పైన రాయితీ తగ్గించాలి. లేదంటే దాని వాడకం. విపరీతంగా పెరిగి వాతావరణ, పర్యావరణ సమస్యలు తలెత్తుతాయి. లి హానికర పురుగుమందులపైన ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. అధిక పన్నులు విధించి వీటి ఉత్పత్తి తగ్గేవిధంగా కట్టడి చేయాలి. అత్యవసర పరిస్థితుల్లోనే రైతులు వీటిని వాడేలా చూడాలి. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో చదువులు కేవలం పట్టాల కోసమే కాకుండా స్వల్పకాలిక స్వయం ఉపాధి పరిశ్రమలు నిర్వహించుకునేందుకు వీలుగా విద్యాప్రణాళిక ఉండాలి. వ్యవసాయంలో సుస్థిర సాంకేతిక పరిజ్ఞానం తెలిసేవిధంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రస్తుత పరిస్థి తుల్లో ఇది చాలా ముఖ్యం. ఉదాహరణకు వరిసాగు తీసుకుంటే రైతులు ఎకరాకు 25-30 కిలోల విత్తనంతో పెంచిన నారు వాడుతున్నారు.

# పట్టుపురుగులలో సోకే సున్నపుకట్టు రోగం ఎలా వస్తుంది..!



వర్షాకాలం, చలికాలాల్లో పట్టుపురుగుల పెంపకంలో సున్నపుకట్టు రోగం ఎక్కువ నష్టాన్ని కలుగజేస్తుంది. ఈ సంవత్సరం కొన్ని ప్రాంతాలలో మంచి వర్షాలు కురిసి, గాలిలో తేమ పెరిగినందున ఈ రోగం పట్టు పురుగులకు ఎక్కువగా సోకేందుకు ఆస్కారముంది. అందువల్ల వర్షాకాలం, చలికాలంలో పురుగులు ఈ రోగ బారిన పడకుండ అవగాహన కల్గి, తగిన ముందు జాగ్రత్త.

**చర్యలు పాటించాలి :** సున్నంకట్టు రోగం ఎలా సోకుతుంది? పట్టు పురుగులకు సున్నంకట్టు రోగం బావిరియా బాసియానా అనే శిలీంద్రం వల్ల సోకుతుంది. ఇది అంటువ్యాధి. రోగగ్రస్త పురుగులు ఆరోగ్యవంతమైన పురుగుల దేహానికి తగిలినా అంటుకున్నా ఈ రోగం సోకుతుంది. ఈ రోగం పట్టుపురుగు లకే కాక మల్బరీ, ఇతర తోటల్లోని కీటకాలకూ సోకుతుంది. రోగ లక్షణాలు: ఈ రోగం సోకిన పట్టుపురుగులు మొదట మెత్తబడి చనిపోతాయి. చనిపోయిన పురుగులు దేహం నెమ్మదిగా గట్టిపడి, దేహం నుంచి శిలీంద్రజాలం బయటికి చొచ్చుకొని వచ్చి దేహమంతా తెల్లనిసుద్దముక్కవలె మారుతుంది. పురుగులు మొదట గోధుమరంగుతో గృహ పట్టు కూడిన పింక్ రంగులోకి మారుతాయి. ఈ రంగు ఒకరకమైన బ్యాక్టీరియా (సెర్రిషియా మార్సిసెన్స్) వల్ల వస్తుంది. తరువాత క్రమంగా కొన్ని వల్ల శిలీంద్రజాలం దేహమంతా కప్పి వెలువ ఆ. ఈ తెల్లని సుద్దముక్కవలె మారుతుంది.

రోగవ్యాప్తి: రోగ వ్యాప్తికి మూలాధారం రోగగ్రస్త పురుగులు, ఇతర కీటకాలైన ఆకు చుట్టు పురుగు ఎర్రగొం గళి పురుగులు మొదలైనవి. ఈ రోగ గ్రస్త పురుగులపై ఉన్న అసంఖ్యాక జాగ్రత్త శిలీంద్ర కొనిడియాలు తేలికగా , గాలి ద్వారా వ్యాప్తి చెందుతాయి. కొన్నిసార్లు పల్లెలోని రైతుల గృహాల్లోకి కూడా ఇవి వ్యాపిస్తుంటాయి. పురుగుల 5వ దశలో (ఆఖరి బ్యాక్తి దశలో) ఈ రోగం సోకితే, చనిపో సెన్స్) ఒక పురుగు దేహం నుంచి కొన్ని కోట్ల శిలీంద్ర కొనిడియాలు వెలువడుతాయి. ప్రతి ఒక కొనిడియారోగాన్ని కలిగించే సామ ర్థ్యాన్ని కలిగి ఉంటుంది.ఇతర కీటకాలనుంచి ఈ రోగం సోకకుండా పట్టుపురుగులను కాపాడాలి. దీనికోసం మల్బరీ, ఇతర తోటలోని కీటకాలను నివారించాలి. పట్టుపురుగుల పడకల నుంచి రోగగ్రస్థ పురుగులు చనిపోయి గట్టి ఏర్ప పడకముందే వాటిని తీసివేసి,వాటిపై శిలీంద్ర నాశక పొడులను చల్లి తరువాత కాల్చివేయాలి. రోగ గ్రస్థ పురుగులను బయట పడవేయాలి. మిశ్రమం తయారీ: 2 శాతం కాప్టాన్ సున్నపు పొడి , 2 పాళ్ళ కాప్టాన్ పొడిని 98 పాళ్ళ సున్నపు పొడినందు (20 గ్రా. కాప్టాను 980 గ్రా. సున్నపుపొ డిలో కలిపితే ఒక కిలో మిశ్రమం తయారవుతుంది) బాగా కలపాలి. 2 శాతం డైథేన్ ఎం-45 కెవొలిన్ మిశ్రమం: 2 పాళ్ళ డైథేన్ ఎం-45 పొడిని 98 పాళ్ళ కెవొలిన్ (20గ్రా. డైథేన్ ఎం-45ను 980 గ్రా. కెవొలిన్ పొడితో కలిపితే ఒక కిలో మిశ్రమం తయారవుతుంది) పొడి తో కలపాలి.

# ఆరుతడి.. సిరుల దిగుబడి

జొన్న, మక్కజొన్నకు దక్కుతున్న మద్దతు ధర

వరికన్నా ఆరుతడి పంటలే మేలంటున్న రైతులు

ఆశాజనకంగా దిగుబడులు

పంటల సాగులో ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు

జొన్నకు రూ.5 వేలపైనే మద్దతు ధర

**యాసంగిలో ఆరుతడి పంటలు పండించిన రైతులకు సిరుల వర్షం కురుస్తున్నది. అన్నదాతలు తక్కువ సమయంలోనే ఎక్కువ లాభాలను ఆర్జిస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడం.. చెరువులు, కుంటలు, కాలువల్లో పుష్కలంగా నీరుండడంతో యాసంగిలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గత సీజన్ కన్నా 43 వేల ఎకరాల్లో పంటలు అధికంగా సాగయ్యాయి. ఇందులో ఆరుతడి పంటలైన మక్కజొన జొన్న, శనగ పంటల సాగు విస్తీర్ణం గత ఏడాదితో పోలిస్తే భారీగానే పెరిగింది. ప్రభుత్వం రైతులను ప్రతి వానకాలం, యాసంగి సీజన్లలో మొత్తానికి మొత్తం వరి పంటనే వేయకుండా ఇతరత్రా వాణిజ్య, ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయాధికారుల ద్వారా అవగాహన కల్పిస్తున్నది. అయితే కొంతమంది రైతులు వ్యవసాయాధికారుల సూచనలను పట్టించుకోకపోగా కొందరు రైతులు మాత్రం ఇతర పంటలు వేసి లాభాలను ఆర్జించారు. దీంట్లో భాగంగానే ఈ సంవత్సరం యాసంగి పంటలో జొన్న, మక్కజొన్న వేసిన రైతులు వరి పంటకు మించి లాభాలు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.**

**జొన్నకు రూ.5వేల మద్దతు ధర**

ధర్పల్లి మండలంలోని మైలారం, సల్లగరిగె గ్రామాల్లోని రైతులు సుమారు 200 ఎకరాల మేర జొన్న పంట వేశారు. రైతులు ప్రధానంగా జొన్న విత్తనాలు అందించిన కంపెనీతోనే బైబ్యాక్ ఒప్పందం చేసుకున్నారు. దిగుబడి సైతం ఎకరాకు సుమారు 30 క్వింటాళ్లకు రావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మద్దతు ధర సైతం క్వింటా లుకు రూ.5వేలకు పైనే మద్దతు ధర చెల్లించి విత్తన కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి. ఈ లెక్కన వరి పంటతో పోలిస్తే ఎంతో మేలని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మక్కజొన్నకు రూ.2,200 మద్దతు ధర**

ఈ యాసంగి పంటలో వరికి బదులు మక్కజొన్న పంటలు వేసిన రైతులు సైతం అధిక లాభాలను ఆర్జించారు. మండలంలో సుమారు 350 ఎకరాల మేర మక్కజొన్న పంటను వేయగా ప్రభుత్వం ప్రకటించిన రూ.1960ల మద్దతు ధర కన్నా ఎక్కువగానే వెచ్చించి ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేశారు. ఎకరానికి 35 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.

మక్కజొన్నకు మొదట రూ.2,100 నుంచి రూ.2,200 వరకు కూడా క్వింటాలుకు మద్దతు ధరను చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేశారు. దీంతో వరికి బదులు మక్కజొన్న పంట వేసినందుకు దిగుబడి బాగా వచ్చి మద్దతు ధర సైతం బాగా రావడంతో ఖర్చులు పోను నాలుగు రాళ్లు మిగిలాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

**ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు**

ప్రభుత్వ సూచనలను పాటిస్తూ ఈ యాసంగిలో ధర్పల్లి మండలంలో 350 ఎకరాల్లో మక్కజొన్న, 200 ఎకరాల్లో జొన్న పంటను రైతులు సాగు చేశారు. అయితే పంట దిగుబడి సైతం బాగా వచ్చి పంటకు ఆశించిన దాని కన్నా ఎక్కువగానే మార్కెట్లో మద్దతు ధర లభించడంతో రైతులకు అధిక లాభాలు వచ్చి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా రైతులు వరి పంటపైనే ఆధారపడకుండా ఆరుతడి, వాణిజ్య పంటలు వేసి అధిక లాభాలు గడించవచ్చని మక్కజొన్న, జొన్న వేసిన రైతులు నిరూపించారు.

**జొన్న పంటతో అధిక లాభాలు**

యాసంగిలో నీటి ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశంతో వరికి ప్రత్యామ్నాయంగా జొన్న పంటను వేశాను. ఎకరం 12 గుంటల భూమిలో జిల్లా కేంద్రానికి చెందిన ప్రైవేట్ కంపెనీతో బైబ్యాక్ ఒప్పందం కింద విత్తనాలు కొనుగోలు చేసి పంట వేశాను. మొత్తంగా 38.40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటాలుకు రూ.5 వేల పైచిలుకు చెల్లించి కంపెనీ ప్రతినిధులు పంటను కొనుగోలు చేశారు. దీంతో ఈ సంవత్సరం జొన్న పంటను వేసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇదే విషయాన్ని ఇతర రైతులకు సైతం తెలియజేస్తున్నాను.

ఈ యాసంగిలో మక్కజొన్నపంటను వేసినందుకు దిగుబడి బాగానే వచ్చింది. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం ఖర్చులు పోను నాలుగు పైసల్ చూడగలుగుతున్నాం. క్వింటాలుకు రూ.2,060 చెల్లించి కొనుగోలు చేశారు.



ఎడిటోరియల్

# కిడ్నీల దోపిడీ.. కోట్ల రాబడి



కిడ్నీ రాకెట్ కొన్ని కోట్ల వ్యాపారం. మన దేశమే కాదు, ప్రపంచమంతా ఇది చాపకింద నీరులా కొన్నేళ్లుగా సాగుతోంది. బెంగళూరు కేంద్రంగా హైదరాబాద్ సరూర్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో సాగిన కిడ్నీ రాకెట్ రెండుమూడు రోజులక్రితం బయటపడడంతో మళ్లీ ఇది ప్రముఖంగా చర్చకు దారితీస్తోంది. ఈ వ్యవహారంలో కిడ్నీ దాతలిద్దరూ తమిళనాడుకు చెందిన వారు కాగా, గ్రహీతలు కర్ణాటకకు చెందినవారు. కిడ్నీ గ్రహీతల నుంచి రూ. 50 లక్షల వరకు దళారులు గుంజుకున్నప్పటికీ, దాతలైన బాధితులకు చెల్లించడానికి ఒప్పుకున్నది కేవలం రూ. 4 లక్షలే. అయినా ఇంకా వారికి చెల్లింపు జరగలేదు. దీన్ని బట్టి ఈ రాకెట్ ఎన్ని కోట్ల రూపాయలను దోపిడీ చేస్తోందో తెలుస్తుంది. మనిషి శరీరంలో కిడ్నీల పాత్ర చాలా కీలకం. ప్రతి వ్యక్తిలో రెండు కిడ్నీలు ఉంటాయి. శరీరంలో మలిన పదార్థాల వడపోత వీటివల్లనే జరుగుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటేనే మనిషి ఆరోగ్యంగా ఉంటాడు. అందుకని కిడ్నీ వైఫల్యం చెందితే వేరే దాతలనుంచి కిడ్నీ మార్పిడికోసం ప్రయత్నిస్తుంటారు.

సంపన్నులైతే దీనికోసం కొన్ని లక్షలు ఖర్చుపెట్టడానికి కూడా వెనుకంజ వేయరు. మనదేశంలో ఏటా 2,10,000 మందికి కిడ్నీల మార్పిడి అవసరమవుతుండగా, వీరిలో 8000 మందికే దాతల నుంచి కిడ్నీలు లభ్యమవుతున్నాయి. డిమాండ్‌కు, సప్లయ్‌కు ఎక్కడా పొంతన కుదరకపోవడంతో కిడ్నీలను భారీ ఎత్తున సేకరించడానికి తాపత్రయం పెరుగుతోంది. ఈమేరకు అక్రమ పద్ధతులను అనుసరించి లక్షలు లక్షలు ఆర్జించడం భారీ రాకెట్‌గా సాగుతోంది. ఇందులో దాతలకు, గ్రహీతలకు మధ్య నుండే దళారీలకే కొన్ని లక్షలు అప్పనంగా అందుతున్నాయి. చాలా చోట్ల దాతలను ఏదో విధంగా ప్రలోభ పెట్టి కిడ్నీలను సేకరిస్తున్నారు. ఈ అక్రమాలను నివారించడానికి కిడ్నీ సేకరణ చట్టబద్ధంగా నిబంధనల మేరకు సాగాలన్న లక్షంతో దాతలకు పూర్తి రక్షణ కల్పించాలని ప్రభుత్వం అవయవ మార్పిడి (సవరణ) చట్టాన్ని 2011 లో తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం కిడ్నీలను పొందాలనుకుంటే దాతలు తల్లిదండ్రులు, తోబుట్టువులు, కొడుకులు, కూతుళ్లు, రక్తసంబంధీకులు, దగ్గరి బంధువులు, స్నేహితులనుంచి తప్ప వేరే వారి నుంచి బలవంతంగా తీసుకోరాదని చట్టంలో నిబంధనలు విధించారు.కానీ ఈ నిబంధనలు అక్రమార్కులకు పట్టవు, కేవలం వ్యాపార దృష్టితో పేదలను, అమాయకులను డబ్బు ఆశ చూపించి లేదా ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నమ్మించి కిడ్నీలు దోపిడీ చేయడం విచ్చలవిడిగా సాగుతోంది. న్యూఢిల్లీకి సమీపాన పారిశ్రామిక ప్రాంతం గుర్‌గావ్ కేంద్రంగా 2008 జనవరిలో నిర్వహించిన కిడ్నీ భారీ స్కామ్ దేశంలో సంచలనం కలిగించింది. ఇందులో బాధితులు ఎక్కువ శాతం పేదలే. వీరంతా సమీపాన పశ్చిమ ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చి కిడ్నీ శస్త్రచికిత్సలను చేయించుకున్నారు. ఈ దాతల కిడ్నీలు అమెరికా, బ్రిటన్, కెనడా, సౌదీ అరేబియా, గ్రీస్ దేశాల నుంచి వచ్చిన గ్రహీతలకు కొన్ని లక్షల మారకంతో చేరుకున్నాయి. మొరాదాబాద్‌కు చెందిన స్థానికులు ఈ కిడ్నీ దందాపై పోలీస్‌లకు ఫిర్యాదు చేయడంతో ఈ రాకెట్ గుట్టు వీడింది. ఈ స్కామ్ ద్వారా కిడ్నీలు ఆశించిన అమెరికాకు చెందిన ప్రవాస భారతీయ దంపతులను, గ్రీకు జాతీయులు ముగ్గురిని 2008 జనవరి 25న పోలీసులు అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో కొంతమంది డాక్టర్లుతో సహా అనేక మంది అరెస్టు అయ్యారు. ఈ డాక్టర్లు గత తొమ్మిదేళ్లుగా 400 నుంచి 500 వరకు కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేసినట్టు వెల్లడైంది.

దాదాపు 50 మంది వైద్యాధికారులు ఈ రాకెట్‌లో పాలుపంచుకున్నారని తేలింది. ఈ రాకెట్‌ను నిర్వహించే డాక్టర్ ఒకరు ఐదుగురు విదేశీయులను లగ్జరీ గెస్ట్‌హౌస్‌లో వసతి కల్పించినట్టు బయటపడింది. చాలా మంది బాధితులు తమను ఆ గెస్ట్‌హౌస్‌కు తీసుకెళ్లి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, తమ కిడ్నీలు విక్రయించేలా ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. ఒకానొక దశలో కిడ్నీలు ఇవ్వడానికి ఇష్టపడకపోతే తుపాకీ గురిబెట్టి బెదిరించారని కూడా దాతలైన బాధితులు ఆరోపించారు. గుర్‌గావ్‌లో రోజూ ఏదో ఒక ఉద్యోగం కావాలని వెతుక్కుంటున్న కార్మికులను రూ.50 వేలు ఇస్తామని ఆశ చూపించి ఈ రాకెట్‌లోకి దింపుతున్నారు. రక్తపరీక్షలు చేసి ఇంజెక్షన్ ఇచ్చిన తరువాత వీరు స్పృహ కోల్పోగానే ఆపరేషన్లు చేసి కిడ్నీలను తొలగిస్తున్నారు. గురుగావ్ కిడ్నీ స్కామ్‌లో కీలక సూత్రధారి అమిత్‌కుమార్. అమిత్‌కుమార్ ముఠా గత దశాబ్ద కాలంలో 600 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు చేయించినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. అమిత్‌కుమార్, ఆయన సోదరుడు జీవన్‌కుమార్, ఉపేంద్ర అగర్వాల్, సరాజ్ కుమార్ (అనస్థీషియో డాక్టర్) ఈ ముఠాయే ఈ రాకెట్‌ను గత కొన్నేళ్లుగా నడుపుతోంది. ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అక్రమంగా అవయవ మార్పిడి ఆపరేషన్లు చేయించారన్న ఆరోపణలపై గతంలో మూడు సార్లు ఈ ముఠా అరెస్ట్ అయింది.

# యుద్ధం చివరి అంచున మావోయిస్టులు



'భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) చివరి శ్వాస తీసుకుంటున్నది. నక్సలైట్ విముక్త భారత్ కోసం సాయుధ బలగాలు అత్యంత ధైర్యసాహసాలతో 14 మంది మావోయిస్టులను నేల కూల్చారు' చత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లోని అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్ షా తక్షణ స్పందన ఇది. 'పార్టీ తుపాకీని ఆదేశిస్తుంది కానీ పార్టీని తుపాకీ ఆదేశించకూడదు' అని మావో అన్నాడు. 'అత్యంత క్లిష్టమైన సవాళ్లలో ఒకటి విప్లవానికి బలమైన సైనిక మద్దతును కూడగట్టడం. బలప్రయోగాన్ని ఆశ్రయించకుండా రాజకీయ అధికారాన్ని సాధించలేం. తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం వస్తుంది. విప్లవం ఒక వర్గం మరొక వర్గాన్ని పడగొట్టే హింసాత్మక చర్య.విప్లవ యుద్ధం అనేది ప్రజల యుద్ధం. ప్రజలను సమీకరించడం ద్వారా, వారిపై ఆధారపడటం ద్వారా మాత్రమే దీనిని సాధించవచ్చు. పోరాటానికి చెందిన అత్యున్నత రూపం యుద్ధం" అన్నది మావో సూత్రీకరణ. అయితే ఈ దేశంలో మావోయిస్టు పార్టీ చేస్తున్న పోరాటాలను తుపాకీ శాసిస్తోందా? అనే సందేహాలున్నవి. 'రాజ్యం' బలప్రయోగంతో అణచివేస్తుంటే, వందలాది అమాయకులను, పార్టీ సానుభూతిపరులను కాల్చి చంపుతుంటే తమకు కూడా 'సైనిక సంపత్తి' అవసరమేనన్నది మావోయిస్టుల వాదన. భారతదేశం సహా మరికొన్ని దేశాల్లో జరుగుతున్న ఇతర ఆధునిక విప్లవాలతో మావో ఆలోచనలను పోల్చవచ్చునా అనే ప్రశ్న తలెత్తుతుంది. భారత సైన్యం పెద్ద ఎత్తున విరుచుకుపడుతున్న నేపథ్యంలో మావోయిస్టులు భారీ మూల్యం చెల్లించుకోకతప్పడం లేదు. ఇండియాలో మావోయిస్టు పార్టీ 'నూతన ప్రజాస్వామిక విప్లవ' లక్ష్యాన్ని చేరుకోగలదా? అందుకు తగిన వాతావరణం ఉందా? అని చాలా కాలంగా ప్రశ్నలున్నవి.సాయుధ పోరాటమే శరణ్యమా? మరో మార్గం లేదా? అని కొందరు మేధావులు అంటున్నారు. నిజంగానే ఈ ప్రశ్న తాజా పరిస్థితుల్లో మావోయిస్టులకు ఒక ఛాలెంజ్.'విప్లవ యుద్ధం'లో ఏ పద్ధతులు అనుసరించాలన్నది విప్లవ పార్టీ ఎత్తుగడలకు, వ్యూహాలకు సంబంధించినది. ఇది మార్క్సిస్టు ప్రాథమిక సూత్రం. ఈ సూత్రాన్ని మావోయిస్టు పార్టీ పాటించడం లేదన్న విమర్శలు విప్లవాభిమానులనుంచి వస్తున్నవి. కార్ల్ మార్క్ కాలంలో కానీ, మావో కాలం లో కానీ ప్రభుత్వాలు ఇంత శక్తిమంతంగా లేవు. ఏ విప్లవమైనా ప్రారంభించే ముందు పరిస్థితులను సంపూర్ణంగా అధ్యయనం చేసి అంచనా వేయాలని కూడా మార్క్, ఎంగెల్స్ చెప్పారు. అలాంటి అంచనాల్లోనూ మావోయిస్టు పార్టీ విఫలమైందన్న భావన కలుగుతోంది. ప్రపంచంలో సోషలిస్టు శిబిరాలు కూలిపోయాక, పెట్టుబడిదారీ వ్యవస్థ, స్వేచ్ఛా వాణిజ్యం వర్ధిల్లుతున్నవి. ఈ దశలో భారతదేశంలో విప్లవం విజయవంతం కావడంపై అనుమానాలు సహజం. విప్లవం పతాక స్థాయికి చేరడానికి భారత్ చాలా దూరంలో ఉన్నది. విప్లవకారులు అత్యుత్సాహంతో కేవలం సాయుధ పోరాటాన్ని మాత్రమే ఆశ్రయించారన్న విమర్శలున్నవి. ఇదొక రకంగా 'ఆత్మహత్యా సదృశ చర్య' అని విమర్శించే విప్లవాభిమానులూ ఉన్నారు.

దేశ సైనిక సంపత్తి, టెక్నాలజీ, ఇతర వనరులతో పోల్చితే మావోయిస్టు పార్టీకి ఉన్న బలం చాలా తక్కువ. 2004లో సిపిఐ మావోయిస్టు పార్టీకి వైతాళికురాలు 1980 నాటి పీపుల్స్ వార్. మావోయిస్టు పార్టీగా మారాక 'సైనికీకరణ'కు ప్రాధాన్యం పెరిగింది. పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) ఏర్పాటు, కంపెనీలు, బెటాలియన్లు, ప్లాటూన్లు పెరిగాయి. దట్టమైన అడవుల్లో, సురక్షిత, దుర్భేద్యమైన ప్రాంతాల్లో మాత్రమే మావోయిస్టు గెరిల్లా ఆర్మీ సంచారం సాధ్యం. అందుకే మావోయిస్టులు ఛత్తీస్ గఢ్‌లోని అబూజ్‌మడ్‌ను బేస్ క్యాంపుగా మార్చుకొని సాయుధ కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. అబూజ్ మడ్ అడవుల్లోకి ప్రభుత్వ సాయుధ దళాలు బాగా లోపలికి చొచ్చుకుపోగలుగుతున్నవి. 'మాకూ, ప్రభుత్వ సాయుధ బలగాలకు మధ్య దూరం నానాటికీ తగ్గిపోతోంది. మాకు కిలోమీటర్ సమీపంలోనే వాళ్ళ కదలికలు ఉన్నట్టు అర్థమవుతోంది. మేమింతకాలం దుర్భేద్యమనుకున్న ప్రాంతాలన్నీ సైనిక బలగాలు స్వాధీనపరచుకున్నాయి. మేమిక ఎటూ కదలని పరిస్థితిలో ఉన్నాం' అని మావోయిస్టు పార్టీ తెలంగాణ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ డిసెంబర్‌లో తెలంగాణకు చెందిన సీనియర్ జర్నలిస్టు ఒకరికి ఫోన్‌లో చెప్పినట్టు విశ్వసనీయంగా తెలిసింది. దామోదర్ మాటల్ని బట్టి మావోయిస్టు పార్టీ అమిత్ షా భాష్యం ప్రకారమే 'అంతిమ ఘడియల్లో' ఉన్నట్టు విశ్లేషణలు వస్తున్నవి.

దేశంలో అశాంతికి కారణమని చెబుతున్న మావోయిస్టుల అంశాన్ని పరిష్కరించడం అంటే వాళ్ళను నిర్మూలించడమేనని ప్రధాని మోడీ, అమిత్ షా చాలా కాలంగా భావిస్తున్నారు. సమస్యఎంతటి తీవ్రమైనదైనా, దాన్ని సరిగా అర్థం చేసుకోకపోతే అది మరింత జటిలం కావచ్చు. ఒక క్లిష్టపరిస్థితి కారణాలను సరిగా విశ్లేషించి గుర్తించకపోతే, దానికోసం అనుసరించే పరిష్కారమార్గాలు సమస్యకన్నా తీవ్రంగా మారవచ్చు. ప్రధాన రాజకీయ స్రవంతిలో ఈ పరిస్థితిపై నిశ్శబ్దం రాజ్యమేలుతోంది. హార్, జార□ండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఆదివాసులు, పేదప్రజలు, దళితులే మావోయిస్టులకు సానుభూతిపరులుగా ఉన్నారు. చాలా సందర్భాలలో ఆయా సానుభూతిపరులు సైతం ఎన్‌కౌంటర్లలో బలవుతున్నారు. మావోయిస్టుల ఏరివేత పేరిట భద్రతా దళాల అణచివేత చర్యలపై పౌర సమాజంలో ఆందోళన వ్యక్తమవుతోంది.

1975 కల్లా దేశంలో విప్లవం విజయవంతమవుతుందని భారత నక్సలైట్ ఉద్యమ నిర్మాత చారుమజుందార్ 1969 లోనే కలగన్నారు. నిజానికి నక్సలైట్లతోనే మొదలు కాలేదు. తెలంగాణతో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో కమ్యూనిస్టులు గతంలో సాయుధ పోరాటం చేశారు. భౌతికంగా అబూజ్‌మడ్‌ను సైనిక బలగాలు విముక్తి చేసే రోజులు ఎంతో దూరంలో లేవని అనిపిస్తోంది. మావోయిస్టులు అన్యాయంగా అంతరించిపోక తప్పదని తాజా ఘటనలు కనిపిస్తున్నవి. ఎవరు ఎవరికి కంటకుడు? యుద్ధంలో ఏ పక్షానిది న్యాయమో ఎవరు తేల్చాలి? రాసిన పురాణాలైనా, చరిత్రలైనా విజేతల కథనాలే కదా. ద్వేషంతో ఎవరినైనా, దేన్నైనా గెలవాలని ప్రయత్నించినప్పుడల్లా, ద్వేషమే గెలుస్తుందన్న నానుడి ఉన్నది. అదే సమయంలో న్యాయమైన ఆగ్రహాన్ని, పది మంది మీద ప్రేమతో పుట్టే ప్రతిఘటనను కూడా బలప్రయోగంతో అణచివేయలేరని రాజకీయ విశ్లేషకుల మాట. మావోయిస్టులు పూర్తిగా అంతరించిపోయినా మరో రూపంలో ఆ ఉద్యమం మరలా పురుడుపోసుకోదన్న హామీ ఏమీ లేదు.

# వైసిపిలో ఏం జరుగుతోంది..?



వైసిపిలో ఏం జరుగుతోంది? తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. వైసిపి నుంచి రాజ్యసభ సభ్యులుగా ఉన్న మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య, బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ఆళ్ల నానీల తర్వాత ఇప్పుడు విజయసాయి రెడ్డి కూడా రాజీనామా చేశారు. ముందు ముగ్గురు రాజీనామాల్లో అంత ప్రత్యేకత ఏమీ లేకపోయినా స్వయం ప్రకటిత జగన్ ఆత్మఅయిన విజయసాయిరెడ్డి రాజీనామా ప్రత్యేకమైనది. జగన్‌కి మంచి జరగాలని కోరుకుంటున్నట్టు ట్వీట్ చేసిన ఆయన, జగన్ కష్టకాలంలో ఉన్నప్పుడు, అది కూడా జగన్ లండన్‌లో ఉన్న సమయంలో హ్యాండ్ ఇచ్చారు. ఇలా ముఖ్యనాయకులు బయటకు వెళ్లిపోవడం వల్ల వైఎస్ఆర్‌సిపి బలహీనపడుతుందా? కాకినాడ పోర్టు విషయంలో జరిగిన అక్రమాల కేసులో విజయసాయిరెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 'తిమింగలం తెలివిగా వల నుంచి తప్పించుకోవడానికే రాజీనామా చేసింద'ని క్షేత్రస్థాయిలో ప్రచారం జరుగుతోంది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి, కష్టకాలంలో విడిచిపోతున్నారని, 'పదవులూ ఆస్తులూ మీకూ, కేసులు మాకా?' అని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. అయినా సరే, విజయసాయి రెడ్డి విషయంలో నాయకులనుంచి కార్యకర్తలవరకూ ఎవరూ సానుభూతి ప్రకటించడం లేదు.ఎవరూ రాజీనామా చేసినా%ఔ% పోతే పోనీ అన్నట్లుగానే వ్యవహారం ఉంది. వైఎస్ఆర్‌సిపి ఏర్పడి దాదాపు 12 ఏళ్లు కావొస్తున్నా.. ఆ పార్టీకి ఓటర్లు ఉన్నారు కానీ, సంస్థాగత నిర్మాణం సరిగా లేదు. 2024 ఎన్నికల్లో ఘోర పరాభవం తర్వాత కూడా అధినేత ఏకపక్ష నిర్ణయాలను మానుకోవడం లేదు. నాయకులు రాజీనామా చేసినప్పుడు సయోధ్య చేసే ప్రయత్నాలు కూడా చేయకపోవడం దీనికి నిదర్శనం. వైఎస్ షర్మిల మొదలుకొని, బాలినేని శ్రీనివాస్ రెడ్డి, విజయసాయి రెడ్డి లాంటి జగన్ ఆప్తులు బయటకెళ్లడం వల్ల వైఎస్ఆర్‌సిపి పనైపోయిందనుకోవడం అపోహ మాత్రమే. ఆప్తులు బయటకు వెళ్లడం వల్ల జగన్ నైతిక స్థైర్యం దెబ్బతింటుందేమోగానీ, పార్టీ దెబ్బతినే అవకాశం లేదు. ప్రాంతీయ పార్టీలు కష్టకాలంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యులుగా ఉన్న నాయకులే ముసలం సృష్టించే ప్రయత్నం చేస్తారు.

2019లో టిడిపి ఓడగానే ఆ పార్టీ రాజ్యసభ సభ్యులు సిఎం రమేశ్, సుజనా చౌదరి, టిజి వెంకటేశ్, గరికపాటి మోహన్ రావు రాజీనామా చేసి, బిజెపిలో చేరారు. వీరు కూడా చంద్రబాబు నాయుడికి అత్యంత సన్నిహితులుగా పేరుపొందినవారే. వీళ్లు పార్టీనుంచి వేరుపడటంవల్ల టిడిపికి కలిగిన నష్టం సున్నా. అప్పుడు చంద్రబాబు నాయుడి కుటుంబం విదేశాల్లో ఉన్నప్పుడే టిడిపి రాజ్యసభ సభ్యులు రాజీనామా చేసినట్లు, ఇప్పుడు జగన్ విదేశాల్లో ఉన్నప్పుడే సాయిరెడ్డి రాజీనామా చేయడం యాదృచ్ఛికమా? బిజెపి ప్లానా? అనే అనుమానాలు ఉన్నాయి. ఆంధ్ర రాష్ట్రాల్లో కర్మ ఏంటంటే%ఔ% అటు టిడిపి, ఇటు వైఎస్ఆర్‌సిపి కేసుల్లో చిక్కుకోవడంవల్ల బిజెపి ప్రాంతీయ పార్టీల భుజం మీద తుపాకీపెట్టి కాలుస్తోంది. 2019 నుంచి 2024 మధ్య వైసిపి భుజం మీద తుపాకీ పెట్టి టిడిపిని కూల్చాలని ప్రయత్నించిన బిజెపి, ఇప్పుడు టిడిపి భుజం మీద తుపాకీ పెట్టి వైఎస్ఆర్‌సిపిని కూల్చే ప్రయత్నం చేస్తోందని చర్చించుకుంటున్నారు.కానీ, బిజెపి, టిడిపి కలిసి వైఎస్ఆర్‌సిపిని అంతం చేయడం కల్లగానే భావించాలి. మాయల ఫకీర్ ప్రాణం పక్షిలో ఉన్నట్టు%ఔ% వైఎస్ఆర్‌సిపి భవిష్యత్తు కాంగ్రెస్ మీదే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం వైఎస్ఆర్‌సిపి కాంగ్రెస్ పార్టీకి గతంలో బలంగా మద్దతిచ్చిన ఎస్‌సి మాల, ముస్లింలు, రెడ్లు, కాపులు, క్రిస్టియన్లు, బ్రాహ్మణులే%ఔ% ఇప్పుడు వైఎస్ఆర్‌సిపి ప్రధాన ఓటర్లుగా ఉన్నారు. వీళ్లు ఎప్పుడూ టిడిపికి, దానితో కూటమికట్టే పార్టీలకు వ్యతిరేకంగానే ఉంటారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి అకాల మరణం, తెలంగాణ ఉద్యమం కలిసి ఆంధ్రాలో కాంగ్రెస్‌ని పాతాళంలోకి తొక్కాయి. 2014 నాటికి నోటాతో పోటీపడే స్థాయికి పరిస్థితి దిగజారింది. 2014లో నందిగామ ఎన్నికలో వైఎస్ఆర్‌సిపికి 46.9 శాతం ఓట్లు రాగా, కాంగ్రెస్‌కి 1.3 శాతం ఓట్లు వచ్చాయి. అక్కడి నుంచి గెలిచిన టిడిపి అభ్యర్థి తంగిరాల ప్రభాకర్ రావు మరణించడంతో వెంటనే ఉప ఎన్నిక వచ్చింది. ఆ ఉప ఎన్నికలో వైఎస్ఆర్‌సిపి పోటీనుంచి తప్పుకోవడంతో వైఎస్ఆర్‌సిపి ఓట్లు బదిలీ అయ్యి 19.5% ఓట్లతో కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది. 2015లో తిరుపతిలో జరిగిన ఉప ఎన్నికలో కూడా వైఎస్ఆర్‌సిపి పోటీనుంచి తప్పుకోవడంతో ఆ ఓట్లన్ని కాంగ్రెస్‌కి బదిలీ అయ్యాయి. 2014 ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్‌సిపికి 44.6% ఓట్లు రాగా, కాంగ్రెస్ కేవలం 2.8 శాతానికే పరిమితమయ్యింది. విభజన తర్వాత కాంగ్రెస్ బలం, బలగం అంతా కాంగ్రెస్ నుంచి జగన్ పెట్టిన వైఎస్ఆర్‌సిపికి బదిలీ అయ్యాయని చెప్పడానికి ఇవే నిదర్శనాలు. కాబట్టి, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ పెరిగినప్పుడు మాత్రమే జగన్ ఆందోళన చెందాలి గానీ, విజయసాయిరెడ్డి లాంటి నాయకులు వెళ్లిపోయినప్పుడు కాదు. ఆర్థిక వనరులు సమకూర్చేవారు, లాబీయింగ్ చేసేవారు ఏ పార్టీకయినా అవసరమే. కానీ వాళ్లను తెర వెనుకకే పరిమితం చేయాలి తప్ప బడా లీడర్లుగా ప్రమోట్ చేయొద్దు. అధ్యక్షుడు అందర్నీ సంప్రదించి నిర్ణయాలు తీసుకుంటున్నారు అనే భావన కలిగించడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతుంది. ఏనాడు ప్రత్యేక్ష ఎన్నికల్లో గెలవని సాయి రెడ్డి వల్ల ఒక్క ఓటు కూడా రాదు. ఆయన ఒక అవినీతిపరుడు అనేది మిడిల్ క్లాస్ ప్రజల్లో ఒక అభిప్రాయంగా ఉంది. ప్రజల్లో సానుకూల ఇమేజ్ తెచ్చుకోవాలని సాయిరెడ్డి ఏనాడూ ప్రయత్నించలేదు. సాయిరెడ్డితో పాటు కొడలి నాని, అంబటి రాంబాబు, రోజా, జోగి రమేశ్ వంటి నాయకుల దిగజారుడు భాషతో పార్టీకి నష్టం జరిగింది. అజాత శత్రువుగా గుర్తింపు పొందిన అశోక్ గజపతిని వేధించిన తీరును కూడా ప్రజలు అసహ్యించుకున్నారు. సాయిరెడ్డి నిష్క్రమణ వైఎస్ఆర్‌సిపి పట్ల ప్రజల్లో ఉన్న ప్రతికూలతను కొంత తగ్గించేందుకు ఉపయోగపడుతుంది. కార్పొరేట్ కంపెనీగా కాకుండా ఒక రాజకీయ పార్టీగా వ్యవహారాలు సాగించాలని, ఈ ఉదంతం నిరూపించింది. 40% ఓటు బ్యాంకు ఉన్న పార్టీని ఎంతమంది వీడిపోయినా అది టీ కప్పులో తుఫాన్ మాత్రమే.

# ఓర్నాయనో.! స్టాక్ మార్కెట్‌లో మళ్లీ బ్లడ్ బాత్.. ఒక్కరోజులో రూ.8 లక్షల కోట్లు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. బలహీన కార్పొరేట్ త్రైమాసిక ఫలితాలు.. విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు.. ట్రంప్ టారిఫ్‌ల భయాలతో సూచీలు భారీగా పతనమయ్యాయి. ఇవాళ ఒక్క రోజే లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరయ్యింది. ఆ వివరాలు%అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ప్రపంచ మార్కెట్లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు.. కొలంబియా %-% అమెరికా మధ్య ఉద్రిక్తతలు సూచీలను నిలువునా ముంచేస్తున్నాయి. ఆ ప్రభావం భారతీయ స్టాక్‌మార్కెట్లపై తీవ్రంగా కనిపిస్తోంది. ప్రధానంగా స్మాల్, మిడ్ క్యాప్ ఇండెక్స్‌లు భారీగా పతనమవుతున్నాయి. దీంతో ఇవాళ ఒక్కరోజే దేశీయ సూచీలు 8లక్షల కోట్లు నష్టపోయాయి. సెన్సెక్స్ 1శాతానికి పైగా నష్టపోయింది. నిఫ్టి మళ్లీ 22, 900వేల దిగువకి పడిపోయింది. గత శుక్రవారం ముగింపు 76, 190తో పోల్చుకుంటే ఇవాళ ఉదయం దాదాపు 500 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కొనసాగింది.

మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత తీవ్రమయ్యాయి.ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత ఆయన ట్రెడ్ పాలసీలపై తీవ్ర అనిశ్చితి నెలకొంది. అమెరికాలోని అక్రమ వలసదారులను తిప్పి పంపే విషయంలో ముందుగా కొలంబియా వ్యతిరేకించడం.. దానికి ప్రతిగా 25శాతం సుంకం విధిస్తామని ట్రంప్ బెదిరించడం.. ఆ తర్వాత కొలంబియా తన నిర్ణయం మార్చుకోవడం చకచకా జరిగిపోయాయి. దేశాలను దారికి తెచ్చుకునే విషయంలో ట్రంప్ బెదిరింపులకి దిగుతుండడంతో ఏ దేశంపై ఎలా వ్యవహరిస్తారోనన్న భయాందోళనలు నెలకొన్నాయి.

ఇక త్రైమాసిక ఫలితాల సీజన్‌లో వెలువడుతున్న కార్పొరేట్ ఫలితాలు ఏమాత్రం ఆశాజనకంగా లేకపోవడంతో ఇన్వెస్టర్లు నిరాశగా ఉన్నారు. దీనికి తోడు ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పై కూడా ఇన్వెస్టర్లకు పెద్దగా ఆశలు లేకపోవడం మార్కెట్లలో నిరాసక్తత కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. గత ట్రేడింగ్ సెషన్ నాటికి 64వేల కోట్ల ఈక్విటీలను విక్రయించారు. భవిష్యత్తులో ఈ మొత్తాలు తగ్గుతాయని గానీ.. మళ్లీ కొనుగోళ్లకు దిగుతారన్న అంచనాలు లేకపోవడమే మార్కెట్‌లో ఈ పరిస్థితి కారణమంటున్నారు మార్కెట్ అనలిస్ట్‌లు.

## వ్యాపారం

### మీరు ఇందులో రూ.20 వేలు డిపాజిట్ చేస్తే నెలకు రూ.1 లక్ష పెన్షన్




ఈ పథకాన్ని ప్రభుత్వం 2004లో ప్రారంభించింది. గతంలో ప్రైవేట్ రంగ ఉద్యోగులను ఇందులో చేర్చలేదు. కానీ తర్వాత 2009లో ప్రభుత్వం ప్రైవేట్ ఉద్యోగులను కూడా ఈ పథకం కింద చేర్చింది. మీరు దేశంలో ఎక్కడైనా ఈ పథకాన్ని అమలు చేయవచ్చు. ఇందులో మీరు రిటైర్మెంట్ తర్వాత డిపాజిట్ చేసిన డబ్బులో..%ఉద్యోగం నుండి పదవీ విరమణ చేసిన తర్వాత మీ ఏకైక ఆదాయ వనరు పెన్షన్. మీరు ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నా లేదా ప్రైవేట్ కంపెనీలో పనిచేసినా. పెన్షన్ మొత్తం మీ జీతం, పెన్షన్ ఫండ్‌లో డిపాజిట్ చేయబడిన మొత్తంపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల, మీరు 60 తర్వాత ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొవాల్సిన అవసరం లేకుండా చాలా డబ్బును ఫండ్‌లో డిపాజిట్ చేయాలి. పెన్షన్ స్కీమ్‌లను ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఇందులో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు పదవీ విరమణ తర్వాత సరైన మొత్తాన్ని పొందవచ్చు. ప్రభుత్వం అమలు చేస్తున్న అటువంటి పథకం గురించి తెలుసుకుందాం. దీనిలో మీరు పదవీ విరమణ తర్వాత నెలవారీ రూ. 20 వేలు పెట్టుబడి పెట్టి రూ. 1 లక్ష పెన్షన్ పొందవచ్చు. ఈ పథకం పేరు నేషనల్ పెన్షన్ స్కీమ్. దాని గురించి తెలుసుకుందాం. పెన్షన్ లెక్కింపును కూడా తెలుసుకుందాం.

ఈ పథకాన్ని ప్రభుత్వం 2004లో ప్రారంభించింది. గతంలో ప్రైవేట్ రంగ ఉద్యోగులను ఇందులో చేర్చలేదు. కానీ తర్వాత 2009లో ప్రభుత్వం ప్రైవేట్ ఉద్యోగులను కూడా ఈ పథకం కింద చేర్చింది. మీరు దేశంలో ఎక్కడైనా ఈ పథకాన్ని అమలు చేయవచ్చు. ఇందులో మీరు రిటైర్మెంట్ తర్వాత డిపాజిట్ చేసిన డబ్బులో 60 శాతం విత్‌డ్రా చేసుకోవచ్చు. అదే సమయంలో మీ పొదుపులో మిగిలిన డబ్బును మీ యాన్యుటీ ప్లాన్ కోసం కొనుగోలు చేయాలి. దీని ద్వారా మీరు నెలవారీ పెన్షన్ పొందవచ్చు.

జాతీయ పెన్షన్ పథకం అనేది ప్రభుత్వం అమలు చేసే పదవీ విరమణ పథకం. దీని కింద ఇన్వెస్ట్ చేయడానికి మీకు కనీసం 18 ఏళ్ల వయస్సు ఉండాలి. ఇప్పుడు మీకు పెన్షన్ ఎలా వస్తుందనేది ప్రశ్న. దీని కోసం మీరు 40 సంవత్సరాల వయస్సు నుండి ప్రతి నెలా రూ. 20 వేలు ఎన్‌పిఎస్‌లో డిపాజిట్ చేయడం ప్రారంభించాలి. అలాగే మీకు కావాలంటే, మీరు ప్రతి సంవత్సరం పెట్టుబడిని 10 శాతం పెంచుకోవచ్చు. మీరు 40 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు ప్రతి నెలా క్రమం తప్పకుండా పెట్టుబడి పెడితే, పదవీ విరమణ తర్వాత ప్రతి నెలా రూ.లక్ష పెన్షన్ పొందుతారు.

# షమీ ఫిట్‌గానే ఉన్నాడు కానీ ఆ ఇద్దరే అతన్ని ఆపేస్తున్నారు!



మహ్మద్ షమీ ఫిట్‌గా ఉన్నప్పటికీ, ఇంగ్లండ్‌తో జరిగే టీ20ఐ సిరీస్‌లో ఆడకపోవడం గురించి అనుమానాలు వ్యక్తమయ్యాయి. కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు వెల్లడించారు. షమీకి ఫిట్‌నెస్ సమస్యలు లేవని కోచ్ సితాన్షు కోటక్ స్పష్టం చేశారు, కానీ ప్రణాళిక ప్రకారం ఆడడం లేదు. భవిష్యత్తులో షమీకి సరైన ప్రణాళికతో తిరిగి జట్టులో భాగం కావాలని కోచ్-కెప్టెన్ నిర్ణయించారు.%భారత క్రికెట్ జట్టు పేసర్ మహ్మద్ షమీ ఇటీవల ఇంగ్లండ్‌తో జరుగుతున్న టీ20ఐ సిరీస్‌లో ఆడకపోవడం పట్ల కొంతమంది అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే, షమీకి ఎలాంటి ఫిట్‌నెస్ సమస్యలు లేవు అని భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ స్పష్టం చేశారు. ఆయన ఆరోగ్యం గురించి ఎలాంటి సందేహాలు లేకపోయినా, షమీని ఆడించడంపై నిర్ణయం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, కోచ్ గౌతమ్ గంభీర్ పర్యవేక్షించారని కోటక్ తెలిపారు.

2023 నవంబర్‌లోనిప్రపంచ కప్ ఫైనల్ నుండి భారత్ తరఫున ఆడిన షమీ, ప్రస్తుతం జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో పాల్గొనేందుకు ఎంపికయ్యాడు. 34 ఏళ్ల షమీ, తన ఫిట్‌నెస్‌పై ఎలాంటి ప్రశ్నలు లేవని కోటక్ అన్నారు. అయితే, "ఆడటం లేదా ఆడకపోవడం గురించి నేను సమాధానం ఇవ్వగలను కానీ," అని కోటక్ చెప్పారు. ఫిబ్రవరి 19న ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీ వంటి ముఖ్యమైన ఈవెంట్‌లకు ముందు షమీకు సరైన ప్రణాళికను రూపొందించేందుకు కెప్టెన్ సూర్యకుమార్, కోచ్ గౌతమ్ బాధ్యత వహిస్తారని ఆయన తెలిపారు. గతేడాది ఫిబ్రవరిలో షమీకి చీలమండ శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో, అతను ఆస్ట్రేలియా టెస్ట్ జట్టులో చేరాలని కోరినప్పటికీ, కాస్త సమయం తీసుకుని తిరిగి పూర్తి ఫిట్‌నెస్‌ను సాధించలేకపోయాడు. ఇదే సమయంలో, అతను దేశీయ క్రికెట్‌లో మంచి ప్రదర్శన కనబర్చాడు, కానీ అంతర్జాతీయ ఫార్మాట్‌లో ఆడేందుకు పూర్తి స్థాయిలో ఫిట్‌గా ఉండకపోవడం కారణంగా మొదటి రెండు టీ20లలో ఎంపిక కాకపోయాడు.కొంతమంది విమర్శకులు షమీ ఫిట్‌నెస్‌పై సందేహాలు వ్యక్తం చేసినప్పటికీ, కోటక్ షమీ ఆరోగ్యం పై పూర్తిగా సానుకూలంగా స్పందించారు. "షమీ ఫిట్‌గా ఉన్నాడు, కానీ ఎందుకు ఆడలేదు అనేది కోచ్-కెప్టెన్ నిర్ణయం," అని కోటక్ పేర్కొన్నారు.మహమ్మద్ షమీ ఇండియా తరఫున అత్యంత అనుభవం కలిగిన పేసర్‌గా పేరు పొందాడు. అతని గొప్ప ఆటతీరు, కీలక సమయాల్లో బౌలింగ్ చేసిన నైపుణ్యం భారత క్రికెట్ జట్టుకు అనేక విజయాలను అందించింది. గతంలో, షమీ అనేకసారి కీలక మ్యాచ్‌లలో జట్టు విజయం కోసం తన గొప్ప పేస్ బౌలింగ్‌ను ప్రదర్శించాడు. అయితే, ఇటీవల షమీ ఆరోగ్యం కారణంగా కొన్ని సందేహాలు చెలరేగాయి. కానీ కోచ్ కోటక్ స్పష్టం చేసినట్లుగా, అతని ఫిట్‌నెస్‌కు ఎలాంటి సమస్యలు లేవని, క్రికెట్‌లో తిరిగి ఒత్తిడి వర్క్‌లోడ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు సరైన ప్రణాళిక ఇప్పటికే ఉంది.ఇక, షమీని ఆడించడంపై వచ్చిన నిర్ణయాలు, ఒక పెద్ద ప్రణాళిక భాగంగా జరుగుతున్నాయి. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, కోచ్ గౌతమ్ గంభీర్ తన ఆరోగ్యం, పనిభారం, రాబోయే ఛాంపియన్స్ ట్రోఫీ వంటి పెద్ద టోర్నీలకు ముందు సీరియస్ ప్రణాళిక రూపొందించడం కీలకమైనది. ఈ ప్రణాళిక ద్వారా, షమీకి అవసరమైన విశ్రాంతి, మంచి ఫిట్‌నెస్ స్థితి, ఆపై గట్టి ప్రతిభ కనబర్చే అవకాశం ఇవ్వబడుతుంది.

ప్రస్తుతం, షమీ భారత జట్టులో అత్యంత అనుభవం కలిగిన పేసర్లలో ఒకడిగా నిలిచాడు. అతని పేస్ బౌలింగ్‌ను ఎలా నిర్వహించాలి, మరింత పటిష్టంగా ఏ ఫార్మాట్లలో ఆడాలో అనే దానిపై జట్టులో ఉన్న అనేక ప్రశ్నలు ఉన్నాయి.

## క్రీడలు

### ఇంగ్లండ్‌తో జరిగే మూడో టీ20ఐ నుంచి సంజూ శాంసన్ ఔట్.. ఎందుకంటే?



భారత్ వర్సెస్ ఇంగ్లండ్ జట్ల మధ్య మూడో టీ20ఐ మ్యాచ్ రాజ్ కోట్‌లో జరగనుంది. అయితే, ఈ మ్యాచ్ నుంచి టీమిండియా స్టార్ ప్లేయర్ సంజూ శాంసన్ తప్పుకోవచ్చని తెలుస్తోంది. అందుకు గల కారణాలు ఓసారి చూద్దాం..

ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత జట్టు 2-0 ఆధిక్యంలో నిలిచింది. టీమ్ ఇండియా తన మొదటి రెండు మ్యాచ్‌లను గెలుచుకుంది. ఇప్పుడు భారత జట్టు మరో మ్యాచ్ గెలిస్తే సిరీస్ కూడా గెలుచుకుంటుంది. సిరీస్‌లో ఇరు జట్ల మధ్య మూడో మ్యాచ్ జనవరి 28 మంగళవారం రాజ్‌కోట్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో కూడా కొన్ని మార్పులు కనిపించవచ్చు. అయితే, ఈ మ్యాచ్ నుంచి సంజూ శాంసన్‌ను తొలగించే ఛాన్స్ ఉంది.

మూడో టీ20 మ్యాచ్ నుంచి సంజూ శాంసన్‌ను ఎందుకు తప్పించాలనే మూడు కారణాలేంటో తెలుసుకుందాం..

3. ఇతర ఆటగాళ్లకు అవకాశం..

ఒకవేళ సంజూ శాంసన్‌ను తొలగిస్తే మరికొందరు ఆటగాళ్లకు ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం లభించే అవకాశం ఉంది. శివమ్ దూబే, రమణదీప్ సింగ్ వంటి ఆటగాళ్లు జట్టులో ఉన్నారు. ఒకవేళ సంజూ శాంసన్‌ను తొలగిస్తే ఈ ఆటగాళ్లకు ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం లభించే అవకాశం ఉంది. దీంతో టీమిండియా బెంచ్ స్ట్రెంగ్త్ కూడా చెక్ పెట్టనుంది. శివమ్ దూబే, రమణదీప్ ఎలా రాణిస్తున్నారో తెలుసుకునే అవకాశం టీమ్ మేనేజ్‌మెంట్‌కు లభిస్తుంది.

సంజూ శాంసన్ ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్‌ల్లో అంతగా రాణించలేదు. తొలి మ్యాచ్‌లో శుభారంభం అందించినా పెద్ద ఇన్నింగ్స్‌గా మలచలేకపోయాడు. ఆ తర్వాత రెండో మ్యాచ్‌లో పూర్తిగా ఫ్లాప్ అయ్యాడు. ఇటువంటి పరిస్థితిలో, సంజూ శాంసన్‌ని తొలగించి, అతనికి కొంత అవకాశం ఇవ్వాలి. తద్వారా అతను ఎందుకు నిరంతరం ఫ్లాప్ అవుతున్నాడో తనను తాను విశ్లేషించుకునే అవకాశం ఉంది.

తడి స్థానంలో మరో ఆటగాడు ఓపెనర్ అవుతాడు. యశస్వి జైస్వాల్ జట్టులో భాగం, లేకపోతే టీమ్ మేనేజ్‌మెంట్ మరో గొప్ప ఓపెనర్‌ను సిద్ధం చేయవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో మూడో టీ20లో మరో ఆటగాడిని ఓపెనర్‌గా మార్చాలి. తద్వారా ఆ ఆటగాడు ఒత్తిడిలో మెరుగ్గా ఆడగలడా లేదా అనేది తెలుస్తుంది. దీంతో టీమిండియాకు మరో ఆప్షన్ లభించవచ్చు.


# మిసిమి జడకు పసిమి తళుకు



మిసిమి జడకు పసిమి తళుకు ముచ్చటైన చీరకు చూడచక్కని వాలుజడ తోడైతే ఆ అందం గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే అవుతుంది. సిగ అల్లికల అలంకారం కోసం నాగరం నుంచి జడకుప్పెల దాకా ఎన్నెన్నో నగలు మేమంటే మేమని పోటీ పడుతుంటాయి. ముచ్చటైన చీరకు చూడచక్కని వాలుజడ తోడైతే ఆ అందం గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే అవుతుంది. సిగ అల్లికల అలంకారం కోసం నాగరం నుంచి జడకుప్పెల దాకా ఎన్నెన్నో నగలు మేమంటే మేమని పోటీ పడుతుంటాయి. ఇక్కడ కండ్లను కట్టిపడేసేలా కనిపిస్తున్నది కిషన్‌దాస్ జువెలరీ సంస్థ రూపొందించిన మేలిమి బంగారు జడ.

బర్మీస్ రూబీ, పోల్కీలను జతచేసిన ఈ జడకు చివర జడకుచ్చులు అందంగా వేలాడేలా రూపొందించారు. మీనం ఆకృతిలో వచ్చే డిజైన్ దీనికి ప్రత్యేక ఆకర్షణ. దానిపైన పచ్చలు, కెంపులు, పోల్కీలు పొదిగి చేసిన జడబిళ్లకు రెండు వైపులా ముత్యాలసరాలు ముగ్ధంగా అమరిపోయాయి. ఎంబ్రాయిడరీ చేసిన ఆఫ్‌వైట్ రంగు చీర రితికా మీర్‌చందానీ కలెక్షన్‌లోనిది.

# వేణుగానం జయప్రదం



వేణుగానం జయప్రదం రేపల్లెను మురిపించిన మురళి, గోపికలను బులిపించిన రవళి.. జయప్రదా రామమూర్తిని కూడా వేణుగాన విద్వాంసురాలిని చేసింది. తొలి మహిళా ఫ్లూటిస్ట్‌గా రికార్డులకు ఎక్కించింది. వేణువుతో జయప్రద స్నేహం ఓ రేణువులానే మొదలైంది.. రేపల్లెను మురిపించిన మురళి, గోపికలను బులిపించిన రవళి.. జయప్రదా రామమూర్తిని కూడా వేణుగాన విద్వాంసురాలిని చేసింది. తొలి మహిళా ఫ్లూటిస్ట్‌గా రికార్డులకు ఎక్కించింది. వేణువుతో జయప్రద స్నేహం ఓ రేణువులానే మొదలైంది..ఇంటి పనుల్లో తలమునకలైన ఆ గృహిణికి ఇంపైన వేణుగానం వినిపించింది. తను కూడా గాయని కావడంతో ఆ వాద్య సంగీతాన్ని మనసారా ఆస్వాదించింది. 'ఎవరిదో ఈ మురళీ గానం..' అనుకుంటూ తలతిప్పి చూసింది. తన కళ్లను తానే నమ్మలేకపోయింది. ఎదురుగా కూతురు.. జయప్రద. చేతిలో వేణువు. స్వరానికి తగ్గట్టు పిల్లనగ్రోవిని పలకరిస్తున్న ప్రాణవాయువు. అప్పటికి జయ వయసు పన్నెండు. జయప్రదా రామమూర్తి కుటుంబీకులు కర్ణాటకలోని బళ్లారి ప్రాంతానికి చెందినవారు. తాతల కాలంలోనే హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. తండ్రి వెంకటరమణ రామమూర్తి భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌లో సైంటిస్ట్. తల్లి ప్రేమా రామమూర్తి సంగీత విద్వాంసురాలు. ఇంట్లో కర్ణాటక సంగీతం మారుమోగేది. తండ్రి శాస్త్రవేత్త కావడంతో అనేకానేక విషయాల మీద లోతైన చర్చలు జరిగేవి. కాబట్టే, 'ఫ్లూటిస్ట్ కాకపోయి ఉంటే కచ్చితంగా ఐఏఎస్ అధికారిని అయ్యేదాన్ని' అంటారు జయప్రద. వేణుగానం మీద మక్కువతో, పాకెట్ మనీలో నుంచి రూ.60 ఖర్చుపెట్టి ఫ్లూట్ కొనుక్కున్నారు జయప్రద. తొలిరోజుల్లో సొంతంగానే సాధన చేసినా.. ఆ తర్వాత నటేషన్ రమణి దగ్గర శిష్యరికం చేశారు. హరిప్రసాద్ చౌరాసియా సమక్షంలో కొంతకాలం సాధన చేశారు.

**సంగీతమా? చదువా?**

ప్రతి మనిషి జీవితంలో ఎత్తుపల్లాలు ఉంటాయి. గడ్డుకాలం వచ్చి తీరుతుంది. జయప్రద కూడా అలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు. తండ్రి అకాల మరణం ఆ కుటుంబంలో ఓ పెద్ద కుదుపు. చదువు, వేణుగానం.. ఏదో ఒకటి ఎంచుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఐఏఎస్ ఆలోచనకు స్వస్తి పలికారు. సంగీతాన్ని కెరీర్‌గా ఎంచుకున్నారు. 'ఏదైనా సాధించాలనుకుంటే మనసులో గట్టిగా సంకల్పించుకుంటే సరిపోతుంది' అనే మాట జయప్రద విషయంలో నిజమైంది. గొప్ప ఫ్లూటిస్ట్‌గా పేరు తెచ్చుకోవాలనేది ఆమె లక్ష్యం. అందుకు అనుక్షణం శ్రమించారు. కఠోర సాధన చేశారు. వందలాది ప్రదర్శనలిచ్చారు. అప్పటి రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ ఓసారి టెలివిజన్‌లో జయప్రద వేణుగానాన్ని తిలకించారు, ఆలకించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ద్వారా జయప్రదను రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానించారు. కచేరీ పెట్టించారు. 'ఎప్పటికైనా నువ్వు గొప్ప వేణుగాన విద్వాంసురాలివి అవుతావు' అంటూ ప్రశంసించారు.

**సినిమాల్లోకి..** దర్శకేంద్రుడు కె.రాఘవేంద్ర రావు దర్శకత్వంలో వచ్చిన 'ఓం నమో వేంకటేశాయ' సినిమా ద్వారా జయప్రద వెండి తెర ఫ్లూటిస్ట్‌గా పరిచయం అయ్యారు. ఆ తర్వాత మరిన్ని అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయి. 'బాహుబలి-2', 'వకీల్‌సాబ్' వంటి పెద్ద సినిమాలకూ పనిచేశారు. త్వరలోనే, సంగీత దర్శకుడు కోటి నేతృత్వంలో ఓ ప్రాజెక్టు కోసం పని చేయనున్నారు. తన వేణుగాన ప్రస్థానంలో జయప్రద ఎన్నో రికార్డులు సాధించారు. ఆమె ఇరవై రకాల ఫ్లూట్స్ వాయించగలరు. స్వరాల నాణ్యత వేణువు పైనే ఆధారపడుతుంది. కాబట్టే అస్సాం, బొంబై, చెన్నై, బెంగళూరు నుంచి వేణువులు తెప్పించుకుంటారు. అన్నమయ్య లక్ష గళార్చన కార్యక్రమానికి గానూ.. ప్రపంచ రికార్డు నమోదు చేశారు. భారత సాంస్కృతి క శాఖ నుంచి నేషనల్ ఫెలోషిప్ కూడా అందుకున్నారు. కంచి పీఠం, శ్రీశైలం, గురువాయూర్, యాదాద్రి, వేములవాడ తదితర ఆధ్యాత్మిక క్షేత్రాలకు ఆస్థాన విద్వాంసురాలుగానూ ఉన్నారు జయప్రద.

**ప్రపంచ దేశాల్లో..** చదువుకునే రోజుల్లో ప్రపంచ పటంలో వివిధ దేశాల పేర్లు చూసి 'భూమి మీద ఇన్ని దేశాలున్నాయా? వీలైతే అన్నీ చుట్టేయాలి' అనుకునేవారు జయప్రద. ఆ కోరిక ఇప్పుడు నెరవేరింది. రష్యా, చైనా, అమెరికా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో ప్రదర్శనలిచ్చారు. వేల కచేరీలు చేసినా.. ప్రతి కచేరీని తొలి ప్రదర్శనగానే భావిస్తారు. అంతే శ్రద్ధగా శ్రోతల్ని అలరిస్తారు. కొన్నివేల కరతాళ ధ్వనులు ఆమె వేణుగాన ప్రతిభకు సాక్ష్యాలుగా నిలిచాయి. తన దగ్గరికి వచ్చేవారికి ఆమె చెప్పే మాట ఒకటే.. 'వేణుగానాన్ని నేర్చుకోవాలనుకుంటే, ముందుగా ఆ కళను ప్రేమించడం మొదలుపెట్టండి. ఉపాధిలా కాకుండా ఒక ఉద్యమంలా స్వీకరించండి. సాధన చేస్తూనే ఉండండి'.

# రాతి యుగం నగలు నయా ట్రెండ్



రాతి యుగం నగలు నయా ట్రెండ్ నగల్లో రాళ్లు పొదగడం తెలిసిందే. కానీ, ముందే ఓ పెద్దరాయి తీసుకుని.. దాని ఆధారంగా ఆభరణాన్ని డిజైన్ చేయడం నయా ట్రెండ్. ఇందులో పెండెంట్లు, ఉంగరాలు, దుద్దులు.. ఇలా నగలన్నీ పెద్ద పెద్ద రాళ్లచుట్టే తిరుగుతాయి. 'బిగ్‌స్టోన్ జువెలరీ' అమ్మాయిల మనసులో పెద్ద చోటే సంపాదిస్తున్నాయి

నగల్లో రాళ్లు పొదగడం తెలిసిందే. కానీ, ముందే ఓ పెద్దరాయి తీసుకుని.. దాని ఆధారంగా ఆభరణాన్ని డిజైన్ చేయడం నయా ట్రెండ్. ఇందులో పెండెంట్లు, ఉంగరాలు, దుద్దులు.. ఇలా నగలన్నీ పెద్ద పెద్ద రాళ్లచుట్టే తిరుగుతాయి. 'బిగ్‌స్టోన్ జువెలరీ' అమ్మాయిల మనసులో పెద్ద చోటే సంపాదిస్తున్నాయి. నయా ఫ్యాషన్ అన్న పదం నగలకు కుదిరినంతగా మరి దేనికీ సరిపోదేమో. ఖరీదైన బంగారు ఆభరణాలైనా, పాకెట్ ఫ్రెండ్లీ ఫ్యాన్సీ నగలైనా.. ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూనే ఉంటాయి. కొత్తకొత్త డిజైన్లతో కొంగొత్త రూపాల్లో దర్శనమిస్తూనే ఉంటాయి.

చూడగానే జిగేల్‌మనిపించే రాళ్ల నగలుకూడా ఇప్పుడు నయా లుక్‌లో కనిపిస్తున్నాయి. నగను డిజైన్ చేశాక రాళ్లు కూర్చడం కాదు, రాయిని ఎంచుకున్నాకే నగను డిజైన్ చేస్తారిక్కడ. బంగారం విషయమే తీసుకుంటే పచ్చ, కెంపు, ట్యాంజనైట్‌లాంటి విలువైన రాళ్లను ఉపయోగిస్తున్నారు. వాటి మీద స్వర్ణాన్ని అల్లికలా రూపొందించి, చిన్నచిన్న వజ్రాలు, అమెరికన్ డైమండ్లను పొదుగుతున్నారు. ఈ తరహా ఉంగరాలు రాణీవారి అంగులీకంలా చూడగానే ఆకట్టుకుంటాయి.

దాని మీద బంగారు తాపడంతో కళ్లను కట్టిపడేసేలా అలంకరించడం డిజైనర్ల పని. ఇదే తరహాలో కాలేజీ అమ్మాయిల కోసం ఏడీ స్టోన్, రైన్ స్టోన్, కలర్డ్ మార్బుల్, రెజిన్.. ఇలా రకరకాల రాళ్లతో ఫ్యాన్సీ నగలు రూపొందుతున్నాయి. ఈ మాడళ్లలో ఎక్కువగా సన్నటి గొలుసుకు తగిలించుకునేలా రంగురంగుల లాకెట్లు దొరుకుతున్నాయి. వాటికి తగ్గట్టు ఉంగరాలు, జుంకాలు కూడా వస్తున్నాయి.

# పచ్చదనం.. పరిరక్షకులు





పచ్చదనం.. పరిరక్షకులు అసలే అడవి. అక్కడక్కడా పులులు. హఠాత్తుగా స్మగ్లర్ల దాడులు. అడవిని కాపాడుతూ, వన్యమృగాలకు రక్షణనిస్తూ, స్మగ్లర్ల పాలిట సింహస్వప్నంగా నిలుస్తున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోపనిచేస్తున్న నూట నలభైమంది.. అటవీశాఖ మహిళా ఉద్యోగులు. ఒత్తిళ్లను ఎదుర్కొంటూ, సవాళ్లను అధిగమిస్తూ అడవిలో నిర్భయంగా విధులు నిర్వర్తిస్తున్న ఫారెస్టు అధికారులు, బీట్ సిబ్బందిపై ప్రత్యేక కథనం..

అసలే అడవి. అక్కడక్కడా పులులు. హఠాత్తుగా స్మగ్లర్ల దాడులు. అడవిని కాపాడుతూ, వన్యమృగాలకు రక్షణనిస్తూ, స్మగ్లర్ల పాలిట సింహస్వప్నంగా నిలుస్తున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోపనిచేస్తున్న నూట నలభైమంది.. అటవీశాఖ మహిళా ఉద్యోగులు. ఒత్తిళ్లను ఎదుర్కొంటూ, సవాళ్లను అధిగమిస్తూ అడవిలో నిర్భయంగా విధులు నిర్వర్తిస్తున్న ఫారెస్టు అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం అటవీ ప్రాంతం విస్తారమైంది. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలం నుంచి వైరా నియోజకవర్గం వరకు 4,17,383 హెక్టార్లలో విస్తరించి ఉంది. పచ్చదనాల పట్టుచీర కట్టుకున్న ఆ అడవి తల్లిని అటవీశాఖ మహిళా ఉద్యోగులు కంటికి రెప్పలా కాపాడుతున్నారు. వన సంపదను ఎత్తుకెళ్లడానికి గద్దల్లా ఎదురుచూసే స్మగ్లర్లకు సవాలు విసురుతున్నారు. వన్యప్రాణుల చర్మమాంసాలతో వ్యాపారం చేసుకునే రక్త బేహారులకూ ఇక్కడ కొదవ లేదు. ఆ పహరా బృందం అడుగుల చప్పుడు వినిపిస్తే చాలు.. స్మగ్లర్లకు వణుకే. విద్రోహ శక్తులపై ఉక్కుపాదం మోపే ఆ మహిళలు, మూగ జీవాలు కనిపిస్తే మాత్రం మాతృప్రేమ కురిపిస్తారు. తాగునీటి సౌకర్యం కల్పిస్తారు. పచ్చగడ్డివేసి పొట్ట నింపుతారు. వేసవిలో అయితే.. మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. బీట్ ఆఫీసర్లు, ఫారెస్ట్ గార్డులు, సెక్షన్ అధికారులు, డీఆర్‌ఓలు, రేంజ్ అధికారులు.. హోదా ఏదైనా అదే నిబద్ధత. అంతే చిత్తశుద్ధి. ఉన్నతాధికారులు సైతం ఆ అంకిత భావాన్ని ప్రశంసించిన సందర్భాలు అనేకం.

**అనుక్షణం సవాళ్లే..**

ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో.. అటవీశాఖ మహిళా ఉద్యోగులు మగవాళ్లతో సమానంగా విధులు నిర్వర్తిస్తున్నారు. కిలోమీటర్ల దూరం కాలి నడకనే వెళుతున్నారు. ఎక్కడ ఏ క్రూర మృగాలు ఉంటాయో తెలియని పరిస్థితి. అయినా ధైర్యంగా అడుగు ముందుకేస్తారు. అక్రమ ఇసుక వ్యాపారుల ఆట కట్టిస్తూ..

ప్రకృతికి, పచ్చదనానికి అండగా నిలుస్తున్నారు. సీసీ కెమెరాల నిఘాతో చీమ చిటుక్కుమన్నా కనిపెట్టేస్తున్నారు. చెక్‌పోస్టుల వద్ద మరింత అప్రమత్తంగా ఉంటున్నారు. 'అడవి, అడవిలోని ప్రాణులు-ఈ రెండూ మాకు రెండు కళ్లు' అంటారు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జి.శ్రీదేవి. 'అడవిలో పనిచేయడం సవాలే అయినా.. ఇష్టంగా చేస్తున్నాం. అధికారులు కూడా మద్దతుగా నిలుస్తున్నారు. ఇది మా అదృష్టం' అని వివరిస్తారు మరో బీట్ అధికారి శారద. 'మొక్కలు పెంచడం నా లక్ష్యం. అందుకే కోరికోరి ఈ ఉద్యోగంలో చేరాను. మనం ఎన్ని చెట్లు పెంచితే.. పకృతి మనకు అంత మంచి వాతావరణాన్ని ఇస్తుంది. పర్యావరణం బాగుండాలంటే.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి. అడవిని కాపాడాలి. పకృతి ఒడిలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నా' అంటున్నప్పుడు బీట్ ఆఫీసర్ అనూష మాటల్లో పచ్చదనం పట్ల అవ్యాజమైన ప్రేమ. 'జీవవైవిధ్యమే ప్రకృతి సమతౌల్యానికి ప్రాణం. సృష్టిలోని ప్రతి జీవికీ బతికే హక్కు ఉంటుంది. అందుకే, మేం అడవిలో నీటి కుంటలు ఏర్పాటు చేస్తున్నాం. అడవి నిండా జంతువులు ఉంటే.. స్మగ్లర్లు అటువైపు కన్నెత్తి చూసే ధైర్యం చేయరు' అని వివరిస్తారు దుర్గ.

స్త్రీని ప్రకృతితో పోలుస్తారు కవులు. ఆ ప్రకృతి సంరక్షణ బాధ్యత సాక్షాత్తు స్త్రీకే అప్పగిస్తే.. తనను తాను రక్షించుకున్నట్టు అడవిని కాపాడుకుంటుంది ఆమె. తన బిడ్డల్లానే వన్యమృగాలనూ పోషిస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్నది ఆ అద్భుతమే.

అటవీశాఖలో ఉద్యోగం అంటే రోజూ సవాళ్లే. ఓ సందర్భంలో ఊరు ఊరంతా ఎదురుతిరిగింది. దాడికి వచ్చింది. అయినా బీట్ ఆఫీసర్ అనూష.. వెనక్కి తగ్గలేదు. చాకచక్యంగా గుంపును చెదరగొట్టారు. తానూ సురక్షితంగా బయటపడ్డారు. కొన్నిసార్లు వేటగాళ్లు కంట్లో కారం చల్లే ప్రయత్నం చేస్తారు. స్మగ్లర్లు ప్రాణాలు తీస్తామని బెదిరిస్తారు. అవేవీ.. మహిళా సిబ్బంది ఆత్మస్థయిర్యాన్ని తగ్గించలేకపోయాయి. చేతిలో గన్ లేకపోతేనేం, ఒంటి మీద ఖాకీ యూనిఫామ్‌నే ఆయుధంగా భావిస్తారు.

# వినూత్న.. సృష్టికర్త!







నగలంటే ఏ లోహంతోనో చేసినవి అనుకుంటాం. కానీ పూలు, పండ్లు, గింజలతోనూ ఆభరణాలు రూపొందిస్తున్నారు 'బయో జువెలరీ' డిజైనర్ సృష్టి ఘనావత్. ఆమెది జైపూర్. నగలంటే ఏ లోహంతోనో చేసినవి అనుకుంటాం. కానీ పూలు, పండ్లు, గింజలతోనూ ఆభరణాలు రూపొందిస్తున్నారు 'బయో జువెలరీ' డిజైనర్ సృష్టి ఘనావత్. ఆమెది జైపూర్. చదువుకునే రోజుల్లోనే పర్యావరణానికి హాని కలిగించని నగలు తయారు చేయాలనే ఆలోచన వచ్చింది సృష్టి ఘనావత్‌కు. అలా, దేశంలోనే మొదటి బయోజువెలరీ బ్రాండ్ స్థాపకురాలైంది. '..అది కూడా సహజ సిద్ధంగా దొరికేవి, ఎంత సేకరించినా తరిగిపోని వాటితోనే నగలు తయారు చేయాలని సంకల్పించాను. అందుకే నా మనసు పూలు, పండ్లు, గింజలు, సుగంధ ద్రవ్యాల్లాంటి వాటి మీదికి పోయింది. వీటిని నగల్లో ఎలా ఇమడ్చాలనే కోణంలో చాలా కసరత్తు చేశాను. ఇది ఆరంచెల ప్రక్రియ. చివరి దశలో.. ఎక్కువకాలం మన్నేలా కోటింగ్ ఇస్తాం.

చివరగా ఇరవై నాలుగు క్యారెట్ల బంగారంతో పూత పూస్తాం. ఫినిషింగ్ తర్వాత అచ్చమైన బంగారు ఆభరణాల్లానే అనిపిస్తాయి. అన్నట్టు, ఇటీవల మేం తీసుకొచ్చిన స్పైస్ కలెక్షన్‌కు మంచి పేరొచ్చింది. ఇందులో లవంగాలు, దాల్చిన చెక్క, మొగ్గ, మిరియాలు, పువ్వు.. లాంటి మసాలా దినుసులతో చెవి దుద్దులు, బ్రేస్‌లెట్లు, గొలుసులు రూపొందించాం. ఇవి కాక ఖర్జూరాలు, శీకాకాయలాంటివీ మా ఆభరణాల్లో ఇమిడిపోయాయి.